
వారం
గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
9-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 67 పేజీలు: 10+4 వెల: 6.50

యుఎస్‌లో వేగంగా కారు నడిపినా వీసా రద్దు
5లో
తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం సీరియస్




## ప్రభుత్వ భాగస్వామ్యంతోనే
# లక్ష్యాల సాధన

- పి4 పటిష్టతకోసం రాష్ట్ర స్థాయిలో కమిటీ
- మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన
- సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమం లక్ష్యాలను అధిగమిస్తుందని సిఎం చంద్రబాబు తెలిపారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన జీరో పావర్టీ, పి4 కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందన్నారు. ఇందుకు సంబంధించి స్టేట్ లెవెల్ సొసైటీని ఏర్పాటు చేస్తోందన్నారు. దీనికి ముఖ్యమంత్రి ఛైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సిఎం వైస్ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారని వివరించారు. సిఇఒ, డైరెక్టర్, వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయని తెలిపారు. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి ఛైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే ఛైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు ఛైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పి4పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పి4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

పేదరికం నిర్మూలనే కీలకంగా తీసుకుని వచ్చిన జీరోపావర్టీ, పి4 కార్యక్రమాలను మనం ప్రారంభించగా మంచి స్పందన లభించిందన్నారు. సమాజంలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా తయారవడం ప్రమాదకరం. సమాజం మనకు ఎంతో ఇచ్చింది. మనం తిరిగి సమాజానికి ఎంతో కొంద మేలు చేయాలి. అందుకే సమాజంలో అవకాశాలు అంది పుచ్చుకుని ఆర్థికంగా ఎదిగిన వారు అట్టడుగున ఉన్న పేదలను ఆదుకునే బాధ్యత తీసుకోవాలి. చేతనైనంత సాయం చేసి వారిని అన్ని విధాలా పైకి తేవాలి. పి4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం >>2


మంగళవారం న్యూఢిల్లీలో దుబాయ్ యువరాజు షేక్ హమ్దన్ ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

## రక్షణ, వాణిజ్య రంగాల్లో
# పరస్పర సహకారం
### దుబాయ్ యువరాజుతో భేటీలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారత్‌లో మొట్టమొదటిసారి పర్యటనకు వచ్చిన దుబాయ్ యువరాజు రాకతో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక సహకారం మరింత పటిష్టం అవుతుందని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అత్యంతశక్తివంతమైన యువరాజు తొలిసారి భారత్‌కు రావడం రెండుదేశాలమధ్య పరస్పర మైత్రీ బంధానికి నిదర్శనమాన్నరు. దుబాయ్ యువరాజు షేక్ హమ్దన్ బిన్ మహ్మద్ అల్‌మక్తూమ్ భారత్‌లో రెండురోజుల పర్యటన నిమిత్తం >>2

## రూ.80 వేల కోట్లతో
# రిఫైనరీ
### కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్

**విజయవాడ, ఏప్రిల్8, ప్రభాతవార్తప్రతినిధి:** పెట్రోలియం రంగంలో అనేక రాష్ట్రాల్లో పెట్టుబడులు వస్తున్నాయనీ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. ఆ అవకాశాలను వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు. ఎపిలో రూ.80 వేల కోట్లతో రిఫైనరీ రాబోతోందని తెలిపారు. ఒడిశా పారాదీప్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రిఫైనరీ ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా ఒడిశా ప్రభుత్వం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో హర్దీప్ సింగ్ పురి పాల్గొన్నారు. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ మాట్లాడుతూ ఎపిలో భారీ ఆయిల్ రిఫైనరీ అంశాన్ని ప్రస్తావించారు. గతంలో 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునే వాళ్లం. ఇప్పుడు 40 దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కొనుగోలు చేసి ఎక్కువ నిల్వ చేస్తాం. ప్రస్తుతం ఒక్కో బ్యారల్ ముడి చమురు 60 డాలర్ల వరకుఉంది అని కేంద్రమంత్రి తెలిపారు.

# విద్యాశాఖలో సంస్కరణలు వేగవంతం
## మెగా డిఎస్సీపై నారా లోకేష్ సమీక్ష

**మంగళగిరి,ఏప్రిల్ 8,ప్రభాతవార్త :** విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలను జూన్ నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డిఎస్సీ, ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పన తదితర అంశాలపై అధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పూర్తిస్థాయి సంస్కరణల తర్వాత రాబోయే నాలుగేళ్ల విద్యాప్రమాణాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని అన్నారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డిఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఎస్ఎస్‌సి, ఇంటర్ ఫలితాల ప్రకటన విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంప్రదాయ ప్రసార మాధ్యమాలతో పాటు ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన మనమిత్ర యాప్‌లో కూడా ఫలితాలు అందుబాటులోఉంచేలా చర్యలుచేపట్టాలన్నారు. ఆగస్టులో వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌ను రాష్ట్రంలో నిర్వహించేందుకు కేంద్రమంత్రి ఇప్పటికే అంగీకారం తెలిపినందున, అందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ అవుట్ కమ్స్, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అటెండెన్స్ వివరాలు, పెండింగ్ ఫైల్స్ తదితర వివరాలతో పూర్తిస్థాయి డ్యాష్ బోర్డును మే నెలకల్లా సిద్ధం చేయాలని ఆదేశించారు.

విద్యార్థులు లీప్ యాప్‌ను అపార్ ఐడితో లాగిన్ అయి వీక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు అపార్ ఐడి నమోదు 85శాతం పూర్తయిందని, సాంకేతిక సమస్యలను అధిగమించి పూర్తిస్థాయి అపార్ ఐడి పూర్తిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లలో ఎట్టి పరిస్థితుల్లో డ్రాపవుట్స్ ఉండకూడదని, అందుకు తగ్గట్లుగా చర్యలు చేపట్టాలని అన్నారు. సర్వశిక్ష నిర్వహణలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా అడ్మిషన్లు చేపడతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత సెలవుల్లో కెజిబివిల్లో టీచర్ల బదిలీలు పూర్తిచేసేందుకు మంత్రి అంగీకారం తెలిపారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ, ట్రైనింగ్ అకాడమీ, ఆర్కైవ్స్ మ్యూజియం నిర్మాణాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే అధునాతన సాంకేతికతతో కూడిన క్లిక్కర్స్‌ను తొలుత 9వతరగతి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, పనితీరును బట్టి రాబోయే రోజుల్లో 6నుంచి 10తరగతులకు అమలు చేయాలని సూచించారు. జిఓ నెం.117కు ప్రత్యామ్నాయ జిఒను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాలలు తెరిచే రోజుకే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 48శాతం పుస్తకాల ముద్రణ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పోస్టులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఎటువంటి పైరవీలకు తావులేకుండా నిబంధనలకు లోబడి పూర్తి పారదర్శక చర్యలు చేపట్టాలనిఅన్నారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్త, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాస రావు, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి నారా లోకేష్

## జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు
### ఛైర్మన్‌గా సిఎం, వైస్ ఛైర్మన్‌గా నీటిపారుదల మంత్రి

**విజయవాడ,ఏప్రిల్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఎపి ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పేరిట కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఈకార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కార్పోరేషన్ ఛైర్మన్ సిఎం చంద్రబాబు నాయుడు, వైస్ ఛైర్మన్‌గా నిమ్మల రామానాయుడు నియమిస్తున్నట్లు ఉత్తర్వులు స్పష్టం చేసాయి. సంస్థ సిఇఒ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా ఇతర అధికారులను నియమించింది. పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 80 లక్షల మందికి తాగునీరు అందించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని వెల్లడించారు. 9.14లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించొచ్చని, కొత్తగా మరో >>2

## వల్లభనేని వంశీకి మరో ఎదురుదెబ్బ
### కిడ్నాప్ కేసులో రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయనకు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది. వంశీ కస్టడీ ఇవాళ్టితో ముగియడంతో పోలీసులు విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టిడిపి కార్యాలయంపై దాడి కేసుల్లో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మరోవైపు ఈకేసులో అరెస్టయిన మరో నలుగురు నిందితులకు కూడా కోర్టు రిమాండ్ గడువును పెంచింది. మరోవైపు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో నిందితుడు రంగాపై పటమట పోలీసులు పిటి వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కోర్టు పిటి వారెంట్ పిటిషన్‌ను అనుమతించింది.

## బాధ్యతా రాహిత్యం సహించబోను
### అధికారులకు మంత్రి సవిత హెచ్చరిక



**పులివెందుల,ఏప్రిల్ 8, ప్రభాత వార్త:** ప్రభుత్వ అధికారులే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిసి సంక్షేమశాఖ మరియు జౌళి మంత్రి మరియు వైయస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితమ్మ అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని లేకపోతే సెలవు మీద వెళ్లచ్చు అని బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం శాఖాపరంగా ప్రస్తుతం అమలు అవుతున్న ప్రభుత్వ పథకాల గురించి ఏ మేరకు ప్రజలకు అందాయి ప్రభుత్వంనుంచి ఇంకా ఏమన్నా అందించాల్సిన అవసరాలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖలలో రైతులకు అందుతున్న పథకాలను తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్‌డిఏ, సాంఘిక సంక్షేమ శాఖ, రోడ్డు భవనాల శాఖ, విద్యాశాఖ తదితర శాఖల నందు అమలవుతున్న పథకాల గురించి కావలసిన నిధులు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లతో వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. సూర్యఘర్ పథకం గురించి కలిగే లాభాలను ప్రజలకి అన్ని శాఖల అధికారులు తీసుకెళ్లాలని సూచించారు. గుంతలనింపు >>2

## చంద్రబాబుకు వాచ్‌మెన్లుగా
# పనిచేస్తున్న పోలీసులు
### రాష్ట్రం అంతటా బీహార్ పరిస్థితులే: మాజీ సిఎం జగన్

**అనంతపురం, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త బ్యూరో) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏకపక్షంగా వ్యవహరించడం పై వైఎస్సార్సీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ ప్రభుత్వంలో కూటమి నాయకులు చెప్పినట్టుగా పోలీసులు నడుచుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తమ తల మీద టోపీలో ఉన్న మూడు సింహాలకు సెల్యూట్ చేయాల్సిన పోలీసులు... చంద్రబాబుకు వాచ్మెన్‌గా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరందరికీ ఇదే నా హెచ్చరిక అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎవరైతే టిడిపికి అనుకూలంగా వ్యవహరిస్తూ వైఎస్సార్సీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారో వారందరూ ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని... కచ్చితంగా వారి యూనిఫామ్ తీయించి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. చట్టపరంగా వారిని దోషులుగా నిలబెడతామని జగన్ అన్నారు. సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో వైఎస్సార్సీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని వైఎస్సార్సీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి ప్రత్యేక హెలికాప్టర్లో చేరుకొని అక్కడినుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాపిరెడ్డి పల్లెకు >>2


మంగళవారం విలేకరులతో మాట్లాడుతున్న జగన్

## పగలు తారెత్తిస్తున్న ఎండలు.. రాత్రులు
# ఈదురుగాలులతో వానలు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఒక పక్క ఎండలు మండుతున్నారు. మరో వైపు సాయంత్రం అవుతుంటే ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తున్నాయి. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనం ప్రభావంతో ఏపీలో వచ్చే 3 రోజులు వానలు పడనున్నాయి. అలాగే వచ్చే నాలుగు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరో వైపు రాష్ట్రంలో మరో నాలుగు రోజులు కొన్నిచోట్ల వర్షాలు, కొన్నిచోట్ల ఎండలతో విభిన్నమైన వాతావరణంఉంటుంది.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

రాష్ట్రంలో గత కొన్ని రోజుల నుంచి భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పగలు ఎండలు దంచికొడుతున్నాయి.. సాయంత్రం వేళ ఈదురుగాలులతో వడగండ్ల వర్షం కురుస్తోంది.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది.. బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వాతావరణ >>2

# యేడాదిలోగా భోగాపురం విమానాశ్రయం
### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**భోగాపురం (విజయనగరం జిల్లా) , ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** భోగాపురంలో నిర్మితమవుతున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం 2026 జూన్ నాటికి పూర్తి అవుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు వెల్లడించారు. విమానాశ్రయ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కాంట్రాక్టు ప్రతినిధులతోనూ, ఇంజినీరింగ్ అధికారులతోనూ పనులపై మాట్లాడి సమీక్ష చేశారు. అలాగే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గత పాలకకుల నిర్లక్ష్యం కారణంగా 26శాతంగా ఉన్న విమానాశ్రయం నిర్మాణం పనులు నేడు 71 శాతానికిచేరుకున్నాయని అన్నారు. ఇంత వరకు ఎర్త్ వర్క్ పూర్తి అయందని వివరించారు. రన్ వే పనులు 97శాతం, టాక్సీవే పనులు 92 శాతం, టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఎటిసి టవర్ 72 శాతం, యాన్సిలర్ బిల్డింగ్ 40 శాతం పనులు పూర్తిఅయనట్లు వివరించారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మానంతో దేశం రూపు రేఖలు మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఉన్న అధునాతన ఎయిర్‌పోర్టుల్లో భోగాపురంలో ఒకటని అన్నారు. భవిష్యతు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 3.8 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. స్తానికంగానే స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ ఏర్పాటుచేస్తామని మంత్రి రామ్మోహన్‌నాయుడు >>2


మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రామ్మోహన్ నాయుడు



పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశ అధ్యక్షుడు జోస్ ఫిడ్రో అగ్విర్ బ్రాన్‌కోను కలిసిన దృశ్యం

# పరస్పర సహకారం

>> ఢిల్లీకి చేరారు. దుబాయ్ యువరాజు భారత్‌లో చేస్తున్న మొదటి అధికారిక పర్యటన కావడంతో ఆయన వెంట యుఎఇ కి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులు, వ్యాపార వేత్తల బృందం కూడా ఉంది. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, రక్షణ సాంస్కృతిక సహకారంపై ఇరుదేశాధినేతలు చర్చించనున్నారు. బుధవారం షేక్ హమ్దాన్ ముంబయికి వెళతారు. ఆయన భారత్ యుఎఇలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతంచేసేందుకు దోహదంచేస్తుందని విదేశాంగశాఖ ప్రకటించింది. వాణిజ్యసంబంధాల విస్తరణ కీలక అజెండాగా ఉంది. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్య 85 బిలియన్ డాలర్లు దాటింది. అలాగే భారత్‌లో మౌలికసదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, స్టార్టప్‌లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో యుఎఇనుంచి భారత్ పెట్టుబడులను ఆశిస్తోంది. ఇక దుబాయ్ యువరాజు షేక్ హమ్దాన్ యుఎఇ రక్షణమంత్రిగా కూడా వ్యవహరిస్తుండటంతో రెండుదేశాలమధ్య పరస్పర రక్షణ సహకారం బలోపేతంచేయడంపై రాజ్‌నాథ్‌సింగ్‌తోకూడా చర్చలుజరుపుతారు. భారతీయ స్టార్టప్‌లు దుబాయిలోని పెట్టుబడిదారులమధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంపై చర్చలుజరపనున్నారు. సాంస్కృతిక సంబంధాలను కూడా రెండుదేశాలమధ్య పెంపొందించుకునేదిశగా చర్చలు జరుగుతున్నాయి. అలాగే రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోకూడా చర్చలుజరిపిన యువరాజు రక్షణరంగంలో పరస్పరం కలిసి పనిచేసేందుకు ఒడంబడిక జరిగింది.



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి ముద్ర యోజన లబ్దిదారులతో ముఖాముఖీ నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# అమలులోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

## నోటిఫికేషన్ జారీచేసిన కేంద్ర న్యాయశాఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** దేశంలో వక్ఫ్‌సవరణ చట్టం నేటినుంచి అమలులోకి వచ్చింది. ఈమేరకు కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. గత వారంపార్లమెంటు ఉభయ సభలు సవరణ చట్టాన్ని ఆమోదించి రాష్ట్రపతికి పంపించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదించగా ఎప్పటినుంచి అమలుకు వస్తుందనేది స్పష్టత రాలేదు. అయితే మంగళవారం నుంచి వక్ఫ్‌చట్టం అమలులోకి వచ్చిందని నోటిఫికేషన్‌లోపేర్కొంది. కేంద్రం పంపిన వక్ఫ్‌చట్టం సవరణ బిల్లును ఏప్రిల్ 8న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయమంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఏప్రిల్ 4న రాజ్యసభ బిల్లుకు అనుకూలంగా 128 ఓట్లు, వ్యతిరేకంగా 95 ఓట్లురాగా లోక్‌సభ సుదీర్ఘ చర్చ తర్వాత ఏప్రిల్ 3న బిల్లుకు ఆమోదం తెలిపింది. లోక్‌సభలో 288 మంది ఎంపిలుఅనుకూలంగాను 232 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. అయితే 1995 చట్టంప్రకారం వక్ఫ్ అనేది ముస్లిం చట్టంకింద ఒక వ్యక్తి తన ఆస్తిని మతపరమైన దాతృత్వ ఉద్దేశాలకోసం శాశ్వతంగా అంకితంచేయడం. ఒకటి ప్రకటనద్వారా దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్‌బై యూజర్) వారసత్వం అంతరించినప్పుడు (వక్ఫ్ అలల్ ఔలాద్) ఏర్పడుతుంది. ఈ చట్టంకింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించేవాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంటుంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వేచేస్తారు. వివాదాలను వక్ఫ్‌ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి. వాటినిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. చట్టం ప్రకారం వక్ఫ్‌బోర్డ్ సభ్యులు ముస్లింలు మాత్రమే కావాల్సి ఉంటుంది. ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం ఆస్తుల దుర్వినియోగం తదితర సమస్యలున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్‌బోర్డులు ప్రభుత్వ ఆస్తులనుసైతం వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. కొత్తగా తెచ్చిన చట్టంప్రకారంఎవరైనావక్ఫ్ ఆస్తిగాప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్ల ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి ఆతనికి మాత్రమే సొంతమై ఉండాలి. సవరణ చట్టంలో వక్ఫ్‌బై యూజర్ నిబంధన తొలగించారు. వక్ఫ్ అలల్ ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్‌నుంచి కలెక్టర్లకు ఇచ్చారు. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరునెలల్లో కేంద్రియ పోర్టల్‌లోనమోదుచేయాల్సి ఉంటుంది. వక్ఫ్‌బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతోపాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను సైతం చేర్చాల్సి ఉంటుంది. ట్రిబ్యునల్‌నిర్ణయం మాత్రమే అంతిమం కాదు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీలుకు అవకాశం ఉంది. ఇకపై వక్ఫ్‌బోర్డులకు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారాలు ఉండవు.

# కళారంగంలో కందుకూరి పురస్కారాలు

## మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలుగు నాటక రంగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాల ఎంపికకు నాటక, సినీ రచయిత, పరిషత్ నిర్వాహకులు డా.బుర్రా సాయిమాధవ్ అధ్యక్షతన 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తూ ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వివరాలు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 3 కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారాలు, ఒక్కో జిల్లాకు 5 చొప్పున మొత్తం 26 జిల్లాల్లో 130 జిల్లా స్థాయి కందుకూరి విశిష్ట పురస్కారాలు అందించనున్నామన్నారు. ఈ క్రమంలో ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసేందుకు కమిటీ పనిచేస్తుందన్నారు. కమిటీలో సభ్యులుగా నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర వాణిబాబు, రచయిత, దర్శకుడు,కళాకారుడు డా. పాటిబండ్ల ఆనందరావు,సాంఘిక, నాటక కళాకారులు చిక్కాల బాలాజీ, దర్శకుడు, రచయిత, కళాకారుడు కొెవెల్ స్వామి,దర్శకులు, కళాకారులు పి బాలాజీ నాయక్, దర్శకుడు, రచయిత, కళాకారుడు చలపతి రావు(గంగోత్రి సాయి), లలిత కళ సమితి అధ్యక్షులు,అడ్వకేట్ జి. పద్మజ, నాటక పరిషత్ నిర్వాహకులు, పరిషత్ సమాఖ్య అధ్యక్షులు బుద్దాల వెంకటరామారావు, మెంబర్ కన్వీనర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, ఐఏఎస్ ఉన్నారని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# హ్యాట్రిక్ ఓటమి రికార్డుతో చెన్నై సూపర్‌కింగ్స్



## 18 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ గెలుపు

**ముల్లన్‌పూర్(పంజాబ్), ఏప్రిల్ 8:** ఐపిఎల్ 18వ సీజన్‌లో పంజాబ్‌కింగ్స్ మళ్లీ విజయాలతో దూసుకుపోతోంది. ముల్లన్ పూర్ మైదానంలో ప్రియాన్ష్ ఆర్య 103 పరుగులుచేసి మెరుపు సెంచరీతో భారీ స్కోర్ చేసింది పంజాబ్‌జట్టు. మాజీ ఛాంపియన్ సిఎస్కేను 201కే కట్టడి చేసింది. ఈ మ్యాచ్‌తో సిఎస్కే హ్యాట్రిక్ ఓటమి చెత్తరికార్డు మూటగట్టుకుంది. ఈ సీజన్‌లో 190 ప్లస్ లక్ష్యం ఛేదించని సిఎస్కే మళ్లీ విఫలం అయింది ఓపెనర్ డెవాన్‌కాన్వే 69పరుగులతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ శివందూబె 42 పరుగులుచేసాడు.చివరిలో ఎంఎస్‌ధోనీ 22 పరుగులుచేసినా ఓటమినుంచి తప్పించలేకపోయాడు. బౌలింగ్‌లో భారీగా పరుగులిచ్చిన చెన్నై బ్యాటింగ్‌లో రాణించలేక మూడో ఓటమి మూటగట్టుకుంది. రాజస్థాన్ చేతిలో ఓటమినుంచి తేరుకున్న పంజాబ్‌ప్రత్యర్థికి భారీ లక్ష్యం నిర్దేశించి మ్యాచ్‌ను సొంతంచేసుకుంది. ప్రియాన్ష్ ఆర్య విధ్వంసక శతకం, శశాంక్‌సింగ్ 54 నాటౌట్‌లతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు 220 పరుగుల టార్గెట్ ఇచ్చింది. ఛేదనలో ఓపెనర్ రచీన్ రవీంద్ర36 పరుగులు చేసాడు. గ్లెన్ మాక్‌సవెల్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఒకే ఒక్కపరుగుతో ఫెర్గుసన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. 62 పరుగులవద్ద రెండో వికెట్ పడటంతో ఇంపాక్ట్ ప్లేయర్ శివందూబె 42 పరుగులుచేసినాఓపెనర్ డేవాన్ కాన్వే 69 పరుగులుచేసిరిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగినా మూడో వికెట్‌కు 90 పరుగులు కీలకభాగస్వామ్యం తెచ్చారు. దూబేను బౌల్డ్‌చేసిన ఫెర్గుసన్‌చెన్నైకి షాకిచ్చాడు. ఎంఎస్‌ధోనీ 22, 19వ ఓవర్‌లో బౌండరీ, సిక్స్ ఒకట్టడంతోసిఎస్కే స్కోరు 190 దాటింది. యశ్‌ఠాకూర్‌వేసిన 20వ ఓవర్ తొలిబంతికే ధోనీ ఔట్ అయ్యాడు. చివరి ఓవర్‌లోతొమ్మిది పరుగులు మాత్రమేరావడంతోచెన్నై జట్టు విజయానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

# నేడు అమరావతిలో సిఎం చంద్రబాబు ఇంటికి శంకుస్థాపన

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో తన సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8.51 గంటలకు సిఎం కుటుంబ సభ్యులు భూమి పూజ చేస్తారు. వెలగపూడి సచివాలయం వెనుక ఇ9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టువస్త్రాలు అందించనున్నారు. రాజధానిలో సొంతింటి నిర్మాణం కోసం చంద్రబాబు కుటుంబం రైతుల నుంచి ఐదెకరాల భూమి కొనుగోలు చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 09-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల ద్వాదశి రా.10.57
మఖ ఉ.9.58
వర్జ్యం సా.6.47 - రా.8.33
దు.ఉ.11.45- మ.12.35
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తులాభం.

**వృషభం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహనసౌఖ్యం.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో తొందర పాటు వద్దు. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**కన్య :** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు వుంటాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**ధనుస్సు:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం.

**మకరం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట కలిగిస్తుంది. జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు తీరుతాయి.

**కుంభం:** ధనవ్యయం. విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భాగస్వామ్యంతోనే లక్ష్యాల సాధన

>> మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలుగువారు కదిలివచ్చారు. సొంతూర్లలో రోడ్లు వేశారు. స్మశానాలు కట్టించారు. ఆ స్ఫూర్తి కొనసాగించాలని మార్గదర్శిలను కోరుతున్నాను. దాతలు ముందుకొచ్చి బంగారు కుటుంబాలను తయారుచేస్తే వారు ఆర్థికంగా ఎదిగి మార్గదర్శిలుగా తయారవుతారు.

**5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం**

ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పి4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పి4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పి4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఏడాది ఉగాది నాటికల్లా పి4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని చంద్రబాబు వివరించారు. బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని చెప్పారు. తెలివితేటలతో పని చేస్తే కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో గుర్తింపు, గౌరవం కావాలని ప్రతిఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. సమాజానికి మనం ఉపయోగపడితే గుర్తింపు, గౌరవం దానంతట అదే వస్తుందని అన్నారు. పేదరికంలో ఉన్నవారు బంగారు కుటుంబంలో చేరవచ్చని వారిని మార్గదర్శులు ఆదుకుంటారని పేర్కొన్నారు. బాగా పనిచేసిన మార్గదర్శులను గుర్తించి సన్మానిస్తానని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత ఇవ్వాల్సిన బాధ్యత సంపన్నులదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పి4 కార్యక్రమం ఒక చరిత్ర. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది జరగలేదు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి వాటిని తగ్గించాలి. అందరూ పేదరికంలోనే పుట్టాం అవకాశాలను అందుకోవడమే ముఖ్యం. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపురాదు, మంచిపని చేస్తేనే వస్తుంది. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు అని చంద్రబాబు తెలిపారు. ఈ నెల 15 నుంచి ఇంటింటికీ మన మిత్రవాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమంఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. సచివాలయ సిబ్బందిప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నంబరు మన మిత్రపేరిట సేవ్ చేయనున్న సచివాలయ సిబ్బంది తెలిపారు. ఫోనులో మనమిత్ర పేరిట 9552300009 నంబరును సేవ్ చేసుకోవాలన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్రపేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవరెన్స్ నంబరు 9552300009 రాష్ట్రంలోని పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లలో మనమిత్ర పేరుతో తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విజప్తి చేసింది.సిఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా ఐటీ మరియు ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి వాట్సాప్ గవర్నెన్స్ అనే వినూత్న సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. మన మిత్ర పేరుతో మెటా వారి సహకారంతో తీసుకొచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పటికే ప్రజామన్ననలు చూరగొంటోంది. దీన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటింటికీ మన మిత్ర పేరిట స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లల్లోని సచివాలయ సిబ్బంది తమ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లీ ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరి మొబైల్ ఫోనులో మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్ చేయిస్తారు. అలాగే ఈ వాట్సాప్ గవర్నెన్స్‌ను ఎలా ఉపయోగించాలి, దాని ద్వారా ప్రభుత్వ సేవలు ఎలా పొందాలి అనే దానిపైన ఆ కుటుంబంలో ఉన్నవారందరికీ అవగాహన కల్పిస్తారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250 రకాల సేవలను అందిస్తోంది. జూన్ 12వ తేదీకల్లా 500లకుపైగా సేవలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. తరువాత దశల్లో మొత్తం 1000కి పైగా సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వం నుంచి పొందవలచిన సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా జనన, మరణ ధృవీకరణ పత్రాల మొదలు, ప్రభుత్వం జారీ చేసే అన్ని రకాల ధృవీకరణ పత్రాలను తమ వాట్సాప్ ద్వారా ఇట్టే డౌన్‌లోడు చేసుకునే సదుపాయం కల్పిస్తోంది. తమ ఆధార్ అనుసంధాన మొబైల్ నంబరు సాయంతో ఈ సేవలు క్షణాల్లో పొందవచ్చు. ఈ దిశగా ప్రభుత్వం లోని అన్ని శాఖలను ప్రభుత్వ యంత్రాగాన్ని సమాయాత్తం చేస్తున్నారు. కేవలం ఇవే కాకుండా బస్ టికెట్లు రిజర్వు చేసుకోవడం, విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్ను, నీటి పన్ను లాంటి చెల్లింపులు కూడా సులభంగా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే సదుపాయం ఇందులో కల్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ఆలయ సేవలతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల సేవలన్నీ కూడా ఇందులో పొందే సుదపాయం కల్పించారు.

# గత ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పుతో జగన్ మానసిక పరిస్థితి దెబ్బతింది: మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** గత ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పుతో జగన్ మానసిక పరిస్థితి దెబ్బతిందని, ఇంగ్లాండ్‌వెళ్లి అక్కడి మందులువాడినా నయం కాలేదని మంత్రి సవిత అన్నారు. మంగళ వారం ఆ మేరకు ఆమె తన వ్యక్తిగత కార్యాలయంనుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆరోపించారు. పోలీసుల గుడ్డలు ఊడదీస్తానంటూ మాట్లాడడం ఆయన ఆహంకారానికి నిదర్శనమన్నారు. పాలించమని ప్రజలు అధికారమిస్తే...అయిదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్‌లో పబ్జీలు గేమ్‌లు ఆడుకుంటూ కాలం వెళ్లదీశాడన్నారు. అందుకే ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్‌ను 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. అనంతపురంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే, దానికి జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టబద్ధంగా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం రాష్ట్రంలో పాలన సాగుతోందన్నారు. చట్టబద్ధమైన ప్రభుత్వంపైనా, పోలీసులపైనా ఇష్టారాజ్యంగా, అహంకారపూరితంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి సవిత హెచ్చరించారు. జగన్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా తన ఇంటి నుంచే నిరూపించుకోవాలని మంత్రి సవిత సూచించారు. ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు లాగిన దౌర్భాగ్యుడు జగన్ అని మండిపడ్డారు.

# జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు

>> 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాకులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే 20 టీఎంసీల మేర నీటిని పరిశ్రమలకు ఇవ్వొచ్చని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టుకు రూ.80,112 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. గోదావరి బేసిన్‌లో వృథాగా పోతున్న వరదనీటిని సద్వినియోగం చేసుకునేలా ఈ లింకు ప్రాజెక్టు నిర్మించనున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకూ నీటిని తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సాయిప్రసాద్ తెలిపారు. దీని ద్వారా దాదాపు 150 టీఎంసీల వరకూ నీటిని తరలించేందుకు ఆస్కారం ఉందని, నీటి లోటు ఉన్న జిల్లాలకు ఈ వరద జలాలను తరలించవచ్చని ఆయన చెప్పారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండే రాయలసీమ జిల్లాలకు నీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పోలవరం బనకచర్ల రెగ్యులేటర్‌కు కాలువలు, ఎత్తిపోతల పథకాలు, భూగర్భ పైప్ లైన్లు, సొరంగాల ద్వారా నల్లమల నుంచి నీటిని తరలించాల్సి ఉంటుందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. దీని కోసం ఓ ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు. ఎస్పీవీగా బహిరంగ మార్కెట్ల నుంచి నిధులు సేకరించేందుకు అవకాశం ఉందని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు.

# భోగాపురం విమానాశ్రయం

>> వివరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం, కళలు తెలియజేసేలా విమానాశ్రయం లోపల ఇంటీరియల్ డిజేన్ ఉంటుందని అన్నారు. బీచ్ క్యారిడార్‌పై కొత్త డిపిఆర్‌ని తయారు చేసు_న్నట్లు వెల్లడించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన వివరించారు. అ ప్రోచ్ రహదారి సమస్యను సిఎం చంద్రబాబునాయుడుతో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎయిర్‌పోర్టు భూనిర్వాసితుల సమస్యలను ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మంత్రి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు,మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్,ఆర్‌డిఓ దాట్ల కీర్తి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాత్రులు ఈదురుగాలులతో వానలు

>>శాఖ అధికారులు తెలిపారు ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.. తమిళనాడు, దాని పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది.. నిన్నటి తూర్పు గాలుల ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి నైరుతి మధ్యప్రదేశ్ వరకు మరాఠ్వాడ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి ఈరోజు తక్కువగా గుర్తించబడినది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ఉత్తర ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశాపై సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి, ఈరోజు తక్కువగా గుర్తించబడినది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు గమనిస్తే ఎండలు అధికంగానే ఉంటాయి. రాయలసీమతోపాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగాల ఐదు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రము సంచాలకులు ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ చెప్పినట్లుగానే ఆయా జిల్లాలో గరిష్టంగా 40 నుంచి 41,2 సగటు ఉష్ణోగ్రతలున్నాయి.

# పనిచేస్తున్న పోలీసులు

>> రోడ్డు మార్గాన చేరుకొని ఎంపిపి ఎన్నికల సమయంలో హత్యకు గురైన వైఎస్సార్సీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి అక్కడే మీడియా పాయింట్లో విలేకరులతో మాట్లాడారు. తర్వాత మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె వద్ద నుంచి రోడ్డు మార్గాన ఎన్ఎస్ గేటుకు చేరుకొని జాతీయ రహదారి మీదుగా బెంగళూరుకు వెళ్లారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో వైఎస్ జగన్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో బీహార్ లో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని.. చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టిన ఎంపిపి ఎన్నికల్లో వైఎస్సార్సీ గెలిచిందని.. 50 చోట్ల ఎన్నికలు జరిగిన 39 చోట్ల వైఎస్సార్సీ గెలిచిందని.. 7చోట్ల టిడిపి వారే వాయిదా వేయించారన్నారు. రామగిరిలో 8మంది మా ఎంపిటిసిలు ఉన్నా.. ఇక్కడ టిడిపి ఎమ్మెల్యే, ఆమె తనయుడు, రామగిరి ఎస్ఐ దౌర్జన్యాలు చేశారన్నారు. పెనుకొండలో మా ఎంపీటీసీలను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేస్తే.. దాన్ని అడ్డుకున్నందుకు ప్రకాష్ రెడ్డి, ఉషాశ్రీపై కేసులు పెట్టారన్నారు. ఎన్నికలో గెలవకపోవడంతో భయం క్రియేట్ చేయాలని చూశారని అందులో భాగంగానే లింగమయ్యను బేస్ బాల్ కట్టెతో కొట్టి చంపారన్నారు. ఈ ఘటనలో 20మంది మీద అటాక్ చేస్తే.. ఇద్దరు మీద కేసు పెట్టారన్నారు. గ్రామంలో రెచ్చగొట్టిన ఎమ్మెల్యే కొడుకు, ఎమ్మెల్యే, ఆమె బంధువులపై ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర వేయించారని.. టిడిపి వారినే సాక్షులుగా ఇందులో చేర్చారంటే ఇంతకంటే దారుణం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు..

# బాధ్యతా రాహిత్యం సహించబోను

>> పథకంలో మంచి పురోగతి సాధించడం పట్ల సంబంధిత అధికారులను ప్రశంసించారు. మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజలు ట్రాన్స్ఫార్మర్లు కండక్టర్ల కావాలని కోరుకుంటున్నారని పులివెందుల నియోజక వర్గాన్ని ప్రత్యేక స్థానంగా గుర్తించి అవసరం మేరకు వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేసేలా కృషి చేయాలని ఇన్ చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. మరొక నెలలో మళ్లీ సమీక్ష సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి అల్లా అన్ని శాఖల అధికారులు వారివారి శాఖల్లో పురోగతిని కచ్చితంగా సాధించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకొని బడునని ఆమె అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, తుంగభద్ర నీటి సంఘచైర్మన్ జోగిరెడ్డి, ఆర్డిఓ,వివిధ శాఖల అధికారులు, తహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పవన్ చిన్నకుమారుడికి ప్రమాదం

**సింగపూర్‌కు వెళ్లిన డిప్యూటీ సీఎం కుటుంబం - సింగపూర్ బయలుదేరి వెళ్ళిన,డిప్యూటీ సీఎం...ఆయన అన్న మాజీ కేంద్రమంత్రి చిరంజీవి ఇతర కుటుంబసభ్యులు - మార్క్ శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించిన సిఎం చంద్రబాబు, మార్క్‌కు ఎటువంటి ఇబ్బంది లేదని తెలిపిన చిరంజీవి - గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పరామర్శ**

**విజయవాడ ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లో తాను చదువుకుంటున్న పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డాడు. అగ్నిప్రమాదంలో అతడి చేతులు కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటచేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసుకున్నారు.. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్‌కు బయలుదేరి వెళ్ళారుఆయన అన్న మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి మార్క్ తన స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డారని,కాళ్ళు,చేతుల కాలినట్లు వివరించారు. శ్వాస తీసుకోవడంలో మార్క్‌కు ఇబ్బందిపడుతున్నాడని వివరించారు.ఎవ్వరు ఆందోళన చెందవద్దని,అతను కొలుకుంటాడని సామాజిక మాధ్యమం వేదికగా ప్రకటించారు.చిరంజీవి తన భార్య సురేఖతో సింగపూర్ వెళ్ళారు.చిరంజీవి సతీమణి పవనోవిచ్ సింగపూర్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ అక్కడే ఉంటున్నారు.దాంతో పవన్ కుమారుడు మార్క్ శంకర్‌కు అక్కడే చదువుకుంటున్నారు.పవన్ కల్యాణ్ కుమారునికి అగ్ని ప్రమాదంలో గాయాల కావడం పట్ల సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేసారు.మార్క్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు.పవన్‌ను ఏపీ గవర్నర్ అబ్దుల్ నశీర్ ఫోన్ ద్వారా పరామర్శించారు.శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదు,, కంగారు పడకండి, నాకుమారుడు కొలుకొంటున్నాడు సింగపూర్‌లో తన కుమారుడు కొలుకొంటున్నాడనిపవన్ కల్యాణ్ వెల్లడించారు.ఆయన జెఎస్పీ కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనలోను,"ఎక్స్" వేదికలోను ఈ విషయం స్పష్టం చేసారు.అరకు పర్యటనలో ఉన్నప్పుడు నాకు ఫోన్ వచ్చింది పవన్ నా కుమారుడు చదువుతున్న స్కూల్‌లో ప్రమాదం జరిగింది ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదుపవన్ తెలిపారు. మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లినట్టు తెలిసింది.పవన్ ఘటనపై ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆరా తీశారు సింగపూర్ హైకమిషనర్ కూడా సమాచారం అందించారు చంద్రబాబు సహా స్పందించిన వారందరికీ కృతజ్ఞతలు అకీరా పుట్టినరోజున ప్రమాదం జరగడం దురదృష్టకరం పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు రావడంతో.. వైద్యులు చికిత్స అందిస్తున్నారని పవన్‌కల్యాణ్ తెలిపారు.మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటున్నాడు. ప్రమాద విషయం తెలుసుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోన్ చేసి మార్క్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి ధైర్యం చెప్పారు. సింగపూర్ లో అవసరమైన సహకారం అందించవలసిందిగా అక్కడి హై కమిషనర్ కు దిశానిర్దేశం చేశారు. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి మాట్లాడారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి నా ధన్యవాదాలు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఫోన్ చేసి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి కె.పళనిస్వామి గారు, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి శ్రీ బండి సంజయ్ ఆంధ్ర ప్రదేశ్ ఉప సభాపతి రఘు రామకృష్ణంరాజు రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్ కె.అచ్చెన్నాయుడు గారు, నాదెండ్ల మనోహర్ , దుర్గేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సహచర సినీ నటులు, సినిమా రంగ ప్రముఖులు సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ మాధ్యమాల ద్వారా మార్క్ శంకర్ కోలుకోవాలని ఆకాంక్షించారు.

నాయకులు, కార్యకర్తలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి మార్క్ శంకర్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్తించారు. ఇంతమంది మంచి మనసుతో ఆకాంక్షించి, ఆశీస్సులు అందించడంతో మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటున్నాడు. ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

**మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలి -చంద్రబాబు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కుమారుడి ప్రమాద సమాచారం అందుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్విట్టర్ ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా సీఎం తన ట్వీట్లో "సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను." అని రాసుకొచ్చారు. కాగా సింగపూర్లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడినట్లు తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యానని కేటీఆర్ ట్వీట్ చేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలి మాజీ సీఎం జగన్

పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలి మాజీ సీఎం జగన్‌ఎక్స్ వేధికగా కోరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిసింగపూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారని తెలిసి నేను షాక్ అయ్యాను. ఈ క్లిష్ట సమయంలో నా ఆలోచనలు వారి కుటుంబంతో ఉన్నాయి. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు.ఇక వైకాంగ్రెస్‌పార్టీ నేతలు ఆర్కె రోజా,డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ఆరే శ్యామల,పేర్ని నాని,కురసాల కన్నబాబు మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు,.

**మార్క్ శంకర్ త్వరగా కొలుకోవాలి - తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి**

సింగపూర్‌లో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్‌శంకర్ గాయపడిన ఘటన దిగ్భ్రాంతికి లోను చేసిందని తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.అతను త్వరగా కొలుకోవాలని,పవన్ ధైర్యంగా ఉండాలని "ఎక్స్" వేదికగా రేవంత్ పేర్కొన్నారు.తెలంగాణా శాసనసభలో విపక్షనేత కె,.తారకరామారావు మార్క్‌శంకర్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు.

# తిరుమల సమాచారం

## రేపటి నుండి మలయప్ప ఉత్సవర్లకు వసంతోత్సవాలు -11న రథోత్సవం



**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని వసంతమండపంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవితాపం నుండి ఉపశమనం కోసం శాస్త్రోక్తంగా మూడురోజులు వసంతోత్సవాలు జరగనున్నాయి. ఈ వసంతోత్సవాలకు ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతమండపాన్ని సహజప్రకృతిసిద్ధంగా పలు రకాల వివిధ జాతి పండ్లు, పుష్పాలు, వన్యప్రాణుల చిహ్నాలు, వట్టివేర్లుతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.వసంతోత్సవాల్లో తొలిరోజు మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివార్లకు విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రెండవరోజు 11వతేదీ శుక్రవారం రథోత్సవం, 12వతేదీ చివరగా శనివారం మలయప్పస్వామికి, కోదండరామస్వామికి, శ్రీకృష్ణస్వామి ఉత్సవర్లకు విశేష స్నపన తిరుమంజనం వేదోక్తంగా నిర్వహించి అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతారు. ఈ వసంతోత్సవాలతో పలు ఆర్జిత సేవలు రద్దయ్యాయి.. ఇప్పటికే ఆన్‌లైన్‌లో విడుదల చేసిన ఆర్జితసేవ టిక్కెట్లు అందుకున్న గృహస్థభక్తులు ఆయా రోజుల్లో సేవలో పాల్గొంటారు.

## శ్రీవారి ఆశీస్సులు కలగాలి : సింఘానియా



**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం రేమాండ్స్ అధినేత గౌతమ్‌సింఘానియా, హోంగార్డ్సు ఫైర్‌సర్వీస్ డిజి వివేక్ శ్రీవాస్తవ, క్రికెటర్ రవిశాస్త్రి, భారతీయ మాస్టర్ హ్యాండ్లూమ్స్ డిజైనర్ గజం అంజయ్య లు వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సకల సదుపాయాలతో త్వరలో పిఎసి - 5 అందుబాటులోకి

**- పనులను పరిశీలించిన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపైన నేపథ్యంలో సామాన్యభక్తులకోసం అదనంగా వసతి కల్పించేందుకు నిర్మాణంలో ఉన్న పిఎసి 5 పనులు త్వరగా పూర్తికావాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. పిఎసి 5లో కల్యాణకట్ట,డైనింగ్ హాల్, లాకర్ల ఏర్పాటు, మరుగుదొడ్లు తదితర వాటిని పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. యాత్రికుల వసతి సముదాయం -5ని అధునాతనంగా సౌకర్యాలు ఉండాలన్నారు. ఈ పనులను ఆయన మంగళవారం సాయంత్రం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్రనాథ్, రాజేంద్ర, వెంకటయ్య, ఇఇలు వేణుగోపాల్, సుధాకర్, డిఇ చంద్రశేఖర్,విఎస్ఒ సురేంద్రతో కలసి తనిఖీ చేశారు.

## సినిమాల్లో మంచి అవకాశం వస్తే ఆలోచన చేస్తా

**-15వ వివాహవార్షికోత్సవాన శ్రీవారి దర్శనం ఆనందం - సినీనటి రంభ**

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంతో చాలా సంతోషంగా ఉన్నానని, మళ్ళీసినిమాలలోనటించే ఆలోచన లేదని,మంచి అవకాశం వస్తే ఆలోచన చేస్తానని సినీనటి రంభ తెలిపారు. 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భర్త ఇందిరన్ పద్మనాధన్‌తో కలసి వచ్చానని, స్వామివారి దర్శనం చాలా బోగా జరిగిందన్నారు. దేవుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. కుటుంబంతో కలసి మంగళ వారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల రంభను చూడటానికి అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు.

# ఫిర్యాదుల పరిష్కారాల్లో వేగం పెంచాలి: సిఎం చంద్రబాబు

**- రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల్లోనే అత్యధిక ఫిర్యాదులు**

**విజయవాడ,, ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో మరింత వేగంగా స్పందించాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుకు గ్రీవెన్స్ స్థితిని తెలిపేలా సమాచారం అందించాలని... ఇందుకు ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పరిష్కరించగలిగే వినతులను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని చెప్పారు. అలాగే పరిష్కరించలేని వినతుల విషయంలో ఫిర్యాదుదారుకు... ఎందుకు పరిష్కరించలేక పోతున్నామనే విషయాన్ని సవివరంగా తెలియజేయాలని సూచించారు. గ్రీవెన్స్‌ల పరిష్కారంపై సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా సమీక్షించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ నెంబర్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే గ్రీవెన్స్ నమోదు చేయాలని, దీని ద్వారా నకిలీ ఫిర్యాదులు అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే, ప్రభుత్వ యంత్రాంగాన్ని పక్కదారి పట్టించేలా, వ్యవస్థను దుర్వినియోగం చేసేలా ఒకే విషయంపై అదే పనిగా ఎవరైనా ఫిర్యాదు చేస్తూ ఉంటే... అటువంటి వారి వివరాలు సేకరించి, ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు. వినతులు పరిష్కరించిన తర్వాత ఎవరైతే గ్రీవెన్స్ దరఖాస్తు చేశారో వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని చెప్పారు. తనకు నేరుగా వచ్చే గ్రీవెన్స్‌లను ఆయా జిల్లాల కలెక్టర్లు స్వయంగా ఫిర్యాదుదారుతో సంప్రదించి ఫాలోఅప్ చేయడం ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. 3 శాఖల్లోనే 90 శాతం ఫిర్యాదులు : రెవెన్యూ, పోలీస్, మున్సిపల్... కేవలం ఈ 3 శాఖల నుంచే అత్యధికంగా ఫిర్యాదులు, వినతులు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వం రీ సర్వేలో నిబంధనలు ఉల్లంఘించడంతో భూసంబంధిత ఫిర్యాదులు పెరిగాయి. ఫిర్యాదుల్లో ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లో భూ యజమాని పేరు మారిపోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాల్లో పేర్లు సవరణ, రీసర్వేలో విస్తీర్ణంలో తేడాలు వంటివి ఎక్కువుగా ఉన్నాయి. అలాగే, పోలీస్ శాఖకు సంబంధించి ఆస్తి తగాదాలు, సైబర్ క్రైమ్, వైవాహిక సమస్యలు, భూసంబంధిత తగాదాలు, ఆర్థిక నేరాలతో ముడిపడిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయి. మున్సిపల్ శాఖలో కూడా ఫిర్యాదులు ఎక్కువగానే ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ, నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడం, అనధికార నిర్మాణాలు, ఆస్తి పన్నులు వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయి.

# ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఎయూకి పూర్వవైభవం తీసుకురావాలి :మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి,ఏప్రిల్8,ప్రభాతవార్త :** ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ సుదీర్ఘంగా సమీక్షి ంచారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏపీఎస్‌సీహెచ్‌ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యధాతధం

**విజయవాడ.ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవల(ఆరోగ్యశ్రీ)నుయథావిధిగా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వంతో ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి.వారికి వెంటనే రూ.500కోట్లు బకాయిలు విడుదల చేస్తున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా చర్చల సందర్భంగా వాగ్దానం చేసారు.దీంతో వైద్యసేలు కొనసాగించాలని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ నిర్ణయించింది.ఇదే విషయం అసోషియేషన్

మంగళవారం వెల్లడించింది.రాష్ట్రంలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవలను సోమవారం నుంచి నిలిపివేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.విజయ్‌కుమార్ వెల్లడించింది.రాష్ట్ర ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదాపు రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని,

దీనివల్ల తాము దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. బకాయిల విడుదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్‌కు అనేకసార్లు విన్నవించామని, లిఖితపూర్వకంగానూ కోరామని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే కానీ మందులు, సర్జికల్ ఐటమ్స్ సరఫరా చేయలేమని ఆయా కంపెనీలు చేతులెత్తేస్తున్నాయని చెప్పారు.


వైద్యులు, సిబ్బందికి 2 నెలలుగా జీతాలు నిలిపివేశామని చెప్పారు. దీనిపై గతనెల 7నే ట్రస్ట్‌కు లేఖ రాశామని, ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని తెలిపారు. బకాయిలు విడుదల చేయాలంటూ గతేడాది జూలై నుంచి ప్రభుత్వానికి 26 సార్లు లేఖలు రాశామని డాక్టర్ కె.విజయ్‌కుమార్ అన్నారు. 2025-26 బడ్జెట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రూ.4వేల కోట్లు కేటాయించగా,

బకాయిలే రూ.3,500 కోట్లు ఉన్నాయన్నారు. కనీసం రూ.1,500 కోట్లు చెల్లిస్తే తప్ప సేవలు కొనసాగించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆశా కార్యదర్శి డాక్టర్ అవినాశ్ మాట్లాడుతూ బీమా విధానంలోకి మారే క్రమంలో ఆయుష్మాన్ భారత్‌తో పథకాన్ని ఇంటిగ్రేట్ చేస్తామని అంటున్నారని,

ఆయుష్మాన్ భారత్‌లోని 1,500 ప్రొసీజర్లు ఎన్టీఆర్ వైద్యసేవ కంటే తక్కువ ప్యాకేజీల్లో ఉన్నాయని తెలిపారు.

దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల సంఘంతో చర్చలు జరిపి వైద్య సేవలు పునఃప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.

# దేశంలోనే ఎపిని సిఎం చంద్రబాబు నెంబర్‌వన్ చేస్తారు : ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్



కుప్పంలో పాత్రికేయుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని తొమ్మిది నెలల పాలనలోనే సిఎం చంద్రబాబునాయుడు తలసరి ఆదాయం వృద్ధిరేటులో రాష్ట్రాన్ని దేశంలోనే రెండోస్థానంలో నిలి పారని పేర్కొ న్నారు. సేవ, వ్యవసాయ, ఉద్యానవన రంగాల్లో 15.14శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారన్నారు. రాజధాని అమరావతి నగరాన్ని వైఎస్సార్సీ నేతలు స్మశానంతో పోల్చారని అదే నేడు ప్రజారాజధానిగా రూపుదిద్దుకుంటోందన్నారు. అమరావతిలో 15వేల కోట్లతో పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. మరో పక్క రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును సైతం త్వరగా పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. తెలుగువారు ఎక్కడున్నా అగ్రస్థానంలో ఉండాలనేది సిఎం చంద్రబాబు తపన అన్నారు. గతంలో జన్మభూమి కార్యక్రమంకు పిలుపునిచ్చిన సిఎం చంద్రబాబు నేడు మార్గదర్శి - బంగారు కుటుంబం (పి4) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20లక్షల పేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తేవడమే లక్ష్యమన్నారు. ఉన్నతవర్గాల వారు పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి కృషి చేసేలా సిఎం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. సమాజానికి మంచి చేయాలనే దిశగా సిఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు. కుప్పంలో సైతం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో సుస్థిర పాలన ఉంటే రాష్ట్రం ఎంతో తొందరగా అభివృద్ధి చెందుతుందన్నారు. సుస్థిర పాలన లేకుంటే గత వైఎస్సార్సీ పాలనలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందేనన్నారు. సిఎం చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని రాజధాని అమరావతి నగరాన్ని అంధకారంలో నెట్టేయడంతో పాటు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారన్నారు. సమావేశంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, నాయకులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, రాజగోపాల్, కాణిపాకం వెంకటేష్, బగ్గిడి వెంకటేష్, సుగుణమ్మ పాల్గొన్నారు.

# ఎస్పీఎఫ్ ఏపీ సెక్రటేరియట్ అధికారులు, సిబ్బందికి రక్త పరీక్షలు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్పీఎఫ్ డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ, ఐజి బీవీ .రామిరెడ్డి వారి ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బంది అందరికి రక్త పరీక్ష నిర్వహణ చేపట్టారు.ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కమాండెంట్ ఎం.శంకర్రావు ఆధ్వర్యంలో ఏపీఎస్ఎఫ్ అధికారులకు, సిబ్బందికి మంగళవారం రక్తపకీక్షలె నిర్వహించారు. సిబ్బంది యొక్క ఆరోగ్య దృష్ట్యాఏపీఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ సహకారంతో రక్త పరీక్షలు ఉచితముగా నిర్వహించినట్లు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఏపీ సెక్రటేరియట్ పి. వి. ఎస్. న్. మల్లికార్జున రావు తెలిపారు. సిబ్బందిని ఉద్దేసించి మాట్లాడుతూ ఈ రక్త పరీక్షలు నిర్వహించడం వలన సిబ్బంది యొక్క ఆరోగ్య సమస్యలను ముందుగానే తెలుసుకొని తగిన వైద్యం చేయించుకొనుటకు వీలుగా ఉంటుందని మరియు పాటించవలిసిన ఆహార నియమాలు గురుంచి వివరించినారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 217 మంది సిబ్బందితో పాటు ఇన్‌స్పెక్టర్లు ఎం. వెంకటేశ్వర్లు, ఎస్. రమణ, ఎస్ఐలు మరియు ఏఎస్ఐలు పాల్గొన్నారు.

# ఎపి లాసెట్, పిజిఎల్‌సెట్ 2025 దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిది:** రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఏపి లాసెట్, ఏపి పిజిఎల్‌సెట్-2025 కోర్సుల్లో చేరడానికి దరఖాస్తులు తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం స్వీకరిస్తోంది. రెగ్యులర్‌గా ఎల్ఎల్‌బి 3సంవత్సరాలు, 5 సంవత్సరాలు, ఎల్ఎల్ఎం 2 సంవత్సరాలు కోర్సుల్లో చేరడానికి దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని కన్వీనర్ తెలిపారు. దరఖాస్తుకు ఈనెల 27వతేదీ చివరితేదీగా తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటిపిఎస్://సిఇటిఎస్.ఎపిఎస్‌హెచ్ఇ.ఎపి.జివోవి.ఇన్"ను సంప్రదించాలని కన్వీనర్ కోరారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE
NIT No. 6/MAU61-ADMN0IS(INSS)/1/2025-IS Dt: 07/04/2025
Name of Work: APCRDA- "Supply & Installation of CCTV Cameras @ Block-1, AP Secretariat, Amaravati" - Estimate Contract Value: Rs.75,10,064/- (Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from 09.04.2025 to 15.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 15.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 15.04.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada

వార్త


ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కటే కారణం కావచ్చు. కాని అది దీర్ఘకాలం సాగిందంటే ఇద్దరూ బాధ్యులే.

-థామస్ ఫుల్లర్

# ఆక్వా కుదేలు!

అమెరికా తీరుతో ఆక్వారంగం కుదేలైంది. రైతులు,వ్యాపారులు ఈ నాలుగైదు రోజుల్లోనే వందల కోట్లరూపాయల మేరకు నష్టపోయారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో భారత దేశంనుంచి అమెరికాకు రూ.2.55బిలియన్ల డాలర్లవిలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలోరొయ్యలే 92శాతం వాటాను కలిగిఉన్నాయి. అమెరికా దేశానికి సముద్రఆహార ఎగుమతులపై రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారతదేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి దేశాలకు ఎగుమతిదారులపై కేవలం10శాతం పన్నుమాత్రమే అమెరికా విధిస్తోంది. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్‌కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది. దీనివల్ల మన దేశానికి పరోక్షంగా భారీనష్టం కలిగిస్తోంది. ఈసుంకాలవిధింపులో వ్యత్యాసం వలన మత్స్యవాణిజ్య ఎగుమతులలో వారికి అనుకూలంగా మారుతోంది. ఈ ఉపద్రవం నుంచిబయటపడే మార్గాలను ప్రభుత్వం అన్వేషించాల్సి ఉంది. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే5.77శాతం కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (సివిడి) భారాన్ని అదనంగా మోస్తున్నారు. అమెరికా విధించిన కొత్తసుంకం ఏప్రిల్ 5, 2025నుండి అమల్లోకి వచ్చింది.దీని కారణంగా అమెరికా దేశానికివెళ్లే అన్ని ఎగుమతులపైనా ఈభారం పడుతోంది. గతంలో వచ్చిన ఆర్డర్‌లకు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి, కోల్డ్ స్టోరేజ్‌లు, పోర్టులలో ఉన్నాయి. కొత్త నిబంధనలవల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారంపడుతోంది. యూరోపియన్ యూనియన్‌లో భారతీయ ఎగుమతిదారులు 50 శాతం తనిఖీ రేట్లు, 47శాతం దిగుమతి సుంకంతో సహా నాన్‌టారిఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్‌తో వారి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ఎఫ్‌టిఎ) కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి. వియత్నాం, థాయి లాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారతదేశం నుండి సీఫుడ్‌ను కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. కాగా తాజాగా తుది ఉత్పత్తులపై విధించిన అధికట్యాక్సుల కారణంగా ఆ దేశాలు కూడా మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దుచేస్తున్నాయి. ఇలా ఆక్వారంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఈ పరిణామాలతో ఆక్వారైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులకుఇలా సుంకాల బరువు నెత్తినపడింది. అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆంధ్రప్రదేశ్ ఆక్వారంగాన్ని ఆదుకొని అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ని కోరారు. ఇలాంటి సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వారైతులు ఎగుమతి దారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెబుతున్నా,అదంతా మేకపోతు గాంభీర్యమే. ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకోగలమని భరోసా ఇచ్చారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మత్స్య రంగం కీలకభూమిక పోషిస్తోంది. ఎపిలో శీతల గిడ్డంగులు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో కూడా తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగంఉంది. మరోవైపు ఇంకా పంట సిద్ధంగా ఉంది. అధిక సుంకాల కారణంగా రైతుల నుండి పంట సేకరిచడం ఎగుమతిదారులు నిలిపివేశారు. ఈపరిణామాలు రాష్ట్ర ఆక్వారంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. ఈ పరిణామాలతో ఆక్వా రైతులు,హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులకు సమస్యలు వచ్చాయి. ఈ కారణంగా అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపి సుంకాల నుంచి రొయ్యలను మినహాయింపు జాబితాలో చేర్చడానికి అవసరమైన చర్చలుజరపాలి. సకాలంలో దీనిపై జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించడంవల్లఆక్వాపై ఆధారపడి బతుకుతున్న లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు. అమెరికా సుంకాల కారణంగా తీవ్రభయాందోళన లు చెందుతున్న ఆక్వా రైతులు,ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతర మార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఆక్వా రంగంపై ఆధారపడ్డ ఏఒక్కరూ అధైర్యపడకుండా ప్రభు త్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అమెరికా అధినేత ట్రంప్ సుంకాలపై నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై పరిస్థితులను నిశితంగా సమీక్షిస్తోంది. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు ప్రతిఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉంది. వైరస్ వంటి ఇబ్బందులు మరింత పెరగకుండా రొయ్యలు కొనుగోలు జరిగేలా చూడాలి. ఏ మాత్రం అశ్రద్ధ చేసినా ఆక్వారైతులు మళ్లీ కోలుకోలేరు. అమెరికా విధించిన సుంకం ఒక్క ఆక్వారంగంపైనే కాదని,అన్ని ఎగుమతులకు వర్తిస్తుంది. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు.ఆక్వాసాగులో 3 లక్షల మంది రైతులు నేరుగా,పరోక్షంగా మరో 50లక్షల మంది రైతులు ఆధారపడి ఉన్నారు. ఈ ఆకస్మికంగా ఆక్వారంగానికి వచ్చిన సమస్య అనూహ్యమైనది. దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలలో ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోగలిగితే గట్టెక్కే పరిసితి ఉంది.

ఇతరులపై నీ ముందు నిందలు వేసేవాడు, పరుల వద్ద నీపై నిందలు వేయకుండా ఉండలేడు.


సోక్రటీస్

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణకువతో మెలగాలి.


ఎమర్సన్

# ప్రజావాక్కు



## చిన్న చిన్న కారణాలతో తిరస్కరణ

దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వ రంగసంస్థల్లో పనిచేస్తున్న పదవీ విరమణ పొందిన వేల మంది ఉద్యోగులు అధిక పింఛనుకోసం దరఖాస్తు చేసినతర్వాత ఒక ఏడాదిన్నర పాటు పరిశీలనపేరిట ప్రాసెస్ పెట్టిన ఈ.పి.యఫ్.వో గత కొద్దిరోజుల నుండికారణమేమి తెలియ చేయకుండానే దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లుగా సమాచారమిస్తుంది.ఇది ఒక్కరి సమస్య కాదు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు పింఛనుదారులకి అధిక పింఛను ఇవ్వబోమని, కట్టిన సొమ్మును వెనక్కిఇస్తామని ఈ పి.యఫ్.వో అధికారులు తెలుపగా వెంటనే విషయం తెలుసుకున్న సి.యం. చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి వారందరికీ న్యాయం జరిగేలా చేసారు. ఇదే తరహాలో చంద్రబాబు కేంద్రకార్మిక శాఖా మంత్రితో మాట్లాడి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ రంగసంస్థల్లోని ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా చూడాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

ఈ సేవ స్పెషల్ ఎంట్రీ టికెట్ల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అనేకరకాల సౌకర్యాలను అందిస్తుంది. దర్శనం,వసతిలాంటి వసతులు భక్తులకు ఎంతో ఉపయోగకరం.ఈస్పెషల్ ఎంట్రీదర్శనంటిక్కెట్లు కొన్ని నెలల ముందుగా స్లాట్ పద్ధతిలో తిరుమల తిరుపతి దేవస్థానం కేటాయిస్తుంది.సమస్యఇక్కడే మొదలవుతుంది. భక్తులకు ఈ దర్శనం టిక్కెట్లు లభ్యమైనప్పటికీ వసతి సౌకర్యం టిక్కెట్లు మాత్రం లభించవు. ఈ దర్శనం టిక్కెట్లు ఉన్న వారికి,తిరుమలలోవసతి ఎంతోఅవసరం.వసతి సౌకర్యం కల్పించలేనప్పుడు భక్తులు కోరితే వారి వారి ఈ-దర్శనం టిక్కెట్లు రద్దు చేసుకొనే అవకాశం కల్పించాలి.

-గోమఠం నరసింహాచార్యులు, ప్రకాశం జిల్లా

## సౌర పార్కులు ఏర్పాటు చేయాలి

దేశ అవసరాలనుతీర్చేరీతిలో సౌరవిద్యుత్ ఉత్పత్తి చేయాలనిలక్ష్యంగా పెట్టుకున్న భారత ప్రభుత్వం అటు వైపుగా పంచామృత్ సూత్రంతో ముందుకు వెళుతోంది. సౌర పవనవిద్యుత్ ఉత్పత్తిద్వారా జార్ఖండ్ తెలంగాణ మధ్యప్రదేశ్ చత్తీస్‌గఢ్‌లాంటి బొగ్గుఉత్పత్తి చేసే రాష్ట్రాలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆ రాష్ట్రాలలో పీపీపీ మోడ్‌లో సౌరపార్కులు,సౌరవిద్యుత్ ఉత్పత్తిక్లస్టర్లుఫామ్ చేయాలి.

-భారత అవినాష్, జనగాం

## సుంకాల బాధలు భరించక తప్పదా?

అధికసుంకాలు, వీసాల గొడవలు, ఉద్యోగుల భయాందోళనలు ఇంకా యితర సమస్యల మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలకు విసుగు చెంది లక్షలాది ప్రజలు ఆందోళనలకుదిగారు.ఎన్నికలకు ముందు కూడా ట్రంప్ చేపట్టబోయే విధానాలమీద ప్రజలకు అనుమానం రాకపోలేదు. ఈయన మీద పోటీ చేసిన కమలా హారిస్ గెలుపు వాకిట వరకు వెళ్లి అపజయం పాలయింది. ఎనిమిది సంవత్సరాల క్రితం ట్రంప్ మొదటిసారి ఎన్నికయినప్పుడు కూడా ప్రజలు శ్వేతసౌధం ముందు ఈయన ఒద్దు బాబోయ్ అని కేకలు వేసారు. కానీ ఏమీ కాలేదు కదా! ఇప్పుడు రెండవసారి ఆయన్నే ఎన్నుకున్నప్పుడు ఈ నాలుగు సంవత్సరాలు ఆయన్ను భరించవలసిందే. యూరోపియన్ దేశాలతోసహా బీద దేశాలు తమ వ్యతిరేకతను వ్యక్తం చేసినా మొండి వానికి ఏమవుతుంది? పెరిగిన సుంకాల వల్ల భారత్‌కు దిగుమతి అయ్యే వస్తువులధరలు పెరుగుతాయంటున్నారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మరమ్మతులు చేపట్టాలి

ఏపిలోని కొన్ని ప్రముఖ జిల్లాల్లో బడుల్లో పిల్లలకు మంచి నీరు అందించే వాటర్ ప్లాంట్లు పనిచేయడం లేదు. కొన్ని చోట్ల వాటి వినియోగానికి పనులు పెండింగ్ ఉన్నవి. రోజు రోజుకు పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలు తెచ్చిన బాటిల్స్ లో నీరు నింపుకునే సదుపాయం,బోరు మరమ్మతులు చేయిస్తే నీటికోసం పిల్లల ఎదురుచూపు ఉండదు. బడులు ప్రారంభానికి ముందుగానే వీటిని పరిష్కరిస్తే , తల్లితండ్రులు కూడా సంతోషించి ప్రభుత్వ ఉచిత పంపిణీలను ఉపయోగించి ప్రభుత్వ బడుల్లో కచ్చితంగా చేర్పించగలరు.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

## డిప్యూటేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉద్యోగ వికలాంగుల ప్రస్తుతం పని చేస్తున్న ప్రాంతంలో సౌకర్యంగా ఉంటే అదే ప్రాంతంలో ఉంచాలి. ట్రాన్స్‌ఫర్, డిప్యూటేషన్ నుండి ఉద్యోగ వికలాంగులకు మినాయింపు ఇవ్వాలి. ప్రస్తుతం పని చేస్తున్న ప్రాంతంలో గదులు అద్దెకు తీసుకుని పిల్లల సంరక్షణలో స్కూల్‌లో జాయిన్‌అయిన తర్వాతవారిని ఇతర ప్రాంతాలకు మార్చడం చాలా ఇబ్బంది అవుతుంది. ప్రయాణానికి అనుకూలంగా ఉండే ప్రాంతంలో ఉంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆకాశమే హద్దుగా.. ఏవియేషన్ హబ్

**శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎయిరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటైన ఈ స్కూల్ నాలుగేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటనెన్స్ ఇంజినీరింగ్ కోర్సును అందజేస్తుంది. ఈ కొత్త ఎయిర్‌పోర్టుల రాకతో వేలమంది యువతకు ఉద్యోగఅవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో తెలంగాణ ఏవియేషన్‌హబ్‌గా మారే అవకాశం ఉంది. దీనితో ఎయిరోస్పేస్ తయారీ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు లభించే అవకాశాలు లభిస్తాయి. జిల్లాల్లో ఉన్న ప్రజలు విదేశాలకు వెళ్లాలంటే హైదరాబాద్‌దాకా రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలనుంచే తేలికగా విమానాలలో ప్రయాణించటానికి అవకాశం కలుగుతుంది. అభివృద్ధి మొత్తం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు సైతం విస్తరించే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ప్రాంతాలలో విపరీతంగా అభివృద్ధి జరుగుతుంది. ఆయాప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కూడా కొత్తగా అవకాశాలు కలుగుతాయి.**


బోరెడ్డి అయోధ్యరెడ్డి

నిన్నటివరకు విమాన ప్రయాణం అంటే ధనవంతులకే పరిమితమై ఉండేది. ఇక రోజులు మారాయి, మధ్యతరగతి వారికి విమాన ప్రయాణం అంటే బస్సులలో ప్రయాణించినంత అవలీలగా పరిమాణం చెందింది. విదేశాలకు వెళ్లాలంటే తప్పనిసరై విమానాలు ఎక్కేవారు. అభివృద్ధి చెందిన నేటి పరిస్థితుల్లో పక్కరాష్ట్రానికి వెళ్లాలన్నా,సమయం ఆదా కోసం విమానాల్లో ప్రయాణం చేస్తున్నారు. గతంలో పారిశ్రామికవేత్తలే ఎక్కువగా విమానాలలో ప్రయాణించేవారు. కానీ నేడు విదేశాలకు విద్యను అభ్యసించడానికి వెళ్లే విద్యార్థులు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లే వారు విమానాల్లో ప్రయాణించటం ఎక్కువైపోయింది. హైదరాబాద్లో శంషాబాద్ విమానాశ్రయం ప్రారంభించినప్పుడు నష్టాలలో నడిచింది. ఈరోజు అక్కడ విమానాల రాకపోకలకు రన్వేలు సరిపోక, వాటిని విస్తరించాల్సి వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని విమానాశ్రయాలు ప్రయాణికులతో బస్టాండ్ల మాదిరిగా కిటకిటలాడుతున్నాయి. ఎంతగా అంటే ప్రయాణికులకు వీడ్కోలు చెప్పడానికి నాలుగురైదురికిమించి విమానాశ్రయానికి రావొద్దని ఎయిర్‌పోర్టు సిబ్బంది వేడుకోవాల్సి వస్తోంది. అమెరికాలో కళాశాలలు ప్రారంభమయ్యే ఆగస్టు నెలలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. మెట్రో నగరాల విషయంలో ప్రయాణికుల సంఖ్యలో శంషాబాద్ విమానాశ్రయం దూసుకెళ్తుంది. విమాన సర్వీసుల పెరుగుదల అంశంలో హైదరాబాద్ 16.2శాతంతో ప్రథమస్థానంలో ఉండగా, చెన్నై 13.8 శాతం, బెంగళూరు 10.4శాతం, ఢిల్లీ 7.9శాతంతో పురోగతి కనిపించింది. శంషాబాద్ విమానాశ్రయంలో రోజువారీ ప్రయాణీకుల సంఖ్య లక్ష దాటే రోజు మరెంతో దూరంలో లేదు. గత ఫిబ్రవరి 21న రికార్డు స్థాయిలో ఇక్కడి నుంచి 96వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారంటే విమాన ప్రయాణాలకు మన రాష్ట్రంలో ఎంత డిమాండ్ ఉన్నదో చూడవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో సైతం ఎయిర్‌పోర్టు నిర్మాణాలకు కేంద్రంపై ఒత్తిడి పెంచింది. దీనితో రాష్ట్రంలో కొత్తగా కేంద్రం రెండు కొత్త ఎయిర్‌పోర్టులను మంజూరు చేసింది. ఇంకో రెండు ఎయిర్‌పోర్టులు పరిశీలనలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామికంగా, పర్యాటకంగా రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడపడం కోసం అనేక ప్రణాళికలు రూపొందించింది. పర్యాటకులు రాష్ట్రానికి మరింతమంది రావాలన్నా, పారిశ్రామికవేత్తలు రాకపోకలకు ప్రయాణ సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. మన రాష్ట్రంలో ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఒక్కటే ప్రయాణికులకు అందుబాటులో ఉన్నది. బేగంపేటలో ఉన్న పాత విమానాశ్రయం నుంచి ప్రైవేట్ విమానాలు మాత్రమే నడుస్తున్నాయి.దుండిగల్లో ఉన్న ఎయిర్‌పోర్టు ఎయిర్‌ఫోర్స్‌కు సేవలందిస్తోంది. దీనినిదృష్టిలో పెట్టుకొని జిల్లాలకు సైతం విమానాశ్రయాలు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడితెచ్చి కొత్త విమానాశ్రయాల ఏర్పాటు కు అనుమతులు సాధించారు. దీనిలో భాగంగా వరంగల్ జిల్లా మామునూరు వద్ద కొత్త బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌర విమానయానశాఖ పచ్చ జెండా ఊపింది. 1930లో నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ మామునూరు వద్ద ఎయిర్పోర్టును ప్రారంభించగా, అది 1981 వరకు సేవలందించింది. కాగజ్నగర్లో ఉన్న పేపర్ పరిశ్రమ, వరంగల్‌లోని ఆజాం జాహిమిల్స్



ప్రయోజనాల కోసం అప్పట్లో దీన్ని నిర్మించారు. ఈ పరిశ్రమలు మూత పడటంతో ఈ ఎయిర్‌పోర్టు కూడా మూత పడిపోయింది. గత పదేళ్లలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై శ్రద్ధ చూపించలేదు. తూతూ మంత్రంగా కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించటంతో ఈ ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నవిధంగా తయారయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను, బేషజాలను పక్కనపెట్టి రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా కేంద్రంతో సత్సంబంధాలు నెల కొల్పుకొని ఏడాది కాలంలో రాష్ట్రానికి అనేక ప్రాజెక్టులు సాధించారు. ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులను పదేపదే కలిసి రాష్ట్రానికి రావాల్సిన జాతీయ రహదారులను సాధించారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల వెడల్పుకు కంటోన్మెంట్ భూములు అవసరం కాగా, వాటిని సాధించారు.ఇప్పుడు కొత్తగా నాలుగు ఎయిర్ పోర్టులను సాధించటం కోసం తీవ్ర ప్రయత్నంచేశారు. దీనితో వరంగల్లోని మామునూర్ ఎయిర్‌పోర్టు,ఆదిలాబాద్లో ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతించింది. ఆదిలాబాద్లో ఏర్పాటు చేయనున్న ఎయిర్‌పోర్టుకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక్కడ రానున్న రోజుల్లో శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ఐఎఎఫ్ వెల్లడించింది. వీటితో పాటు భద్రాద్రి కొత్త గూడెంలో ఎయిర్‌పోర్టును నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని పౌర విమానయాన మంత్రి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కూడా రామగుండం ఎయిర్‌పోర్టును నిర్మించా లని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. పౌరవిమానయాన రంగంపై చేసే ఖర్చువలన ఆర్థిక కార్యకలాపాలు పుంజుకుంటాయి. వేలసంఖ్యలో ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా పౌర విమానయానం ప్రత్యక్షంగా1.13కోట్ల ఉద్యోగాలను, పరోక్షంగా మరో8.3కోట్ల ఉద్యోగాలను సృష్టి స్తున్నది. 58శాతం అంతర్జాతీయ టూరిస్టులు విమానాల్లోనే పర్యటిస్తున్నారు. మనదేశంలో విమానాల తయారీ, నిర్వహణ, మరమ్మత్తులు చేసేవిభాగాలలో 2.5లక్షల ఉద్యోగాలు వస్తాయని అంచనా. వచ్చేమూడేళ్లలో వైమానిక రంగంలో ఉపాధి అవకాశాలు 40శాతం పెరుగుతాయని భావిస్తున్నారు. ప్రతి విమానానికి 100నుంచి 150మందిసిబ్బంది కావాలి.కాబట్టి ఈ విమానయానరంగంలో ఉపాధి అవకాశాలు ఎంతఎక్కువగా వుంటాయో తెలుసుకోవచ్చు. మనదేశంలో 17 అంతర్జాతీయవిమానాశ్రయాలు మొత్తం159. వీటిసంఖ్య 2030కల్లా 200 దాటే అవకాశం ఉంది. మన దేశంలో 2023లో 15.3కోట్ల మంది విమానాల్లో ప్రయాణించగా, 2030నాటికి ఈసంఖ్య 30కోట్లకు పెరిగే అవకాశముంది. ప్రతిఏటా హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో వైమానిక ప్రదర్శన నిర్వహిస్తారు.ఇక్కడ నిర్వహించే ఎయిర్‌పోర్టుకు ప్రపంచవ్యాప్తంగా అనేక విమానయాన సంస్థలు తరలివస్తాయి. ఎయిర్ అంబులెన్సు, హెలికాప్టర్లు, విభిన్నమైన డ్రోన్లు ఈ ప్రదర్శనల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఈ ప్రదర్శనకు వందల మంది వివిధ దేశాలకు చెందిన ఎయిరోస్పేస్ ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలు,పైలట్లు, ట్రైనీ పైలట్లు హాజరవుతారు. కొన్నేళ్ల నుంచి మనదేశ విమానయాన రంగంఏటా10నుంచి 15శాతంవృద్ధిని సాధిస్తోంది. ఈ దశాబ్దంలో దేశీయ ప్రయాణికుల సంఖ్య ఏటా 15 శాతం,అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య 6.1శాతం చొప్పున పెరిగింది. గత 15ఏళ్లలో విమానాల ద్వారా సరుకురవాణా దేశీయంగా 60శాతం, అంతర్జాతీయంగా 53శాతం వృద్ధిసాధించింది. ఇదేవిధంగా ఆధునిక వైద్య సేవలకు,ఎయిర్ మెడికల్ సౌలభ్యాలకు మనం చొరవ చూపుతున్నాం. ఇదేగాక, హైదరాబాద్లో జీఎంఆర్ గ్రూప్ ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఏవియేషన్ స్కూల్ను గత ఏడాది జనవరిలో ప్రారంభించారు. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎయిరోస్పేస్ అండ్ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటైన ఈ స్కూల్ నాలుగేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటనెన్స్ ఇంజినీరింగ్ కోర్సును అందజేస్తుంది. ఈకొత్త ఎయిర్‌పోర్టులరాకతో వేలమంది యువతకు ఉద్యోగఅవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి పర్యాటకుల సంఖ్యమరింత పెరిగే అవకాశం ఉంది. భవిష్యత్తులో తెలంగాణ ఏవియేషన్ హబ్‌గామారే అవకాశం ఉంది. దీనితో ఎయిరోస్పేస్ తయారీ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు లభించే అవకాశాలు లభిస్తాయి. జిల్లాల్లో ఉన్న ప్రజలు విదేశాలకు వెళ్లాలంటే హైదరాబాద్ దాకా రావాల్సిన అవసరం లేకుండా జిల్లాల నుంచే తేలికగా విమానాలలో ప్రయాణించటానికి అవకాశం కలుగుతుంది.అభివృద్ధిమొత్తం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు సైతం విస్తరించే అవకాశం ఉంది.ఎయిర్‌పోర్టు చుట్టుపక్కల ప్రాంతాల లో విపరీతంగా అభివృద్ధి జరుగుతుంది. ఆయాప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కూడా కొత్తగా అవకాశాలు కలుగుతాయి. ●

# కలిసికట్టుగా పోరాడితేనే ప్రయోజనం!

ఫిరోజ్ ఖాన్

సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు 2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జెడియూ, తెలుగుదేశం పార్టీ వంటి మిత్రపక్షాల సహకారంతో భారతీయ జనతాపార్టీ రెండు సభల్లోనూ బిల్ పాస్‌అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నది.ఆతర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితేవక్ఫ్‌బిల్లు విషయంలో దూకుడుగావెళ్లిన బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశముంది. ఎన్డీఏ, ఇండియా ఏ కూటమిలో ఉన్నా సౌత్ స్టేట్స్ కలిసికట్టుగా పోరాడకపోతే దక్షిణాది రాష్ట్రాలకు, అక్కడి ప్రజలకు తీరనినష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే ఎంపీ స్థానాలసంఖ్య 800నుంచి 1000 వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది. దీంతో భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువలేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36కోట్లు. అప్పుడు లోక్‌సభ సీట్లు489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశజనాభా 54 కోట్లు. అప్పుడు సీట్లసంఖ్యను 545కు పెంచారు.1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25ఏళ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్‌పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు.లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా పునర్ వ్యవస్థీకరణ చేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించి వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్యపెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలనుపునర్విభజించాలని భావిస్తున్నది. ప్రస్తుతం 2011సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. కేంద్ర ప్రభుత్వం 2025లో జనగణన చేస్తుందనే ప్రచారం సైతం జరుగుతున్నది. జనగణనకు ఇంకా ఏడాది సమయం ఉన్నందున, 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తిచేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్లసంఖ్య 80. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 160కిపైగా పెరిగే అవకాశముంది.ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7శాతం నుంచి 16శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్‌లో ప్రస్తుతం 25ఎంపీ సీట్లుండగా, అవికూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడ కూడా సీట్లురెట్టింపు అవుతున్నాయి. అలాగే బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు కూడా గణనీయస్థాయిలో పెరిగే అవకాశాలున్నాయి. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 కాగా, ఇందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్లసంఖ్య 522కి కాగా, దక్షిణాది వాదా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్లసంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణ లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. అంటే పెరుగుదల 48 శాతం మాత్రమే. దీని ద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1 శాతం నుంచి 3.3శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్‌ను తీసుకుంటే సీట్ల సంఖ్య 25నుంచి 52కు పెరుగుతుండగా, ఏపీవాటా మాత్రం 4.6శాతం నుంచి 4.3శాతానికి పడిపోతుంది. తమిళనాడులో 28శాతం సీట్లు పెరుగనుండగా కేరళలో కేవలం ఒక్కశాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4శాతానికి, కేరళ ప్రాతినిధ్యం 3.7 శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువ. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులు కోల్పోయే ప్రమాదముంది. ●

# అంతర్జాతీయ వాణిజ్యంపై ట్రంప్ సుంకం!

తోట యోగేందర్

గత కొంతకాలంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇతర దేశాల నుండి అమెరికా దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై పన్నులను ఎడాపెడా పెంచారు. భారత్‌పై 26 శాతం,చైనాపై 34 శాతం వరకు దిగుమతి సుంకాన్ని పెంచారు. ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో చేసిన ప్రసంగంలో, చైనా, భారతదేశం,యూరోపియన్ యూనియన్ వంటి కొన్ని వాణిజ్య భాగస్వాములకు అమెరికా నుంచి దిగుమతి రేట్లు 50 శాతం వరకు చేరుకోవడంతో, తమ దేశంలోకి జరిగే అన్ని దిగుమతులపై యునైటెడ్ స్టేట్స్10శాతం సుంకాన్ని విధిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఈ విధానం ట్రంప్‘పరస్పర’ వాణిజ్య వ్యూహానికి ప్రతిబింబంగా పరిగణించబడుతుంది. దీనిలో ఇతరదేశాలు వస్తువులపై విధించిన సుంకాలు వాణిజ్య అడ్డంకులకు ప్రతీకారంగా యునైటెడ్ స్టేట్స్ సుంకాలను వర్తింపజేస్తుంది. ఈ చర్య వాణిజ్య సంబంధాలను తిరిగి సమతుల్యం చేయడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, దాని అమలు దేశీయంగా ప్రపంచవ్యాప్తంగా అనేకసమస్యలు సృష్టించే అవకాశంఉంది. ముఖ్యంగా, అమెరికా వస్తువులపై సుంకాలు విధించే లేదా అమెరికాకు వ్యతిరేకంగా వాణిజ్యపద్ధతుల్లో పాల్గొనే దేశాలపై యునైటెడ్ స్టేట్స్ ప్రతీకారం తీర్చుకుంటుంది.చైనా లేదా యూరోపియన్ యూనియన్ వంటి దేశం అమెరికన్ వస్తువులపై 20శాతం సుంకాన్ని వసూలు చేస్తే, ఆ దేశం నుండి వచ్చే వస్తువులపై ప్రతిఫలంగా 20శాతం సుంకాన్ని వర్తింపజేస్తుంది. ఈవిధానం వాణిజ్య అసమతుల్యతలను సరిచేస్తుందని, అమెరికా అధ్యక్షుడి భావన. కరెన్సీ మానిప్యులేషన్, కోటాలు, రాయితీలు వంటి నాన్‌టారిఫ్ అడ్డంకులు వంటి హానికరమైన వాణిజ్య పద్ధతులుగా తాను భావించే వాటికి ఈసుంకాలు ప్రతిస్పందన అనిట్రంప్ తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. ఇతర దేశాల ‘అన్యాయమైన’ పద్ధతుల కారణంగా అమెరికన్ పరిశ్రమలు తయారీదారులు చాలా కాలంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. దానికి ప్రతిగా ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ టారిఫ్‌ల అమలు ఈ నెల మొదటివారిలో ప్రారంభమైంది. ఇది అనేక తక్షణ ఆర్థిక ప్రభావాలను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ఈ సుంకాలు తప్పనిసరిగా దిగుమతి చేసుకున్న వస్తువుల ధరకు జోడించబడే పన్నులు. ఈ అదనపు ఖర్చులు తరచుగా వినియోగదారులకు బదిలీ చేయబడతాయి. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు, ఎలక్ట్రానిక్



వస్తువుల నుంచి దుస్తులు, ఆహార ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. అయితే ఇటువంటి సుంకాల చర్యలు ద్రవ్యోల్బణానికి దారితీస్తాయని, అమెరికన్ల జీవన వ్యయం పెరుగుతుందని పలువురు ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. విదేశీ పోటీని తగ్గించడం వల్ల దేశీయ ఉత్పత్తి పెరగవచ్చు. కాబట్టి తయారీ రంగం స్వల్పకాలిక ప్రయోజనాలను అనుభవించవచ్చు.అయితే, దీర్ఘకాలంలో మొత్తం ఆర్థిక ప్రభావం అంత అనుకూలంగా ఉండకపోవచ్చునని ఆర్థికవేత్తలభావన. వినియోగదారులు ధరల పెంపుదల భారాన్ని అనుభవించే అవకాశం ఉంది. తక్కువ ఆదాయ కుటుంబాలు,ముఖ్యంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోవడంతో చాలా కష్టపడవచ్చు అని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ టారిఫ్‌లు వినియోగదారుల వ్యయం తగ్గడానికి దారితీస్తాయని మరి కొందరి అభిప్రాయం. ఎందుకంటే పెరుగుతున్న ధరల కారణంగా కుటుంబాలు తక్కువ ఖర్చు చేసే ఆదాయాన్ని కలిగి ఉంటాయి. ఇది ఆర్థిక వృద్ధికి ఉపాధి అవకాశాలకు హాని కలిగించవచ్చు. ఇంకా ఇతర దేశాలు అమెరికా ఎగుమతులపై తమ సొంత సుంకాలను విధించడం ద్వారాపై ప్రతీకారం తీర్చుకోవడంతో వాణిజ్య యుద్ధం తీవ్రమవుతుంది. ఇది వ్యవసాయం, ఆటోమొబైల్స్ సాంకేతికత వంటి పరిశ్రమలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందనీ ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. టారిఫ్ విధానంతో ముడిపడి ఉన్న అతిపెద్ద ప్రమాదాలలో ఒకటి ప్రపంచ వాణిజ్య సంబంధాలలో ఉద్రిక్తతలను పెంచేఅవకాశం. ఈ టారిఫ్‌లను విధించడం వాణిజ్యానికి న్యాయాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విశ్వసిస్తుండగా, ఇతర దేశాలు, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్, చైనా, భారతదేశం ఈ చర్యను ప్రతికూలంగా భావించి తదనుగుణంగా ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉంది. ఆధునిక ప్రపంచం ఆర్థిక పరస్పర అనుసంధానం అంటే సుంకాల వంటి వాణిజ్య అడ్డంకులు అలల ప్రభావాలను కలిగి ఉంటాయి. యూరోపియన్ యూనియన్ నుండి దిగుమతి చేసుకున్న వస్తువులపై 20శాతం సుంకం కేవలం వినియోగదారులపైనే కాకుండా, అమెరికన్ ఎగుమతులపై ఆధారపడే యూరోపియన్ వ్యాపారాలపై కూడా ప్రభావం చూపుతుంది. అదేవిధంగా, ప్రపంచంలోని అతిపెద్ద ఎగుమతిదారులలో ఒకటైన చైనా, వస్తువులపై దాని స్వంత సుంకాలను వర్తింపజేయడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవచ్చు, ఈ విధంగా ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తుంది.రెండు ఆర్థిక వ్యవస్థలకు హానికలిగించే వాణిజ్య యుద్ధానికి దారితీయవచ్చు. ఈ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లు అనేక ప్రతి కూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉందని ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. ●

# వేగంగా వాహనం నడిపినా వీసా రద్దు..

## అమెరికాలో విద్యార్థులకు కొత్త ఆందోళన?




**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో అర్థంకాని పరిస్థితుల్లో అమెరికాలోని విదేశీ విద్యార్థులు వణికిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఓ కథనం ఆందోళనకు గురిచేస్తోంది. చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడి నోటీసులు అందుకున్నా సరే వీసా రద్దు వంటి కఠిన శిక్ష ఎదురవుతున్నట్లు ఈ కథనం పేర్కొంది. భారత్ సహా విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని పలు అమెరికా కళాశాలలు పేర్కొన్నారు. వారిలో చాలామందికి క్యాంపస్‌లలో జరుగుతోన్న అనుకూల ఆందోళనలతో ఎలాంటి సంబంధం లేదు. అయినప్పటికీ గతంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణం చూపించి వీసాలను రద్దు చేసినట్లు ఆ మీడియా కథనం వెల్లడించింది. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్ సహా పలు ప్రముఖ విశ్వవిద్యాలయ అధికారులు ఈ ఆకస్మిక వీసా రద్దుపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఫెడరల్ ఇమిగ్రేషన్ డేటాబేస్‌ను చూసిన తర్వాత ఆ విషయం తమకు తెలిసిందన్నారు. వీసా రద్దుకు సంబంధించిన కారణాలు కూడా ప్రభుత్వం పేర్కొనడం లేదని చెప్పారు. ప్రభావిత విద్యార్థుల్లో భారతీయులు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆన్‌లైన్‌లో గాజా సంబంధిత అంశాలపై మద్దతు తెలిపినందుకు మరికొందరికి స్టూడెంట్ వీసాలు రద్దయ్యాయి. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై అమెరికా నిఘా పెట్టినట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన నాటి నుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు పోస్టులు చేశారు. ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి ఎఐతో స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. విద్యార్థులు వారు చేసిన పోస్టులను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వాటి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయని ఆ నివేదిక పేర్కొంది. క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఈ మెయిల్స్ పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే యాక్సియోస్ నివేదిక, తాజా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది.



# బంగ్లాదేశ్‌కు తిరిగొస్తా.. అందుకే దేవుడు బతికించాడు

## మాజీ ప్రధాని షేక్ హాసీనా

**ఢాకా, ఏప్రిల్ 8:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హాసీనా మళ్లీ దేశానికి తిరిగి రానున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో జరిగిన సంభాషణ సందర్భంగా హాసీనా హామీ ఇచ్చారు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ తీవ్ర విమర్శలు చేశారు. 'ఏదో ఒకకారణం వల్లే ఆ దేవుడు నన్ను ఇంకాబతికించాడు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుంది. తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉంచండి. నేను త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తాను' అని షేక్ హాసీనా భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ యూనస్‌పై మండి పడ్డారు. 'యూనస్‌కు ప్రజలంటే ప్రేమ లేదు. అధిక వడ్డీకి రుణాలుఇచ్చి ఆయన విదేశాల్లో విలాసవంతమైన జీవితం గడిపి వచ్చారు. ఆ సమయంలో ఆయన తీరును అర్థం చేసుకోలేక పోయాం. అతడికి దేశం ఎంతో సహాయం చేసింది' అని అన్నారు.

**బంగ్లాలో ఎన్నో నేరాలు:** 'యూనస్ వల్ల దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. అతడికి అధికారంపై వ్యామోహం మాత్రమే ఉంది. వారి సారథ్యంలో బంగ్లా ప్రస్తుతం ఉగ్రవాద దేశంగా మారింది. మన నాయకులు, కార్యకర్తలను దారుణంగా హత్య చేశారు. పోలీసులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కళాకారులు ఇలా ఎంతోమందిని లక్ష్యంగా చేసుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు జరుగుతున్నాయి. కానీ, మీడియాకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో ఈ నేరాలు బయటకు రావడం లేదు' అని తాత్కాలిక ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు.

**వారికి శిక్ష తప్పదు:** తన తండ్రి బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు షేక్ ముజిబర్ రెహమాన్ సహా తన కుటుంబం మొత్తం హత్యలకు గురైన సంఘటనలను షేక్ హాసీనా గుర్తు చేసుకున్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలు చేస్తా' అని హాసీనా ప్రతిన బూనారు.

# అమెరికాతో వాణిజ్య యుద్ధానికి చైనా మార్కెట్లు రెడీ?



**బీజింగ్, ఏప్రిల్ 8:** నానాటికీ వాణిజ్య యుద్ధం ముదురుతుండడంతో అమెరికాతో అమీతుమీ తేల్చుకొనేందుకు చైనా మార్కెట్లు, నియంత్రణ సంస్థలు సన్నాహాలు మొదలుపెట్టాయి. తాజాగా ఆ దేశానికి చెందిన ఎన్ఎఫ్ఆర్ఎ (నేషనల్ ఫైనాన్షియల్ రెగ్యులేటరీ అడ్మినిస్ట్రేషన్), పీపుల్ బ్యాంక్ ఆఫ్ చైనా (పిబిసి), ప్రభుత్వ రంగంలోని ప్రధాన పెట్టుబడి సంస్థలు మంగళవారం ఉదయం కీలక నిర్ణయం తీసుకొన్నట్లు గ్లోబల్ టైమ్స్ పత్రిక పేర్కొంది. దేశంలోని క్యాపిటల్ మార్కెట్‌కు బలమైన మద్దతు ఇవ్వనున్నాయి. మంగళవారం ఉదయం నుంచి ఎన్ఎఫ్ఆర్ఎ బీమా ఫండ్స్ ఈక్విటీ పెట్టుబడులపై ఓ నోటీసు జారీ చేసింది. దీని ప్రకారం ఆ ఫండ్స్ మరింత మొత్తాలను స్టాక్‌మార్కెట్లలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశం లభించింది. దీంతో వాస్తవిక ఆర్థిక వ్యవస్థకు మరిన్ని నిధులు అందుబాటులోకి వస్తాయి. దేశంలోకి ఇటీవల అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక సంస్థల్లో పెట్టుబడులను ఇవి ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు.

మరోవైపు పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా కూడా స్టాక్ మార్కెట్ స్థిరీకరణ నిధి ఏర్పాటుకు అవసరమైన సొమ్మును ది సెంట్రల్ హుయ్‌జిన్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్‌కు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఈ సంస్థ చైనా ప్రధాన భూభాగంలోని కంపెనీల షేర్లను కొనుగోలు చేయనుంది. ఈ విషయాన్ని మంగళవారం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా ప్రకటించింది.

**ట్రంప్..తప్పు మీద తప్పు చేస్తున్నావ్ : బీజింగ్ హెచ్చరిక:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పు మీద తప్పు చేస్తున్నారని చైనా విమర్శించింది. ఆయన ప్రపంచ వాణిజ్య యుద్ధంలో అవకాశాలు వెతుక్కొంటున్నారని అభిప్రాయపడింది. చైనా ప్రభుత్వం అమెరికా వస్తువులపై విధించిన సుంకాల ఉపసంహరణకు ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్ విధించిన నేపథ్యం లో చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. 'మాపై టారిఫ్‌లు పెంచుతామని అమెరికా బెదరించడం తప్పు మీద తప్పు. ఇది అమెరికా బ్లాక్‌మెయిల్ విధానాలను మరోసారి బహిర్గతం చేసింది. చైనా వీటిని ఏమాత్రం పట్టించుకోదు. తన దారికి రావాలని అమెరికా పట్టుబడితే చివరి వరకు పోరాడుతుంది. అమెరికా ఏకపక్షంగా విధించిన అన్ని పన్నులను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. చైనా సార్వభౌమత్వం, అభివృద్ధి ప్రయోజనాలు, భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతిఘటన చర్యలు తీసుకుంటాం. ఇందుకు మాకు పూర్తి హక్కుంది' అని ఆ ప్రకటనలో పేర్కొంది.

అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని చైనా ఇటీవల నిర్ణయించిన విషయం తెలిసిందే. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భగ్గుమన్నారు. ఏప్రిల్ 9 నుంచే 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఆ దేశంతో చర్చలు కూడా నిలిపివేస్తామని తేల్చి చెప్పారు.



# మా భూభాగంలోకి కిమ్‌జోంగ్ సైన్యం చొరబాటు: దక్షిణ కొరియా ఆరోపణ

**సియోల్, ఏప్రిల్ 8:** ఉత్తర కొరియా సైన్యంపై హెచ్చరికల కాల్పులు జరిపినట్లు దక్షిణ కొరియా వెల్లడించింది. సరిహద్దులోని తూర్పు భూభాగంలో కిమ్ సైన్యం ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించింది. ఈ క్రమంలో హెచ్చరికలు చేయడంతో పాటు వార్నింగ్ షాట్‌లు ఇచ్చామని దాంతో 10 మంది కిమ్ సైనికులు తిరిగి వారి భూభాగంలోకి వెళ్లిపోయారని తెలిపింది. ఉత్తరకొరియా కార్యకలాపాలను నిశితంగా గమనిస్తున్నామని వెల్లడించింది. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఉన్న సైనికరహిత ప్రాంతంలో ఉల్లంఘనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. గతజూన్‌లోనూ కిమ్ సైన్యం సరిహద్దుఉల్లంఘనకు పాల్పడింది. అయితే, శత్రుసైన్యం ఉద్దేశపూర్వకంగా చొరబడలేదని దక్షిణ కొరియా అధికారులు ధ్రువీకరించడంతో ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ఇక తాజా చొరబాటు వెనుక ఉద్దేశంపై మాత్రం స్పష్టత రాలేదు.

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సాయం చేస్తున్న ఉత్తర కొరియా అటు అణ్వాయుధ ప్రయోగాలను ముమ్మరంగా కొనసాగిస్తూనే ఉంది. అణు నిరాయుధీకరణ చర్చలను పునఃప్రారంభించాలని అమెరికా, దక్షిణ కొరియాలు పిలుపునిస్తున్నప్పటికీ కిమ్ మాత్రం వాటిని పెడచెవిన పెడుతున్నట్లు కనిపిస్తోంది. కిమ్ తనకు మిత్రుడని, దౌత్య సంబంధాలు మెరుగు పరిచేందుకు ఆయనతో భేటీ కావడానికి సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నప్పటికీ ఉత్తర కొరియా నుంచి ఎటువంటి స్పందన లేదు.

# టిఎంసిలో రచ్చకెక్కిన విభేదాలు: మమతకు తలపోటు తెస్తున్న నేతలు!

**కోల్‌కతా, ఏప్రిల్ 8:** తృణమూల్ కాంగ్రెస్‌లోని అంతర్గతపోరు రచ్చకెక్కింది. లీకైన విడియోలు వాట్సాప్‌చాట్‌లను బిజెపి షేర్‌చేయడంతో నేతలమధ్య ఘర్షణ బయటకు వచ్చింది. కమలం పార్టీ ఐటి సెల్ ఇన్‌ఛార్జి అమిత్‌మాలవీయ వాటిని షేర్‌చేసారు. ఎన్నికలసంఘం కేంద్ర కార్యాలయం వద్ద సీనియర్ ఎంపి కల్యాణ్ బెనర్జీ, మరో ఎంపిమధ్య ఈ గొడవ జరిగినట్లు తెలుస్తోంది. మాలవీయ పేర్కొన్న దాని ప్రకారం ఒక ప్రజంటేషన్‌ను ఇవ్వడానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిదుల బృందం ఈసీ కార్యాలయానికి వెళ్లింది. ఈసీ ఆఫస్‌కు వెళ్లడానికిముందు వినతి పత్రంపై సంతకాలు చేసేందుకు ఒకసారి సమావేశం కావాలని పార్టీ ఆదేశాలు ఇచ్చింది. కానీ ఆ ఎంపి సమావేశానికి రాకుండానేరుగా ఈసీ వద్దకువెళ్లారు. ఇది ఇద్దరు ఎంపిలమధ్య గొడవకు దారితీసింది. ఆ ఘర్షణను ఆపేందుకు పోలీసులు



జోక్యంచేసుకోవాలని పిలిచేవరకూ వెళ్లింది. బిజెపి షేర్ చేసిన విడియోలో కల్యాణ్‌బెనర్జీ మరో ఎంపిపై ఆగ్రహంతో ఊగిపోతున్నట్లుగా ఉంది. ఇదంతా పబ్లిక్‌ప్లేస్ కాసనత సంయమనం పాటించండి అని అక్కడున్న టిఎంసి నేత డెరెక్ ఒబ్రెయిన్ సర్దిచెప్పే ప్రయత్నంచేసినా ఫలితం లేకపోయింది. ఆతర్వాత ఎంపిలు బెనర్జీ, కీర్తి ఆజాద్ చాటింగ్ చేసారు. ఇక మాలవీయ షేర్‌చేసిన చాట్ ప్రకారం ఎఐటిసి ఎంపి 2024 పేరిట ఉన్న వాట్సప్‌గ్రూప్‌లో కల్యాణ్ బెనర్జీ కీర్తి ఆజాద్ మధ్య వాగ్వాదం నడిచింది. వారి చాటింగ్‌లో ఒక మహిల ప్రస్తావన కూడా వచ్చింది. సీనియర్ ఎంపి ప్రవర్తన కారణంగా పార్లమెంటు మహిళా సభ్యురాలు ఆగ్రూప్‌నుంచి ఎగ్జిట్ అయినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై టిఎంసినేత సౌగతారాయ్ స్పందించారు. ఇలాంటివి జరిగి ఉండాల్సింది కాదు. ప్రతిపార్టీ అంతర్గత గోప్యతను కాపాడుకోవాలి. ఈ గొడవ జరిగినపుడు నేను అక్కడ లేను. కానీ మహువా కన్నీళ్లుపెట్టుకోవడంచూసాను. కల్యాణ్ ప్రవర్తనపై పార్టీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అని రాయ్ తెలిపారు. కల్యాణ్‌తో జరిగిన వాగ్వాదంలో ఉన్న మరో ఎంపి మహువా మెయిత్రా అని తేలింది. ఈ మొత్తం ఎపిసోడ్ ఈ లీక్స్‌పై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా కలతచెందారని వ్యక్తిగతంగా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. దీనికి సంబంధించి మీడియాలో ఎలాంటి ప్రకటనలు చేయవద్దని నేతలకు ఆదేశాలు అందాయి. ఇదిలా ఉంటే వాట్స్‌చాట్‌లలోపేర్కొన్న మహిళ ఎవరో తెలియాల్సి ఉందని మాలవీయ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే వక్ఫ్‌బిల్లుపై గతంలో జరిగిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కూడా కల్యాణ్ నిగ్రహాన్ని కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆయనకు బిజెపి ఎంపి అభిజిత్ గంగోపాధ్యాయకు మధ్య వాగ్వాదం జరగ్గా తీవ్రఆగ్రహానికి గురైన టిఎంసిఎంపి పక్కనే ఉన్న గాజు వాటర్ బాటిల్‌ను పగలగొట్టారు. దీనితో ఆయన చేతికి గాయం కూడా అయింది.

# మీరట్ హత్యకేసులో నిందితురాలు గర్భవతి

## నిర్ధారించిన మీరట్ ఆసుపత్రి వైద్యులు



**మీరట్, ఏప్రిల్ 8:** మర్చంట్‌నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్యకేసులో నిందితురాలు ఆతడి భార్య ముస్కాన్ రస్తోగి గర్భం దాల్చినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. దీనిపై బాధిత కుటుంబం స్పందించింది. ఒకవేళ ఆ బిడ్డ సౌరభ్‌కు చెం దినది అయితే దత్తత తీసుకుంటామని వెల్ల డించారు. ఆమె గర్భం దాల్చిన సంగతి మాకు తెలిసింది. ఒక వేళ బయోలాజికల్‌గా కడుపులోని బిడ్డ మా సోదరుడికి చెందిందే అయితే పుట్టినతర్వాత దత్తత తీసుకునేందుకు మా కుటుంబం సిద్ధంగా ఉందని అన్నారు. ఆ బిడ్డను పెంచుకునేందుకు మా అందరికీ ఇష్టమే అని సౌరభ్ సోదరుడు మీడియాకు తెలిపాడు. కాగా ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడి సాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్యచేసి ముక్కలు చేసిన ఘటన సంచలనం కలిగించింది. ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న నిందితురాలు ముస్కాన్‌కు ఇటీవల వైద్యపరీక్షలు నిర్వహిస్తే ఆమె గర్భం దాల్చినట్లు తేలింది. సిఎంఒ డాక్టర్ అశోక్ కటారియా స్వయంగా వెల్లడించారు. గర్భం దాల్చిన సంగతి నిందితురాలికి తెలిపారా అన్న ప్రశ్నపై ఫలితాలు వచ్చిన సమయంలో ఈ విషయాన్ని ఆమెకు తెలియజేసారని అనుకుంటున్నా. కానీ అల్ట్రాసౌండ్ రిపోర్టు వచ్చిన తర్వాతనే ఈ విషయాన్ని జైలు అధికారులు నిందితురాలికి అధికారికంగా తెలియజేస్తారని తెలిపారు. సౌరభ్ రాజ్‌పుత్ హత్యకేసులో నిందితులయిన ముస్కాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాలు జైలులో ఉన్నారు. నిందితుడిని కలిసేందుకు ఆతడి బామ్మ వస్తున్నారని కానీ ముస్కాన్‌ను కలిసేందుకు ఎవరూ రావడంలేదని జైలు అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే ఆమె గర్భం దాల్చిన విషయం వెలుగులోకి వచ్చింది.



# హింగోలి జిల్లాలో 13వేల మందికి పైగా కేన్సర్

**ముంబయి, ఏప్రిల్ 8:** కేన్సర్ కేసులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించేందుకు మహారాష్ట్రలో నిర్వహించిన సర్వేలో ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. సంజీవని అభియాన్ పేరిట హింగోలి జిల్లాలో స్థానిక యంత్రాంగం నిర్వహించిన డ్రైవ్‌లో 13,500 మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కనిపించాయి. 7000 మందిలో సర్వైకల్ కేన్సర్, 3500 మందికి రొమ్ముకేన్సర్, 2000 మందిలో నోటికేన్సర్ అనుమానిత లక్షణాలను గుర్తించినట్లు కలెక్టర్ అభినవ్‌గోయల్‌మీడియాతో వెల్లడించారు. మరికొందరిలో ఇతర కేన్సర్ లక్షణాలు కనిపించాయన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా జిల్లాలోని 3.5 లక్షలమంది మహిళలపై సర్వేజరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దీనిని ప్రారంభించామన్నారు. ప్రస్తుతంస్క్రీనింగ్ ముగిసిందని తర్వాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. నిపుణులు శిక్షణ పొందిన వైద్యబృందం పర్యవేక్షణలో ఈప్రక్రియను చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

# టీచర్ నియామకాల్లో సిబిఐ దర్యాప్తు అవసరంలేదు..

## మమతకు ఊరటనిచ్చిన సుప్రీం ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపివేసిన ఉపాధ్యాయనియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి సక్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో సిబిఐ దర్యాప్తునిమిత్తం హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో కొన్నింటిని సుప్రీంకోర్టు తాజాగా పక్కనపెట్టింది. అదనపు పోస్టుల సృష్టిపై రాష్ట్రకకేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సిబిఐ దర్యాప్తు అవసరం లేదని స్పష్టంచేసింది. నిపుణులతోచర్చలుజరిపిన తర్వాతే బెంగాల్ విద్యాశాఖ ఈ అదనపు పోస్టులను సృష్టించింది. దీనికి గవర్నర్‌నుంచి ఆమోదం లభించింది. అలాంటప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. అయితే టీచర్ల నియామకాల్లో ఇతర అవకతవకలకు సంబంధించిన



ఇతర అంశాలు ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు కొనసాగుతుందని కోర్టు వెల్లడించింది. ప్రభుత్వ ప్రయోజిత ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతలులకు ఉపాధ్యాయులతోపాటు గ్రూప్‌సి, గ్రూప్‌డి స్టాఫ్ సిబ్బంది నియామకాలకోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్రస్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపికప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందచేసారు. అయితే ఖాళీలు ఉన్న సంఖ్యకంటే ఎక్కువమందిని ఎంపికచేయడంపై వివాదం రాజుకుంది. ఉద్దేశ్యపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమ నియామకాలు చేపట్టారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణజరిపిన కోల్‌కత్తా హైకోర్టు 2016 నాటికి ఆ నియామక ప్రక్రియ చెల్లదని తీర్పు వెలువరించింది. అంతేకాక ఈ కేసులో రాష్ట్రప్రభుత్వ అధికారుల పాత్రతోపాటు అవకతవకలపై దర్యాప్తుజరపాలని సిబిఐ ఆదేశించింది. దీన్ని సవాల్‌చేస్తూ బెంగాల్‌ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతంలో విచారణజరిపిన సర్వోన్నత న్యాయస్థానం సిబిఐ దర్యాప్తుపై స్టే విధించింది. తాజాగా అదనపు ఉద్యోగాల సృష్టిపై దర్యాప్తు అవసరం లేదంటూ తీర్పు వెలువరించింది. ఇప్పటికే 25,753 మంది టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు గత వారం తీర్పు వెలువరించింది.

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా హుబ్లీ-కతిహార్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా హుబ్లీ-కతిహార్-హుబ్లీ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి కతిహార్ వెళ్లే నెంబర్ 07325ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9(నేటి) నుంచి 30వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు హుబ్లీ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కతిహార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కతిహార్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07326ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12నుంచి మే 3వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు కతిహార్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.50గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.

# తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం సీరియస్

## వీటో అధికారం గవర్నర్‌కు లేదు.. సుప్రీంబెంచ్ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. రాష్ట్ర అసెంబ్లీ పంపించిన బిల్లులను తన వద్దనే పెట్టుకుని వీటో అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టంచేసింది. జస్టిస్ జెబి పార్దీవాలా, ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చర్యలు అక్రమం అని పేర్కొన్న కోర్టు ఆయన వద్ద బిల్లులకు గవర్నర్ తప్పనిసరి అనుమతి ఇవ్వాలని, అయితే బిల్లుల్లో వైరుధ్యం ఉంటే దాన్ని తిరస్కరించాలని కోర్టు పేర్కొంది. తమిళనాడు శాసనసభ పంపించిన పది బిల్లులను గవర్నర్ రిజర్వులో పెట్టుకోవడం అక్రమం అని న్యాయవ్యతిరేకమైనదని అందుకే ఆచర్యలను పక్కన పెడుతున్నామని ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటినుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు కోర్టుప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడంలేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీచేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్లు చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొంది. ఓ స్నేహితుడిగా మార్గదర్శిగా, తత్త్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పని చేయకూడదని ధర్మాసనం హితవు పలికింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఒక దూతలా ఉండాలని ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టుచెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని కోర్టుతెలిపింది. 2020నుంచి 2023వరకూ సుమారు 12 బిల్లులను తమిళనాడు అసెంబ్లీ గవర్నర్ అనుమతికోసం పంపించింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదావేసారు. దీనితో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబరులో రెండుబిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించగా మరో 10బిల్లులు గవర్నర్‌వద్దనే ఉండిపోయాయి. అయితే కొన్నిరోజుల వ్యవధిలో మళ్లీ ఆ పదిబిల్లులను రాష్ట్రశాసనసభలో పాస్‌చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు తమిళనాడు సర్కారుతన పిటిషన్‌లో సుప్రీంకు వివరించింది.

# న్యూఢిల్లీ డిఆర్ఎం కార్యాలయంపై సిబిఐ పంజా

## సీనియర్ డిఇఇ సహా మరో ఇద్దరు ఎస్ఎస్ఇలు అరెస్టు

## సోదాల్లో రూ.63.85లక్షల నగదు, రూ.3.46కోట్ల బంగారం,కీలకపత్రాలు స్వాధీనం



సిబిఐ దాడుల్లో బయటపడిన నగదు, బంగారు ఆభరణాలు



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:** నార్థన్ రైల్వే న్యూఢిల్లీ డిఆర్ఎం కార్యాలయంపై సిబిఐ పంజా విసిరింది. ఈ దాడుల్లో రైల్వేకి చెందిన ఒక సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మరో ఇద్దరు సీనియర్ సెక్షన్ ఇంజనియర్లు సిబిఐ వలలో చిక్కడంతో డిఆర్ఎం కార్యాలయంలో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే. నార్థన్ రైల్వే న్యూఢిల్లీ డివిజన్‌లో విద్యుత్ విభాగానికి చెందిన పనులను అప్పగించేందుకు గుత్తేదారును సంబంధిత విభాగం అధికార యంత్రాంగం రూ.7లక్షల లంచాన్ని డిమాండ్ చేశారని బాధిత గుత్తేదారుడు సిబిఐని ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి సదరు గుత్తేదారుడు ఇచ్చిన ముందస్తు పక్కా సమాచారంతో బాధిత కాంట్రాక్టర్ రూ.7 లక్షల లంచాన్ని ఇస్తుండగా సిబిఐ చాకచక్యంగా వలపన్ని రెడ్ హ్యాండెడ్‌గా సీనియర్ డిఇఇ సహా మరో ఇద్దరు ఎస్ఎస్ఇలను అరెస్టు చేసింది. ఇదే సమయంలో తొమ్మిది వేర్వేరు ప్రాంతాల్లో వీరికి చెందిన నివాసాలలో ఏకకాలంలో దాడులు చేసి సోదాలు నిర్వహించగా రూ.63.85లక్షల నగదు, సుమారు రూ.3.46కోట్ల విలువైన బంగారం(రూ.96.26లక్షల బంగారు ఆభరణాలు), ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాపులు, ఈకేసుకు సంబంధించిన కీలక పత్రాలు, హార్డ్ డిస్కులు సీనియర్ డిఇఇ భార్య నిర్వహించే(చెందిన) లాకర్‌లో రూ.2.5కోట్ల విలువైన బంగారు బిస్కెట్లు సోదాల్లో స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.

# పిర్యాదు వేదికకు వచ్చిన సమస్యలు కు పరిష్కారం దక్కాలి:జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి




**భీమవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పిజిఆర్ఎస్) ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్ణిత గడువులోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలని,జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిఅన్నారు.మంగళ వారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా సమావేశమై, డివిజన్, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వెబ్ ఎక్స్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై శాఖల వారిగా సమీక్షించారు. లక్షం మేరకు ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదన్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్, గృహ నిర్మాణం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలలో ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఫిర్యాదుదారులకు నోటీసు ఇవ్వకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ఫిర్యాదులు ముగించరాదన్నారు. ఫిర్యాదుదారుని సంతృప్తి పడే విధంగా సమస్య పరిష్కారం కావాలన్నారు. మండల స్థాయి కమిటీలు సమావేశ మై పిర్యాదులు పరిష్కారానికి రెవెన్యూ డివిజన్ అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు , సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డిపిఓ కె.అరుణశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.గణపతిరావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యు.మంగపతి రావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఐ.సి.డి.ఎస్ పిడి బి.సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# 20పాయింట్స్ చైర్మన్ లంకా దినకర్ రాక



**భీమవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** 20 పాయింట్స్ చైర్మన్ లంకా దినకర్ ఏప్రిల్ 9న భీమవరం రానున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9వ తేదీ రాత్రి 7.00 గంటలకు మచిలీపట్నం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి రా. 9.00 గంటలకు భీమవరం చేరుకుని రాత్రి బస చేస్తారు. 10 వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి మ.2.30 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ లోని వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపై సమీక్షిస్తారు. భోజన విరామం అనంతరం సా.4:00 నుండి 5.00 గంటల మధ్య స్థానిక ఎన్డిఏ నాయకులతో సమావేశం అవుతారు. సా.5.00 గంటల నుండి రా. 8:30 వరకు అతిథి గృహంలో ఉంటారని జిల్లా సమాచార శాఖ ఆ ప్రకటనలో తెలిపింది.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు




**ఆగిరిపల్లి , ఏప్రిల్, 8 : ప్రభాతవార్త.**
రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్ధసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఆగిరిపల్లిలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈనెల 11వ తేదీ అగిరిపల్లి లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఈ నెల 11 వ తేదీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలను ఆగిరిపల్లిలో నిర్వహించడం జరుగుతుందని, సదరు కార్యక్రమాలలో ముఖ్యమంత్రివర్యులు పాల్గొంటారన్నారు. బలహీనవర్గాల పనిస్థలం వద్దకు వెళ్లి వారి సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకుంటారన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి, వారి జీవనోపాధికి, వారి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రతిబింబించేవిధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే శాలివాహనులు , రజకులు వంటి బలహీనవర్గాలకు వారికి అవసరమైన పనిముట్లు అందించడంతోపాటు, వారి సమస్యలను తెలుసుకుని వారి ఆర్థికాభివృద్ధికి రుణాలు అందచేస్తారన్నారు. నియోజకవర్గంలో సమస్యలను రాష్ట్రముఖ్యమంత్ర దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. ఈ సందర్భంగా అగిరిపల్లి శివారు వడ్లమానులో హెలిప్యాడు,మరియు బహిరంగ సభకు సంబందించిన అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్ కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్య ననుసరించి అంత సామర్థ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. వేసవి దృష్ట్యా బహిరంగ సభలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు, వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. హెలీప్యాడ్ , బహిరంగ సభల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ ,బి,స్మరణ్ రాజ్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ ఆనంద్ రా,వేణు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురలీరామకృష్ణ, శ్రీనివాసు,ఎ, సతీష్, గణేష్, ఆరేపల్లి శ్రీనివాసరావు చిట్నేని శివరామకృష్ణ మడుపల్లి గోపాలకృష్ణ చౌటుపల్లి విక్టర్ బాబుమాదల సత్య కుమార్ రాజు శ్రావణ్ ,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా మార్టేరు శ్రీ వెంకన్న బాబు తీర్థం



**పెనుమంట్ర, ఏప్రిల్-08, ప్రభాతవార్త** :మండలంలో మార్టేరులో వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి తీర్థం మంగళవారం అంగరంగ వైభవంగా సాగింది. దక్షిణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంగళవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకునే ప్రత్యేక పూజలు స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారికి భక్తుల పెద్ద ఎత్తున మొక్కుబళ్ళు చెల్లించుకుంటారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వెలగల చిన్నబాబు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం నుండి స్వామివారి రథోత్సవం ఘనంగా జరిగిందని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంద విజయ గౌతమ్ రెడ్డి, చరిష్మారెడ్డి దంపతులు విరాళంతో భారీ అన్న సమారాధన జరిగింది. మంగళవారం రాత్రి మార్టేరు సెంటర్ లో భారీ బాణసంచా రెండు గంటలు పాటు కాల్చారు. హై స్కూల్ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున దుకాణాలు జెయింట్ వీల్స్, రంగులరాట్నం ఆకట్టు కొన్నాయి ఎంతో విశిష్టత కలిగిన ఈ స్వామి వారిని సుమారు 50 వేల మంది భక్తులు దర్శించుకున్నారని కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో



# నేడు కేంద్ర మంత్రి వర్మ పర్యటన

**ప్రభాతవార్త నరసాపురం :** బుధవారం ఉదయం 11 గంటలకు నర్సాపురం నియోజకవర్గం నర్సాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలోని కుళాయి చెరువు దగ్గర ఫిల్టర్ బ్రెడ్ ర్యపిడ్ స్యాండ్ ఫిల్టర్ అండ్ సంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనున్న నర్సాపురం పార్లమెంట్ ఎంపీ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ. ప్రభుత్వ విప్ నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొంటారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు తదితరులు తప్పక పాల్గొన వలసిందిగా కోరారు.

# విద్యుత్ ఉద్యోగులకు కంటి పరీక్షలు.-ఆరోగ్యంగా ఉండాలని జిల్లా ఎస్ఈ పి.సాల్మన్ రాజు పిలుపు.

**ఏలూరు టౌన్, ఏప్రిల్ 08,ప్రభాత వార్త :** స్థానిక విద్యుత్ భవన్లో ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు నేత్ర పరీక్షలు ఈరోజు ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సాల్మన్ రాజు మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా అన్ని రకాలుగా ఫిట్ గా ఉండాలని ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. దీనికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ వారు ముందుకు వచ్చి ఉద్యోగులకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని, దీన్ని అందరు ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు తురగా రామకృష్ణ మాట్లాడుతూ ఎంతో పని ఒత్తిడితో పని చేస్తున్న మాకు మరి ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించి మా ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటున్న ఎస్ఈ సాల్మన్ రాజు గారికి, సర్కిల్ మేనేజ్మెంట్ కి ఉద్యోగుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.. అలాగే సర్కిల్ ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని



అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్యా నాగేశ్వరరావు, ఎం రమేష్, వి రాము, పి శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్, యస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# నేడు జంగారెడ్డిగూడెంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త:**
జంగారెడ్డిగూడెం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈ నెల 9వ తేదీ బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గుంటున్నారు. ఆయన స్వయంగా పట్టణ,జంగారెడ్డిగూడెం మండలం నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారుల తో మాట్లాడి పరిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలం లోని అన్ని శాఖలాధికారులు పాల్గొంటారు. అర్జీలు అందజేసే వారు తమ దరఖాస్తు పై వారి పేరు, ఆధార్ ,ఫోన్ నెంబర్లు ,ఊరు పేరు, తప్పకుండా వ్రాయాలని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రప్రథమంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ఆయనకు ప్రజల అభినందనలు తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం - బడేటి చంటి

**ఏలూరు టౌన్, ఏప్రియల్ 08,ప్రభాత వార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మంగళవారం ప్రజావినతులు వెల్లువెత్తాయి. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యంచెప్పారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ అస్తవ్యస్త పాలనతో నియోజకవర్గంలో తిష్టవేసిన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నానన్నారు. దీంతో అనేక ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయని, రానున్న రోజుల్లో మరిన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, నాయకులు బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, వందనాల శ్రీనివాస్, గూడవల్లి శ్రీనివాస్, చిరంజీవి, త్రిపర్ణ రాజేష్, బొద్దాని శ్రీనివాస్, నల్లా కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 08 నుండి పోషణ పక్షోత్సవాల కార్యక్రమాలు

**పెనుమంట్ర, ఏప్రిల్-08, ప్రభాతవార్త**
ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ పక్షోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అంగర కృష్ణకుమారి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ఐసిడిఎస్ ప్రాజెక్టు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో మొదటి 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్ధిదారుల స్వయంగా నమోదు చేసుకునే విధానం ప్రచారం చేయటం, పిల్లల్లో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయం తగ్గించడానికి ఆరోగ్య కరమైన జీవనశైలి పై థీమ్ లతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొని పక్షోత్సవాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా


**వేలేరుపాడు, ఏప్రిల్ 8, ప్రభాత వార్త :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తూ సీపిఐ ఆధ్వర్యంలో మంగళవారం భూదేవిపేట గ్రామంలో ధర్నా చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ మునీర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ధరలు పెంచటం వలన పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం నిర్ణయం



సరైంది కాదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచటం వలన అన్ని నిత్యవసరాలు కూడా ధరలు పెరుగుతాయన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని లేకుంటే మరిన్ని పోరాటాలు ప్రభుత్వం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, నాయకులు మడివి కామయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, సోడే కన్నరావు, కారం ముత్యాల రావు కట్టి రాంబాబు కరక ముత్యాలు సోడే మారయ్య సరియం నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న రాష్ట్ర మంత్రులు పర్యటన

**-నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం -విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ పిలుపు**



**తణుకు, ఏప్రిల్ 8 ( ప్రభాత వార్త ) :**తణుకు నియోజకవర్గంలో ఈ నెల 10న రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ హాజరవుతారని చెప్పారు. తణుకు పట్టణంలోని 25, 29, 34, 28, 12, 13 వార్డులతో పాటు ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు, ఏలేటిపాడు, ఆయనపర్రు, తణుకు మండలం వేల్పూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో తణుకు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ కోరారు.

## కమిషనర్ పావని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పుష్ కార్ట్స్ ప్రారంభం



**చింతలపూడి.. ప్రభాత వార్త :**
చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ పావని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్ చేతులమీదుగా పుష్ కార్ట్స్ ప్రారంభించడం జరిగింది, చింతలపూడి లో పరిసర ప్రాంతాలను ఎల్లపుడు పరిశుభ్రం గా ఉంచాలని,చెత్త వేయడానికి చెత్త బుట్టలను మరియు పుష్ కార్ట్స్ లను ఉపయోగించాలని శాసన సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చింతలపూడి మాజీ సర్పంచ్ చీట్లూరి ధర్మరాజు, నాయకులు శ్రీను మరియు జనసేన, బి జె పి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పనులు శరవేగంగా ప్రారంభం



**మొగల్తూరు ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**
మండల కేంద్రమైన మొగల్తూరు వారతిప్ప గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగారాణి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం సూపర్వైజర్ మరియు మేటు దొంగ యువ నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు ప్రారంభమైనవి ఈ సందర్భంగా మంగళవారంఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ వ్యవసాయం పనులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ చదలవాడ నాగరాణి దయవుంచి మరొక 50 రోజులు పని కల్పించవలసిందిగా ఉపాధి హామీ కూలీలు విజ్ఞప్తి చేస్తున్నారు

## మే 20 దేశవ్యాప్త కార్మిక వ్యతిరేఖ లేబర్ కోడ్ లను సిఐటియు ధర్నా



మొగల్తూరు ఏప్రిల్ 8(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు శ్రీ పెనుమత్స రంగరాజు మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఉదయం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తెలగం శెట్టి సత్యనారాయణ ఆశా వర్కర్లు గత ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాల జీవో ని అమలు చేయాలని కనీస వేతనం 26,000 వేల రూపాయలు చేయాలని ఆశ వర్కర్లకు పెన్షన్ గ్రాడ్యుయేట్ అమలు చేయాలని ఆశ వర్కర్లకు అవసరంలేని సర్వేలు చేయించి పని ఒత్తిడి పెంచుతున్నారని మానసికంగా గాని ఆరోగ్యంగా గాని అనేక ఇబ్బందులు పడుతున్నారని 20 ఏళ్లుగా పని భారంతో పని చేస్తూ చాలీచాలని జీతాలతో జీవిస్తున్నామని ఆశ వర్కర్లకు కనీసం 26,000 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాడ్యూట్ పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు

# ఆక్వా రంగం కూడా పోతే ఉపాధి కోల్పోతాము

**గోదావరి జిల్లాల్లో నిరుద్యోగం తాండవిస్తుంది - ప్రభుత్వం కళ్లు తెరవకపోతే ఇతర రాష్ట్రాలకు వలస**

**ప్రభాతవార్త నరసాపురం :**
ఆక్వా రైతు తో పాటు అన్ని రకాల రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి. ఆక్వా రంగ రైతు కూనప రెడ్డి. నరసాపురం మండలం రుస్తుం బాధ రైతు కూనప రెడ్డి వీర వెంకట విజయ రంగారావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో 100 కౌంట్ కేజీ 2 70 రూపాయలు ఉండగా, మేత బస్తా 1800 ఉండేదని అన్నారు. ప్రస్తుతం 100 కౌంట్ 220 ఉందని,అలాగే మేత బస్తా ఇప్పుడు 2100 రూపాయలు ఉందని అన్నారు. దీనితో ఆక్వారైతుకు వ్యాపారం లాభసాటి లేదని దీనితో రైతులు దిగాలు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారిన రైతు తలరాత మారడం లేదని కూనప రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రుస్తుం బాధ మురుగు కాలువ ఆక్రమణలకు గురి కావడం వల్ల ముంపుకు గురైరైతు ఆక్వా రంగాని ఎంచుకున్నాడని అయితే ఆక్వా రంగానికి కూడా నష్టం వాటిలితోందని దీనికి ప్రధానమైన కారణం ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేకపోవడం వల్ల అని అన్నారు. రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. అన్ని



రకాల రైతులను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కూనప రెడ్డి వీర వెంకట విజయ రంగారావు కోరారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఉపసంహరించాలి, సిపిఎం

ఆచంట, ఏప్రియల్-08, ప్రభాతవార్త కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచడానికి నిర్వహిస్తూ మంగళవారం శుక్రవారం మార్కెట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అన్నింట ధరలను పెంచి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తుందని విమర్శించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గిన దీనికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాలను తగ్గించవలసిన కేంద్ర ప్రభుత్వం సామాన్య పేద ప్రజలపై ఈ రకమైన భారల వెయ్యడం దారుణమని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకం రద్దు చేయాలని భారీగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్ వి ఎన్ శర్మ, కుసుమే జయరాజు, మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి, సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, బండి రంగారావు, ఉన్నమట్ల పద్మారావు, రొక్కాల దేవదానం, బాలల సంఘం నాయకులు శ్రీపాద ప్రజ్వల, శ్రీ పాద ప్రభవ, తలుపూరి దమయంతి, మానుకొండ రాణి, మానుకొండ ఏసమ్మ, ఆచంట మసేనమ్మ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## బాలలచే బిక్షాటన చేయిస్తే కఠినచర్యలు:కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :బాలలతో భిక్షాటన చేయించిన, ఇతర పనులకు వినియోగించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ నాగరాణి జిల్లా బాలల సంరక్షణ అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తో బాలల సంరక్షణ పై సమీక్షించారు. ఎక్కడైనా బాలలను భిక్షాటనకు వినియోగిస్తే తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్క బాల బాలికలను విధిగా పాఠశాలలో చదివించాలని, ప్రభుత్వం బాలలకు మంచి విద్యను అందించడంతోపాటు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులపై పిల్లల ఆర్థిక భారం పడకూడదని ఆలోచన చేసిన ప్రభుత్వం ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో మంచి మౌలిక వసతులను కూడా కల్పించడం జరిగిందని, ఇన్ని సౌకర్యాలు, సహాయం ప్రభుత్వం నుండి అందుచున్న విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు గ్రహించి పిల్లలను పాఠశాలలకు పంపి బాగా చదివించాలన్నారు. వేరే పనులకు పిల్లలను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో 18 సంవత్సరాల లోపు బాలలతో భిక్షాటన చేయించినట్లుగా కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కు



గాని, నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ డి.సి.పి.యు ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.నెహెమ్యా సెల్ నెంబర్ 9391975617 కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి మాట్లాడుతూ ఇటీవల జిల్లా బాలల సంరక్షణ కార్యాలయము, పోలీసు సిబ్బంది కలిసి ప్రత్యేక రెస్క్యూ డ్రైవ్ ద్వారా 14 మంది భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి బాలల సంక్షేమ సమితి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వారి మౌఖిక ఆదేశాల మేరకు లైసెన్సు పొందిన ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలలో తాత్కాలిక వసతి కల్పించడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో బాలల సంక్షేమ సమితి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సభ్యులు పి.వెంకటేశ్వరరావు, సి.హెచ్. రాజేశ్వర రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి - పేదలకు వరం

### చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే కామినేని

కైకలూరు ఏప్రిల్ 8 (ప్రభాతవార్త) :ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కైకలూరు ట్రావెల్స్ బంగ్లా నందు నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. అనంతరం కైకలూరు సంత మార్కెట్ వద్ద కామినేని రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం కైకలూరు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రారంభించారు. అదేవిధంగా కైకలూరు ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా టిఆర్కె ఫ్యామిలీ రెస్టారెంట్



ప్రారంభించారు. కార్యక్రమాల్లో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు మరియు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నారికేళ నరసింహ స్వామి కి ఏకాదశి అర్చనలు.

అత్తిలి – ఏప్రిల్8:( ప్రభాత వార్త ):అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం లో స్వామి వారి కి ఏకాదశి పర్వదినం సందర్భంగా సందర్భంగా విశేష అర్చనలు చేశారు. ఆలయ ప్రధాన నిర్వాహకుడు పులవర్తి రవీంద్ర ఫణి గోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్ అద్వర్యం లో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం , తులసి దళాల అర్చన , తదితర పూజాకార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ పులవర్తి గిరిజ , పూర్ణిమ , మలకపాటి విశ్వభారతి ఆధ్వర్యంలో



భక్తులకు అన్నదానం చేసారు. వివిధ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## ప్రతిఒక్కరూ నైతిక బాధ్యతతో ప్లాస్టిక్ ను నివారించాలి .. ఈవో నగేష్

భీమవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :మీ ఆరోగ్యం మీ సొంతమని, ప్లాస్టిక్ వాడకంతో చేసుకోవద్దు అంతమని, ప్లాస్టిక్ మహమ్మారి క్యాన్సర్ వ్యాధికి మూల కారణంగా ఉందని శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పురపాలక సంఘం ఆధ్వర్యంలో భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద భక్తులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు, ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఆలయ ఈవో మహాలక్ష్మి నగేష్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నైతిక బాధ్యతతో ప్లాస్టిక్ ను నివారించాలని, ఈ దేవస్థానంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో భక్తులకు గుడ్డ సంచులను అందిస్తామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రతి దేవాలయంలో పరిశుభ్రత తోపాటు ప్లాస్టిక్ ను కూడా నిషేధించాలని అన్నారు.




కార్యక్రమంలో నల్లం లోకనాథం, రామకృష్ణ, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## మద్ది లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ విషయం చాలా బాధాకరమని, సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ త్వరగా కోలుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గుర్వాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాలరాజును మద్ది ఈవో చందన ఎమ్మెల్యేను ఆలయం మర్యాదలతో సత్కరించారు.

# చిన్నారుల నృత్య ప్రదర్శన



అత్తిలి – ఏప్రిల్ 8 (ప్రభాత వార్త )::ఉరదాళ్ళపాలెం గ్రామంలోని రామాలయం వద్ద శ్రీ రామ నవమి వేడుకలు సందర్భంగా బల్లిపాడు శ మదన గోపాల్ మోడల్ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద, వెస్ట్రన్, పోక్, కూచిపూడి నృత్యాలతో పాటు కర్రసాము, కరాటే విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు దాసం బాబ్జి, ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు హనుమంతాచార్యులతో పాటు పాఠశాల డైరెక్టర్ తిరుపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం తిరుపతి శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు.

## ముత్యాలపల్లి మోడీ గ్రామంలో కుటుంబంతో కలిసిపోయిన వానరుడు

మొగల్తూరు ఏప్రిల్ 8(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు ముత్యాలపల్లి మోడీ పంచాయతీ పరిధిలో కుటుంబంతో కలిసిపోయిన వానరుడు మంగళవారం దాసరి ముత్యాలరావు మాట్లాడుతూ వానరుడు 15 రోజుల నుండి చుట్టుపక్కల ప్రాంతంలో తిరుగుతూ ఉంటుంది ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6:00 వరకు మా ఇంటి వద్దనే ఉంటుంది ఇడ్లీ అరటి పళ్ళు మజా డ్రింకు కొబ్బరికాయ బొప్పాయి కాయ ఆహారంగా పెడుతున్నావ్ వానరుడి కాలుకి గాయం అవడంతో ప్రథమ చికిత్స చేయించాం కానీ గాయం తగ్గలేదు దీని వెంటనే ప్రభుత్వం స్పందించి దీనికి సంబంధించిన అధికారంతో మాట్లాడి వానరుడికి మెరుగైన వైద్యం చేయించి



అధికారులకు అప్పగించవలసిందిగా స్థానికులు ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

## పెనుమదం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

పోడూరు, ఏప్రిల్–08, ప్రభాతవార్త: మండలంలోని పెనుమదం రేజర్లపేటలో 16 కె.వి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను కూటమి నాయకులు మంగళవారం ప్రారంభించారు. ఈ కాలనీ వాసులు విద్యుత్తు లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. దీంతో ఎన్నికలకు ముందు మంత్రి రామనాయుడు దృష్టికి తీసుకువెళ్లగా రాబోయేది మన ప్రభుత్వమేనని, సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కుటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కారం జరిగేలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. దీంతో కొత్తగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ తానేటి బాబురావు, దేవరపు దొరబాబు, కడలి ఆంజనేయులు, తంగేళ్ళ సత్యనారాయణ, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

### వారతిప్ప శెట్టిబలిజ రామాయణంలో

## ఘనంగా ముగిసిన శ్రీరామనవమి వేడుకలు



మొగల్తూరు ఏప్రిల్ 8(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు వారతిప్ప గ్రామపంచాయతీలో మర్రిచెట్టు వద్ద వెలసియున్న చరిత్ర ప్రసిద్ధి చెందిన శక్తి బలిజ శ్రీ సీత రామాలయంలో శ్రీరామనవమి మహోత్సవములు దొంగ శ్రీను నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు సందర్భంగా మంగళవారం శెట్టి బలిజ సీతారామాలయంలో సాయంత్రం 6 గంటల నుండి భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు పలు గ్రామాలు నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి అన్న సమారాధన స్వీకరించారు ఈ కార్యక్రమంలో శెట్టి బలిజ సంఘం సభ్యులు వార తిప్ప ఉప సర్పంచ్ దొంగ సత్యనారాయణ కౌరు ముసలయ్య కడలి శ్రీను దొంగ కుశలుడు మహాలక్ష్మి రావు దొంగ నరసింహస్వామి దొంగ నాగరాజు బొక్క నరసింహస్వామి పిల్లి సురేష్ పెచ్చెట్టి శ్రీను కడలి నాగేశ్వరరావు మామిడి శెట్టి శ్రీను కౌరు వెంకట్రావు దొంగ వెంకట్రావు పాల శ్రీను ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా దగ్గరుండి చూసుకున్నారు

## పారిజాత గిరి ప్రదక్షణ రోడ్డుకు శంకుస్థాపన



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: జంగారెడ్డిగూడెంలోని శ్రీ గోకుల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంనకు గిరి ప్రదక్షణ రోడ్డుకు నరసాపురం మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు శంకుస్థాపన చేశారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గిరిప్రదక్షిణ రోడ్డుకు మాజీ ఎంపీ గోకరాజు తన సొంత నిధులు రూ.55 లక్షలు మంజూరు చేశారు. ఆలయ ఈవో మానికల రాంబాబు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ రోడ్డు సుమారు 2.5 కిలోమీటర్లు 10 అడుగులు వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరుగు తుందని తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పేరిచర్ల జగపతి రాజు పర్యవేక్షణతో రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి రంగా ప్రసాద్, వాసవీ సాయి నాగేష్, దండు ధనరాజు, గొట్టుముక్కల భాస్కర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు మానవత సహాయం



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అగ్ని బాధితునికి ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులను మంగళవారం అందజేసింది. గుర్వాయిగూడెంలో షార్ట్ సర్క్యూట్ తో కనుమూరి స్వామినాథం, దుర్గా దంపతుల తాటాకు ఇల్లు దగ్ధమైయింది. మానవత కార్యవర్గ సభ్యులు దల్లి ఆంజనేయ రెడ్డి ఈ సమాచారంను మానవత దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ స్పందించి అగ్ని బాధితునికి నెలకు సరిపడా కిరాణా సరుకులు, బియ్యం, కూరగాయలతో పాటు నగదు 3వేలు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఉపాధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ,కండవల్లి ఆశీర్వాదం, డీకే రెడ్డి ,కన్నా లక్ష్మణరావు,సెక్రెటరీ గద్దె సత్యనారాయణ, ఇమ్మంది మాధవరావు,ధర్మరాజు, త్రిపుర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలో భక్తులు బారులు తీరారు



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: గుర్వాయిగూడెంలోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో తెల్లవారుజాము నుండి ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంకు వివిధ సేవల రూపేణా రూ.1,77, 837 లు సమకూరిందని ఆలయ కార్య నిర్వహణ అధికారిణి ఆర్.వి చందన తెలిపారు. భక్తులకు ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు తగిన ఏర్పాటు చేశారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పర్యటన

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణంలో బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ విస్తృత పర్యటన చేయనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు సాయి దుర్గ మల్టీస్పెషల్ కి హాస్పటల్ లో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవలను ప్రారంభిస్తారని పట్టణ టిడిపి అధ్యక్షులు రావూరి కృష్ణ ,ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము మీడియాకు తెలిపారు. 10గం.ల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారుల సమక్షంలో సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అనంతరం మూడు గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు మున్సిపల్ రోడ్లను పూర్తి చేసిన పనులను ప్రారంభిస్తారు. 4. 30 నిమిషాలకు మానవత సంస్థ ఏర్పాటుచేసిన అంబులెన్స్ ను ప్రారంభిస్తారు. ఐదు గంటలకు సూర్య కళ్యాణ మండపంలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు రావూరి కృష్ణ తూటికుంట రాము తెలిపారు.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసేన నాయకుల పూజలు

**వేలేరుపాడు, ఏప్రిల్ 8,ప్రభాత వార్త :**
ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్ లో చదువుకుంటున్నాడు. ఈరోజు సింగపూర్ లో తను చదివే స్కూల్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో పవన్ కళ్యాణ్ కుమారుడు గాయలపాలు అయినాడు. తను త్వరగా కోలుకోవాలని శివకాశీపురం గ్రామంలో ఉన్న శ్రీ రామాలయంలో వేలేరుపాడు మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి. సుధాకర్,సోషల్ మీడియా ఇన్చార్జి కొవ్వల. క్రాంతి



కుమార్,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు ములకలపల్లి. నరసింహారావు పాల్గోన్నారు.

# వచ్చే నెల 10న జాతీయ లోక్ అదాలత్

## నాలుగో అదనపు జిల్లా జడ్జి సత్యవతి

తణుకు, ఏప్రిల్ 8(ప్రభాత వార్త): వచ్చేనెల 10న తణుకు కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నాలుగో అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి మంగళవారం తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంకు బకాయి కేసులు, ప్రామిసరీ నోటు బకాయి కేసులు, మనోవర్తి కేసులు, డొమెస్టిక్ వయలెన్స్ కేసులు ఇలా అన్ని రకాలైన సివిల్ కేసులను రాజీ చేసుకోవచ్చని చెప్పారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సివిల్ కేసులు రాజీ చేసుకోవడం వల్ల కోర్టుకు చెల్లించిన ఫీజు తిరిగి తీసుకునే అవకాశం ఉందని అలాగే లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడం వల్ల విలువైన సమయాన్ని, డబ్బు ఆదా చేసుకోవచ్చని చెప్పారు. రాజీయే రాజమార్గము అనే నానుడి ద్వారా కేసులు రాజీ చేసుకుని ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు.

## సాగర్3వ జోన్ కు నీటి సరఫరాను ఏప్రిల్ 20 వరకు పెంచాలి

**ఆగిరిపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**
నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్ కు 10 రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం సాగర్ జలాలను విడుదల చేసిన నేపథ్యంలో అవి నూజివీడు బ్రాంచి కాలువ దాటి నూజివీడు మేజరుకు వారం రోజుల నుంచి వస్తున్న నేపథ్యంలో మంగళవారంఉదయం నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు, సర్పంచ్ లతో కలిసి ఆగిరిపల్లి మండలం, నూజివీడు మేజర్ ఈదర 0.000 కి.మీ. నుండి మల్లబోయినపల్లి 16.000 కి.మీ. వరకు కాలువ వెంబడి సాగునీటి విడుదలను పరిశీలించి అనంతరం 16.600 కి.మీ. డి.పి. ద్వారా ఆగిరిపల్లి గ్రామంలోని మెట్లకోనేరుకు తాగునీటికోసం విడుదలవుతున్న సాగర్ జలాలను సాయత్రం మండలంలోని సర్పంచులతో కోనేరు లోపల వెళుతున్న తాగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని శాసనసభ్యులు, రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథిగారి విశేషకృషి వలన నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 280 కి.మీ. సుదూర ప్రాంతం నుంచి ఎన్నో అవరోధాలను దాటి ఆగిరిపల్లి ప్రాంతానికి వచ్చాయని వీటిని వృధా కాకుండా ఆయకట్టుదారులు ఆరుతడి పంటలకు, త్రాగునీటి చెరువులకు పెట్టుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా నూజివీడు మేజర్ కు దిగువన రామన్నగూడెం, బాపులపాడు మేజర్



పరిధిలోని ఈదులగూడెం, మల్లవల్లి, రంగన్నగూడెం, రేమల్లె, వేలేరు, కేసరపల్లి మైనర్ పరిధిలోని కొమ్మూరు చెరువు, బండారుగూడెం, గన్నవరం నీటి సంఘాల పరిధిలోని ఆయకట్టుకు ఒక్క చుక్క నీరుకూడా అందలేదని ఈ తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి సాగర్ నీటి విడుదలను ఏప్రిల్ 20 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు పల్లగాని నాగేంద్రరావు, తమ్మిశెట్టి రాంబాబు శోభనాపురం సర్పంచ్ నక్కనబోయిన వేణు, ఆగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు, ఈదర సర్పంచ్ దొండపాటి ఏసుపాదం, తోటపల్లి సర్పంచ్ ఆర్నేపల్లి శ్రీనివాసరావు, కొత్త ఈదర సర్పంచ్ బెక్కం రాజగోపాల్, ఆయకట్టు ప్రముఖులు పామర్తి నరసింహారావు, నలజాల హరిబాబు, ముల్లంగి శ్రావణ్ కుమార్, పానుగంటి గోపి, ఎస్.ఎస్.బాబు, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులకు మెడల్స్.

అత్తిలి – ఏప్రిల్ 8 ( ప్రభాత వార్త ): విజయవాడ చిల్డ్రన్'స్ అకాడమీ , అటవీ శాఖ సంయుక్తంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో అత్తిలి యూపీ బాలుర పాఠశాల విద్యార్థులు మెడల్స్ పొందారు. పి . నవ్య బంగారు పతకం, బి. కోదండ లక్ష్మణ్ రజిత పతాకాన్ని పొందారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. చిత్రలేఖన ఉపాధ్యాయుడు అమర్ మిత్ర , ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ పాల్గొన్నారు .



## ఆశాల డిమాండ్లు పరిష్కరిస్తూ జీవోలు జారీ చేయాలి




వేలేరుపాడు,ఏప్రిల్ 8, ప్రభాత వార్త: వేలేరుపాడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కి ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లు పరిష్కరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవోలు జారీ చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో,పట్టణాల్లో గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు, వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఎలాంటి వేతనాలు పెంపుగాని, సెలవులు గాని,ఉద్యోగ భద్రత గాని, ఇ.ఎస్.ఐ, పీ.ఎఫ్ సౌకర్యం గాని కనీసం కార్మికులుగా గుర్తింపు గానీ లేకుండా పని చేస్తున్నారన్నారు. 14 యాపులు, 26 పనులు నిర్వహించాలని 5g సిమ్ ఫోన్ ఇవ్వకుండా 2g సిమ్ ఫోన్ ఇచ్చి విధులు నిర్వహించాలని సంబంధం లేని ఎన్.సి.డి.సి.డి సర్వే చేయాలని లేనియెడల వేతనాలు ఇచ్చేది లేదని ఆశలను భయభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు. ప్రాణాలను ఫణంగా పెట్టి కరోనా-19 సమయంలో పనిచేస్తే అట్టి అలివేన్స్ 6000 కూడా ఇప్పటికి ఇవ్వలేదన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి రాజ్యసభలో ఆశాలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ గుర్తింపు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వాటికి జీవోలు జారీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచడం, 180 రోజులు మెటర్నటీ శెలవులు,గ్రాడ్యుటీ 1లక్ష 50 వేలు రూపాయలు వాటికి తక్షణం జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# అత్తిలి , రేలంగి లో ఆశా డే.

అత్తిలి – ఏప్రిల్ 8 ( ప్రభాత వార్తా ):అత్తిలి , రేలంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ నాగరాజు,డాక్టర్ బంగారు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆశా డే" కార్యక్రమంలో పాల్గొన్న సబ్ యూనిట్ ఆఫీసర్ జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ"స్వచ్ఛ ఆంధ్ర"లో "ఫ్రైడే ఫ్రైడే" కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఆశా కార్యకర్తలు మరింత కృషిచేయాలనికోరారు. .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మురళి, ఎం.పి.హెచ్ఇ.ఓ. ప్రసాద్,ఆశా నోడల్ ఆఫీసర్స్



అమ్మాజి,సుశీల,ఎం.ఎల్.హెచ్.పి.లు,హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరాజు జైరాజ్, పాల్గొన్నారు.


# మండలాభివృద్ధికి కృషి చేసిన మద్దాల.



అత్తిలి – ఏప్రిల్ 8 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల పరిషత్ అధ్యక్షునిగా , ఏఎంసీ చైర్మన్ గా, అత్తిలి సొసైటీ అధ్యక్షు నిగా స్వర్గీయ మద్దాల నాగేశ్వరరావు మండల అభివృద్ధికి విశేషం కృషి చేసారని ఏఎంసీ మాజీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్ అన్నారు. అత్తిలి లో మద్దాల 4 వర్ధంతి సందర్భంగా కాలువగట్టున గల మద్దాల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , మద్దాల బాపిరాజు , జెడ్పి కోప్డ్ సభ్యుడు హబిబుద్దీన్ , రంభ సూరిబాబు , కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంచి కామాక్షమ్మ గుడికి త్వరలో రజిత కవచం అలంకరణ

పెనుమంత్ర, ఏప్రిల్–08, ప్రభాతవార్త :మండలంలోని మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో ఉన్న శ్రీ కంచి కామాక్షమ్మ గుడిలో పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకున్నారని ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి వంశీ కృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రాత్రి అమ్మవారికి కళ్యాణం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారన్నారు. అలాగే అమ్మవారికి రజిత కవచం త్వరలో సిద్ధం కానుందని, ఇందుకోసం ముహూర్తం నిర్వహించి అమ్మవారికి అలంకరిస్తామని అర్చకులు వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం ఈ కవచాన్ని భక్తుల దర్శించుకునేలాగా అమ్మవారు ముందు పెట్టారు.



# అర్జున్ S/O వైజయంతి' సెకండ్ సింగిల్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండ బోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. అర్జున్ S/O వైజయంతి టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. అర్జున్ S/O వైజయంతి సెకండ్ సింగిల్ ముచ్చటగా బంధాలే సాంగ్ ఏప్రిల్ 9న రిలీజ్ కానుంది. చిత్తూరు శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో గ్రాండ్ ఈవెంట్‌లో సాంగ్‌ని లాంచ్ చేయనున్నారు. మదర్ అండ్ సన్ బాడింగ్‌ని బ్యూటీఫుల్ ప్రజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.



నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీవీరాజ్
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్
బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్
ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్:బ్రహ్మకడలి.

# అట్లీతో అల్లుఅర్జున్ భారీ చిత్రం

భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన అధికారికంగా వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. కాగా ఏప్రిల్ 8 ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసింది.



ఇండియన్ సినిమా పరిశ్రమనలో నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్‌ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి గాంచినవాడు); పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్; మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది. ఈ ప్రత్యేక వీడియో చూసిన అందరూ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ మ్యాజిక్ జరగబోతుందని, ఈ చిత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్ ఉండబోతుందని అర్థమవుతోంది.




# 18న 'జగమెరిగిన సత్యం'

అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు. అవినాష్ వర్మ ఆద్య రెడ్డి, నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో తెలంగాణ నేపద్యంలో 1994 లో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు తిరుపతి పాలే. ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అచ్చ విజయ భాస్కర్ సినిమాను గ్రాండ్‌గా నిర్మించారు. సురేష్ బొబ్బిలి అందించిన ఈ చిత్ర పాటలకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాధ్ మాట్లాడుతూ, జగమెరిగిన సత్యం టైటిల్ బాగుంది. సాంగ్స్ ప్రోమోస్ బాగున్నాయి. మంచి కథ కథనాలతో వస్తోన్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ అందరికి మంచి



గుర్తింపు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు. ఏప్రిల్ 18న ఈ సినిమాను అందరూ థియేటర్స్‌లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నటీనటులు: అవినాష్ వర్మ, ఆద్య రెడ్డి, నీలిమ పతకమ శెట్టి తదితరులు, డైరెక్టర్: తిరుపతి పాలె, నిర్మాత: అచ్చ విజయ భాస్కర్
కెమెరామెన్: షోయబ్, ఎడిటర్: అమర్ రెడ్డి
మ్యూజిక్: సురేష్ బొబ్బిలి
ప్రొడక్షన్ డిజైనర్: శ్రీపాల్ మాచర్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిరణ్ కుమార్ ఘటకల.

# 'డియర్ ఉమ' టీజర్ రిలీజ్

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్



అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు ఇప్పటికే అంచనాల్ని పెంచేశాయి. తాజాగా డియర్ ఉమ టీజర్‌ను రిలీజ్ చేశారు. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన శివ నిర్వాణ చిత్రయూనిట్‌ను అభినందించారు. టీజర్ ఎంతో బాగుందని, ప్రేమతో పాటుగా అంతర్లీనంగా మంచి సందేశాన్నిచ్చే ఫీల్ గుడ్ ఎంటర్టైనర్‌లా ఉండబోతోందని అన్నారు. గుడిలో దేవుడి వద్ద చేసే ప్రార్థనల కన్నా.. హాస్పిటల్‌లో నాలుగు గోడల మధ్య చేసే ప్రార్థనేలా ఎక్కువ అంటూ ప్రారంభమైన టీజర్‌లో, రెండు జీవితాలు.. రెండు ప్రపంచాలు.. రెండు భావోద్వేగాలు.. ఇద్దరి ప్రేమలు.. ఒక హృదయం.. ఒక యుద్ధం, పేషెంట్స్‌కి, డాక్టర్లకు మధ్య మీలాంటి కమిషన్స్ ఏజెన్సీ, బ్రోకర్లు ఉండకూడదు సర్.. దీని కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాన్న అనే డైలాగ్స్ ఎంతో ఎమోషనల్‌గా అనిపించాయి. హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమతో పాటుగా ఇందులో సమాజాన్ని మేల్కొలిపే చక్కటి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థం అవుతోంది. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. ఇక ఏప్రిల్ 18న ఈ మూవీని భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో కమల్ కామరాజు, సప్త గిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూప లక్ష్మి వంటి వారు నటించారు. నటీనటులు: సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్, కమల్ కామరాజు, సప్త గిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూప లక్ష్మి తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: సుమ చిత్రఆర్ట్స్, నిర్మాత: సుమయ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నితిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: నగేష్ యూ.జీ, దర్శకుడు: సాయి రాజేష్ మహాదేవ్.

# 'దండోరా' సెకండ్ షెడ్యూల్ షురూ

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం కలర్ ఫోటో.. బ్లాక్‌బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం దండోరా. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించింది. 25 రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ నటుడు శివాజీ పాల్గొంటున్నారు. నైంటీస్, కోర్ట్ వంటి డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకులను అలరించిన ఈ వెర్సటైల్ యాక్టర్ ఇప్పుడు దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారు.



రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ బీట్ వీడియోకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలని ప్రేమించి పెళ్లిచేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు. ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, గ్యారీ బి.హెచ్ ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ స్టీవ్‌సన్ పెరెజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. శివాజీ, నవదీప్, నందు, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు.సాంకేతిక నిపుణులు: బ్యానర్: లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత: రవీంద్ర బెనర్జీ ముప్పానేని.

# 'కౌసల్య తనయ రాఘవ' ట్రైలర్

ఫీల్ గుడ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ గా సాగే కౌసల్య తనయ రాఘవ ట్రైలర్ ఈ నెల 11న చిత్రం విడుదల కానుంది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీలు వచ్చి చాలా కాలమే అవుతోంది. ప్రస్తుతం వెండి తెరపై మాస్, మసాలా, యాక్షన్, కామెడీ చిత్రాలే కనిపిస్తున్నాయి. కానీ స్వచ్ఛమైన వింటేజ్ విలేజ్ లవ్ ఎమోషనల్ డ్రామాలు కనిపించడం లేదు. ఆ లోటుని భర్తీ చేసేందుకు కౌసల్య తనయ రాఘవ చిత్రం రాబోతోంది. రాజేష్ కొంచాడా, శ్రావణి శెట్టి నటీనటులుగా ఏఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై కుటుంబమంతా కలిసి చూసే మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా అడపా రత్నాకర్ నిర్మిస్తున్న ఈ మూవీకి స్వామి పట్నాయక్ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, టీజర్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో శనివారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఆర్కే నాయుడు, చంటి, నిర్మాత రత్నాకర్ సంయుక్తంగా ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను ఓపెన్ చేసిన తీరు.. కథను చెప్పిన తీరు.. పాత్రల్ని పరిచయం చేసిన విధానం బాగుంది. సీతారాములు, రావణుడు అనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారని అర్థం అవుతోంది. ఓ ఊరు.. అందులో హీరో, హీరోయిన్, విలన్ పాత్ర.. అయితే ఈ చిత్రంలో మాత్రం ప్రేమతో పాటుగా మంచి సందేశాన్ని ఇచ్చినట్టుగా అనిపిస్తుంది. చదువు ముఖ్యమని అంతర్లీనంగా సందేశాన్ని ఇచ్చాడు దర్శకుడు. 80వ దశకంలో జరిగిన కథను తెరపై మరింత అందంగా మల్చినట్టు అనిపిస్తుంది. కౌసల్య తనయ రాఘవ చిత్ర ట్రైలర్‌లో విజువల్స్, మ్యూజిక్ ఎంతో నేచురల్‌గా ఉన్నాయి. యోగి రెడ్డి కెమెరా వర్క్ నాటి కాలానికి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తుంది. రాజేష్ రాజ్ తేలు మ్యూజిక్ ఎంతో వినసొంపుగా ఉంది. ఈ ట్రైలర్‌లో మ్యూజిక్, విజువల్స్ అయితే అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. త్వరలోనే ఈ సినిమాను ఏప్రిల్ 11న రిలీజ్ చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ లాంచ్ అనంతరం హీరో రాజేష్ మాట్లాడుతూ, నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. కౌసల్య తనయ రాఘవ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది అన్నారు. దర్శకుడు స్వామి పట్నాయక్ మాట్లాడుతూ, కౌసల్య తనయ రాఘవ సినిమా అద్భుతంగా వచ్చింది. నాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నిర్మాత రత్నాకర్ ఈ చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. రాజేష్, శ్రావణి, ఆర్కే నాయుడు ఇలా అందరూ అద్భుతంగా నటించారు. మా చిత్రం ఏప్రిల్ 11న రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.



# 11న 'చెరసాల' విడుదల

ఎస్ రాయ్ క్రియేషన్స్ బ్యానర్ మీద కథి అంజమ్మ సమర్పణలో కథి అంజమ్మ, శికార నిర్మాతలుగా రామ్ ప్రకాష్ గున్నం హీరోగా నటిస్తూ, తెరకెక్కించిన చిత్రం చెరసాల. ఈ చిత్రంలో శ్రీజిత్, నిష్కల, రమ్య వంటి వారు నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 11న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైరెక్టర్, హీరో రామ్ ప్రకాష్ గున్నం మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో చెరసాల చిత్రం రాబోతోంది. కథ చెప్పిన వెంటనే నిర్మాతలు ఒప్పుకున్నారు. శ్రీజిత్, నిష్కల అద్భుతంగా నటించారు. మంచి టీం ఉంటేనే మంచి సినిమాను తీయగలుగుతాం. ఓ బంధం



ఎలా ఉండాలి? రిలేషన్ షిప్‌లో ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనే పాయింట్‌ను చూపించాను. మంచి ఎమోషన్స్‌తో పాటుగా చక్కని వినోదం కూడా ఉంటుంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మా చెరసాల చిత్రం ఉంటుంది. ఏప్రిల్ 11న రాబోతోన్న మా సినిమాను అందరూ చూడండి. హీరో శ్రీజిత్ మాట్లాడుతూ, చెరసాల సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను తెలుగులోనే డబ్బింగ్ చెప్పాలని ప్రయత్నించాను. కానీ అది కుదరలేదు. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి అవకాశంఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా దర్శకుడు ఈ చిత్రంమీద నాలు గేళ్ల ఫోకస్ పెట్టాడు. మధ్యలో ఇతర ఆఫర్లు వచ్చినా కూడా మా సినిమా మీదే దృష్టి పెట్టాడు. నేను కన్నడలో ఇదివరకు సినిమాలు చేశాను. నన్ను నమ్మి మా దర్శకుడు నాకు అవకాశం ఇచ్చారు. ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని రావాలి. మా సినిమా ఏప్రిల్ 11న రాబోతోంది. హీరోయిన్ నిష్కల మాట్లాడుతూ, నాకు చెరసాల చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఇది నాకు తెలుగులో తొలి చిత్రం. ఇందులో నేను ప్రియ అనే అద్భుతమైన పాత్రను పోషించాను. ఇంత మంచి సినిమాలో పని చేయడం ఆనందంగా ఉంది. డైరెక్టర్ రామ్ ప్రకాష్ సినిమాను అద్భుతంగా మలిచారు. మేం కష్టపడి, ఇష్టపడి సినిమాను చేశాం.

# 'కోర' సెన్సార్ కార్యక్రమం

డిఫరెంట్ కాన్సెప్ట్, హై ఓల్టేజ్ యాక్షన్ మూవీని కోర అనే చిత్రాన్ని సునామీ కిట్టి హీరోగా ఒరాటశ్రీ భారీ ఎత్తున తెరకెక్కించారు. ఈ సినిమాలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, పాటలు సినిమా మీద అంచనాలు పెంచేశాయి. ఇక తాజాగా ఆస్కారు అవార్డు గ్రహీత చంద్రబోస్ రిలీజ్ చేసిన ఒప్పుకుందిరో అంటూ సాగే ఈ పాట అందర్నీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా సినిమాకి సంబంధించిన ఓ అప్డేట్ వచ్చింది. ఏప్రిల్ నెలలో ఈ మూవీని విడుదల చేయనున్నారు. ఈ మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసే పనిలో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. ప్రస్తుతం అయితే సెన్సార్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా.. బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందించారు. కె.గిరీష్ కుమార్ ఎడిటర్‌గా పని చేశారు. తారాగణం: సునామీ కిట్టి, చరిష్మా, పి.మూర్తి, ఎంకె మాత, మునిరాజు, నినాసం అశ్వత్ తదితరులు, సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: ఒరాటశ్రీ, నిర్మాతలు: డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, బ్యానర్: శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, కెమెరామెన్: సెల్వం మత్తప్పన్ సంగీత దర్శకుడు: బి ఆర్ హేమంత్ కుమార్, ఎడిటర్: కె.గిరీష్



# స్వచ్ఛమైన గాలికి బంతిపూల పెంపకం



మన్యాగణపతి ప్రాజెక్ట్ బ్రీత్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన టీనేజర్. బంతిపూలతో పర్యావరణాన్ని కాపాడుతూ స్వచ్ఛమైన గాలిని అందిస్తూ ఆరోగ్యానికి చేరువ చేయడానికి కృషి చేస్తున్నది. హైస్కూల్ విద్య నభ్యసిస్తున్న మన్య చిన్నతనం నుంచే పర్యావరణమంటే మక్కువ చూపేది. అలాగే సమాజ సేవ చేసేందుకు ఇష్టపడుతుంది. తన పదిహేనేళ్ల వయసులోనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది. మొదట బెంగళూరు నగరంలో పేదవారికి, అవసరరార్థులకు పోషకాహారం అందించడం ప్రారంభించింది. ఆమె తల్లిదండ్రులు ఆమె చేస్తున్న సమాజ సేవకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటారంటోంది. తాను స్థాపించిన ఎన్జీవో వేకదిగా మొదటి పేదవారికి కడుపు నిండా ఆహారం పెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల్ని సందర్శించింది. అనంతరం వారికి పోషకాహారం అందించే ఏర్పాట్లు చేసినట్లు చెపుతోంది. స్థానికంగా ఉండే రెస్టారెంట్లకు సహకారం అందిస్తూ వారు చుట్టుపక్కల ప్రజలకు తక్కువ ధరకు, ఉచితంగా నాణ్యమైన భోజనం అందేలా ఏర్పాట్లు చేసింది. అలా వేలాది మంది ఆకలి తీర్చగలిగినందుకు ఆనందంగా ఉందంటోంది. శారీరక, మానసిక ఆరోగ్యం, వ్యర్థాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపైనా దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే స్నేహితులతో కలిసి నిధులు సేకరిస్తూ వైద్యశిబిరాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పిల్లల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది.

పర్యావరణ పరిరక్షణ పైనా దృష్టి పెట్టిన మన్య ఇంటా, బయటా పార్థేనియం మొక్కల్ని పూర్తిగా తొలగించి వాటికి బదులు బంతిపూల మొక్కల్ని నాటాలని అక్కడి కమ్యూనిటీల్లో అవగాహన పెంచుతోంది. ఇంటి గార్డెన్లలో బయట పార్కులు, రోడ్లకు ఇరువైపులా నాటే మొక్కల్లో బంతిపూల మొక్కలు నాటేలా చేస్తోంది. కలుషితమైన గాలిని నిర్మూలించి వాతావరణంలో స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పెంచే శక్తి ఈ పూలకు ఉందని చెపుతోంది. అంతేకాదు మట్టి నాణ్యతను కూడా ఇది పెంచుతుందని తెలిపింది. ఈ కార్యక్రమంల విజయవంతమవడంతో దీన్ని బెంగళూరు వ్యాప్తంగా అమలు చేసే పనిలో నిమగ్నమయింది. బంతిపూలతో సుమారు 88 శాతం గాలి స్వచ్ఛంగా మారుతుందని చెబుతోంది.

# సానుకూల భావన కోసం..



**ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం** అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటుమాయం.

కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మ దింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది.

ౖ చిన్న చిన్న వార్మప్‌లు.. నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. ౖ. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి.

కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.

. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతు క్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడు తుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి. లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి,

ఒత్తిడిని దూరం చేస్తుంది. మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి.

# ఆధ్యాత్మికం

## ధర్మసాధనంబు

ఏ ధర్మాన్ని సాధించాలన్నా శరీరం ప్రధాన సాధనం. మోక్షం శారీరకమైంది కాకపోయినా దాన్ని సాధించటానికి శరీరం అవసరం. దేహం ఆరోగ్యంగా ఉంటే మనసు, వాక్కు రెండూ నియంత్రణలో ఉంటాయి. ఈ మూడు కలిస్తేనే నరతికరణ శుద్ధి, యోగసిద్ధి ఇది మోక్షానికి మార్గం. కాబట్టి వీటన్నిటికీ మూలమైన శరీరాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అని కదా ఆర్యోక్తి. అంటే ఏ ధర్మాన్ని సాధించాలన్నా ముందుగా శరీరాన్ని జాగ్రత్తగా పరిరక్షించ ఽకోవాలి అని అర్థం. శరీర పోషణ, మనసు నిలకడగా ఉంచుకోవడం, ఆత్మ స్వరూపం, పరతత్వ సాధన ఈ నాలుగూ జీవితంలో క్రమంగా సాధించవలసిన అంశాలు. వాటిని ఎలా సాధించాలో అనుగీత చెబుతుంది. అందువల్ల మోక్షసాదనలో శరీర ప్రాధాన్యాన్ని అశ్రద్ధ చేస్తే వచ్చే అనార్థలను విపులంగా వివరించింది అనుగీత. ఒక వ్యక్తి అత్యుత్సాహంతో తన స్థాయికి మించి కానీ, అలసత్వంతో తన స్థాయికి తగ్గి కానీ ప్రవర్తించ కూడదు. శరీర పోషణకు ఎంతో ముఖ్యమైన ఆహార స్వీకరణలో కూడా స్థాయి. కాలం, గుణాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎవరికి వారు తమ శరీరం-వాత, పిత్త,కఫ ప్రకృతుల్లో ఏదో గుర్తించి. దానికి అనుగుణమైన ఆహారం తీసుకోవాలి. అందుకు విరుద్ధమైన ఆహారం తీసుకోవడం, అతిగా తినడం, సమయానికి తినకపోవడం-ఈ మూడింటిపై ఎవరు శ్రద్ధ పెట్టరో. వారికి ఆహారమే శత్రువు అవుతుంది.

# చిలగడ దుంప కట్లెట్స్

**కావలసినవి :** చిలకడ దుంపలు-3, ఉప్పు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, మొక్కజొన్న పిండి-3 చెంచాలు, పచ్చిమిర్చి-2, నిమ్మరసం, కారం, అల్లం తరుగు-చెంచా చొప్పున, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా-అర చెంచా చొప్పున, నూనె-2 చెంచాలు.

**తయారీ :** చిలకడదుంపలు ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో మొక్కజొన్న పిండి, పచ్చిమిర్చి ముక్కలు, నిమ్మరసం, ఉప్పు, అల్లం తరుగు, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా, కారం.. అన్నీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో చిన్నగా ఒత్తుకోవాలి. కడాయిలో కాస్త నూనె వేసి బంగారు రంగు వచ్చేదాకా వేయించు కోవాలి. అంతే ఘుమఘుమలాడే చిలకడదుంప కట్లెట్లు సిద్ధం



# కొలెస్ట్రాల్‌తో మతిమరుపు!



ప్రయోజనాలు తగ్గుతున్నాయని ఇటీవల ఓ అధ్యయనం తేల్చింది. దీంతో ఆల్జీమర్స్ ప్రమాదం ఎదురయ్యే అవకాశాలూ లేకపోలేదంటోంది. అయతే ఈ సమస్యను ఆరోగ్యకరమైన జీవనశైలితో అధిగమించొచ్చని చెబుతోంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ అండ్ మెటాబాలిజంలో ప్రచురించిన పిట్స్ బర్గ్ విశ్వవిద్యాలయ పరిశోధన బృంద అధ్యయనం.. ఇంకా ఏం చెబుతోందంటే..

మహిళల్లో మంచి కొలెస్ట్రాల్ కణాలు జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అయితే అవే కణాలు మెనోపాజ్‌కు దగ్గరవు తున్నప్పుడు ఆల్జీమర్స్ కీ.. కారణమవుతాయి. మెనోపాజ్‌కు ముందు ఈ కణాల సంఖ్య పెరుగుతుంటుంది. వీటి సంఖ్యతోపాటు పరిమాణం కూడా పెద్దదవుతుంది. అయితే మొదట్లో ఉండే చిన్నకణాలు అందించే ఆరోగ్యప్రయోజనాలను ఈ పెద్ద కణాలు పూర్తిగా ఇవ్వలేవని అధ్యయనం ద్వారా తెలిసింది. అలాగే ఇవి మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో అంత ప్రభావంతంగా పనిచేయడంలేదని కూడా గుర్తించారు. దీంతో వయసు పెరుగుతున్నకొద్దీ అధికాస్థాయి. పెద్ద పరిమాణంలో ఉండే కొలెస్ట్రాల్ కణాలు మెదడు ఆరోగ్యంగా ఉండేలా పనిచేయడం లేదనీ దీనికి బదులుగా చిన్నగా ఉండే మరింత చిన్న ఫాస్ఫోలిపిడ్-రిచ్ హెచ్‌డిఎల్ కణాల సంఖ్య పెరిగితే ఆల్జీమర్స్ ముప్పును తప్పించు కోవచ్చు. వృద్ధాప్యం వల్ల మెదడుపై పడే ప్రభావం నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోసిస్తామని తేలింది. కాబట్టి వాటి సంఖ్య పెరిగేందుకు పోషకాహారం, శారీరకశ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి అంటున్నారు పరిశోధకులు.

# పిల్లల అల్లరి

ఈ రోజుల్లో పిల్లల్ని పెంచడం పెద్ద సవాలు. గారాబంగా పెంచితే మాట వినడం లేదనీ, అలాగని కాస్త కఠినంగా వ్యవహరిస్తే మరింత మొండిగా తయారవుతున్నట్లూ చెబుతున్నాయి. కొన్ని అధ్యయనాలు. అందుకే, వారినెలా చక్కదిద్దాలో తెలియక తల్లిదండ్రులు ఒత్తిడిని గురవుతున్నారట. ఈ ఇబ్బంది తలెత్తకుండా వారిని ఏ వయసులో ఎలా పెంచాలో చెబుతున్నారు నిపుణులు.



ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కువగా అల్లరి చేస్తుంటారు. అలాగని వారిని నియంత్రించడానికి కొట్టడం, తిట్టడం, శిక్షలు వేయడం వంటివి చేస్తే మరింత మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే వారితో సున్నితంగా ప్రవర్తించాలి. అర్థమయ్యేలా చెప్పాలి.

ఐదేళ్ల నుంచి పదమూడేళ్ల పిల్లలు ఎదుటివారిని ఎక్కువగా గమనిస్తుంటారు. వాటిని తిరిగి అనురిస్తుంటారు. అందుకే ఈ వయసులోనే వారికి మంచి అలవాట్లు నేర్పించాలి. మంచిచెడులను బోధిస్తూ పెంచాలి. కుటుంబం లో ఎవరైనా వారి ముందు చెడుగా ప్రవర్తించినా భవిష్యత్తులో వారూ అదే చేయాలను కుంటారు. అందుకే ఈ వయసులో పిల్లల ముందు ఆలోచించి మాట్లాడాలి. ఆచితూచి నడుచుకోవాలి.

ఇక టీనేజ్‌కి వచ్చేసరికి వారికి ప్రతి విషయం అర్థమవుతుంది. ఈ వయసులోనే వారితో స్నేహంగా ఉండాలట. ఆర్థిక విషయాలు, కుటుంబ పరిస్థితులు, ప్రేమ వ్యవహారాలు ఇలా సమాజంలో జరిగే ప్రతీ విషయాన్ని వారికి అర్థమయ్యేలా ఉదాహరణలతో వివరించాలట.

# దేశంలోనే సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఎపి

**రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు : డా. డోలా బాల వీరాంజనేయస్వామి**

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు ,డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొని ప్రసంగిస్తూ పి 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. కేంద్ర సామాజిక న్యాయం ,సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి 4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలి. వృద్దులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నాం. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నా మని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరి స్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# పోలవరం ముంపు గ్రామాల్లో శరవేగంగా పిడియఫ్ సర్వేలు



వరరామచంద్రాపురం గ్రామసభలో ప్రజల

**చింతూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** చింతూరు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ముంపునకు గురవుతున్న నిర్వాశితుల కన్నీటి గాధలను చవిచూసిన ఎపి ప్రభుత్వం,ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాది వరదలకు ముందే సర్వేలను పూర్తి చేసి నిర్వాశితులకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి చేయాల్సిన కార్యచరణకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ సన్నాహాలతో పోలవరం నిర్వాశితుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.పోలవరం గ్రామసభలకోసం ముంపు ప్రాంతాల ప్రజలు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.అందులో భాగంగా అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలో పోలవరం పిడియఫ్ సర్వేలు శరవేగంగా జరుగుతున్నాయి.గతంలో ఎన్నడు లేనంతగా సర్వేలు వేగం పుంజుకోవటంతో నిర్వాశిత ప్రజల్లో ఆశలు విరజల్లుతున్నాయి.ప్రతి ఎటా వరదలతో నరకం అనుభవిస్తున్న కుటుంబాలు ఈ ఏడాది అయిన తమకు పోలవరం పరిహారం అందితె సురక్షిత ప్రాంతాలకు తరలిపోయి కూలీ,నాలీ చేసుకోని కలోగంజో త్రాగి ప్రశాంత జీవితం గడపాలని మానసికంగా సిద్ధంగా ఉన్నారు.ప్రభుత్వం సైతం ప్రజల ఆలోచనలకు తగ్గట్టు పోలవరం పై ప్రత్యేక దృష్టి సారించటంతో ముంపు భాధిత కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి.పోలవరం ముంపు గ్రామాల్లో పిడియఫ్ సర్వేలను వేగవంతం చేసిన ప్రభుత్వం ఈ ఏడాది వరదలకు ముందె జూన్ 6 నాటికి ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చెల్లించి గ్రామాలను ఖాళీచేయించటానికి వ్యూహరచన చేస్తుంది.అందుకోసం పాలక ప్రభుత్వం సర్వేలను వేగవంతం చేసింది.దాంతో ఇప్పటి వరకు అల్లూరి జిల్లాలో నత్తనడకన ఉన్న పోలవరం సర్వేలు,కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తరువాత చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్‌కు చింతూరు సబ్‌కలెక్టర్,ఐటిడిఎ పివో భాధ్యతలతో పాటు ఆర్ అండ్ ఆర్ అధికారిగా అదనపు భాద్యతలు అప్పగించింది.దాంతో పోలవరం ముంపు గ్రామాల్లో సర్వేలు ఊపందుకున్నాయి. ముంపు గ్రామాల్లో గ్రామ సభలను పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన ముంపు గ్రామాల్లోని ప్రజల జాభితాను సిద్దం చేసి వారి యొక్క పిడియఫ్ సర్వేలను పూర్తి చేయటంతో పాటు లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసి,ప్రతి లబ్దిదారుడి ఐడిని సృష్టించి ఆ యొక్కజాబితాను సియఫ్‌యంయస్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.దానికోసం చింతూరు ఐటిడిఎలోని ఆర్ అండ్ ఆర్ సెల్‌తో పాటు దానికి సంబంధించిన వివిధ విభాగాల అధికారులు,8మంది స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు,వారి సిబ్బంది సబ్‌కలెక్టర్ కనుసన్నల్లో అహర్నిశలు శ్రమిస్తున్నారు.అర్హతలు ఉన్న ఎఒక్క నిర్వాశిత కుటుంబానికి అన్యాయం జరగకుండా పూర్తి స్దాయిలో సర్వేలను క్షుణ్ణంగా పరిశీలించి ఓడిసిపడుతున్నారు.ఎట్టి పరిస్దితుల్లో పోలవరం ముంపు గ్రామాల్లోని ప్రజలకు ఆర్ అండ్ ఆర్ చెల్లించటమే లక్ష్యంగా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.అయితె అధికారులు,అలానే గ్రామసభలు పెడతారు తప్ప ఆ పోలవరం డబ్బులు వచ్చినప్పుడు చూద్దాంలే ! అనే ధోరణిలో మాత్రం చాలామంది ఉన్నాయి.కాని ప్రస్తుతం జరుగుతున్న సర్వేలు చివరి దశకు చేరాయన్న విషయాన్ని పోలవరం ముంపు గ్రామాల ప్రజలు గమనించాల్సి ఉంది.పోలవరం ముంపు గ్రామాల జాబితాను 41.15 కాంటూరు పాయింట్‌లో తొలిదశలో అంటె ఫేజ్1(ఎ)లో మొత్తం 21 గ్రామాలు ఉండగా అందులో వి.ఆర్.పురం మండలంలోని 20 గ్రామాలు,కూనవరం మండలంలోని బొజ్జరాయిగూడెం గ్రామం ఉంది.ఈ గ్రామాల పరిధిలో సుమారు 2344 పిడియఫ్‌లు ఉన్నట్టు ప్రాథమిక అంచనా.ఇదే ఫేజ్ 1(బి)లో మొత్తం 32 గ్రామాలు ఉండగా వాటిలో వి.ఆర్.పురం మండలంలో 16,కూనవరం మండలంలో 10,చింతూరు మండలంలో 6 గ్రామాలు ఉన్నాయి.ఆయా గ్రామాల్లో పిడియఫ్‌ల సంఖ్య 13790.చింతూరు మండలంలోని గ్రామాల్లో చింతూరు,చూటూరు,ఉలుమూరు,ఎజి కొడేరు,మార్కండేయపేట గ్రామాలు ఉన్నాయి.

# తిరుమల ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో శుభ్రత గాలికి!

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరోజూ లక్షమంది భక్తులు....సరాసరి యాభై శాతం మంది భక్తులు అల్పాహారం, మంచి నాణ్యమైన ఆహారం కోసం తిరుమలలోని ఫాస్ట్‌పుడ్ కేంద్రాలు, హోటళ్ళపై ఆధారపడుతున్నారు. భక్తులకు రుచికరంగా, శుచిగా, శుభ్రమైన వాతావరణంలో ఆహారపదార్థాలు తయారుచేసి వడ్డించాలనే టిటిడి అధికారుల ఆదేశాలు ఇప్పటికీ కొన్ని హోటళ్ళు, ఫాస్టుపుడ్ కేంద్రాల యజమానులు బేఖాతర్ చేస్తున్నారు. నాణ్యత,శుభ్రత విషయంలో రాజీపడని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇప్పటికే ఆకస్మిక తనిఖీల్లో దాదాపు 15వరకు దుకాణాలు మూయించేశారు. అయినా ఇంకా కొండపై ఫాస్టుపుడ్ కేంద్రాల యజమానుల్లో మార్పు రాకపోవడం విశేషం. భక్తుల సేవలో తిరుమలలో వ్యాపారాలు చేసుకుంటున్న హోటళ్ళు,ఫాస్ట్‌పుడ్ కేంద్రాల నిర్వాహకులు ఆహారపదార్థాలు నాణ్యత లేకుండా తయారుచేస్తూ వడ్డిస్తున్నారు. రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తులు చాలావరకు కొండపై హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల్లో తయారుచేసి వడ్డించే ఆహారపదార్థాలు తింటున్నారు. ఏదో ఒకరోజు ఇలా వచ్చాం కదా అని యాత్రికులు కూడా ధరలతో సంబంధం లేకుండా ఇష్టమొచ్చిన, నచ్చిన ఆహారపదార్థాలు భోంచేస్తున్నారు. యాత్రికులు ఒకపూట భోంచేసి వెళ్ళిన వాళ్ళు మళ్ళీ ఏడాదికో, రెండేళ్లకో తిరుమలకు వస్తారు. ఇక్కడ యాత్రికులకు రుచికరంగా, నాణ్యతతో ఆహారపదార్థాలు, తినుబండారాలు తయారుచేయాల్సిన హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల నిర్వాహకులు వాటిని గాలికొదిలేశారు. ఏకంగా తిరుమలలో మరుగుదొడ్లు, మూత్రశాలలకు సమీపంలోనే ఫాస్ట్‌పుడ్ కేంద్రాలు నడుపుకుని రెండు చేతుల్లా వ్యాపారాలు చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గత ఐదేళ్ళలో తిరుమలలో విచ్చలవిడిగా హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాలు ఆహారపదార్థాలు రుచిగా లేకున్నా, నాణ్యత పాటించకున్నా అడిగే అధికారిగానీ, పట్టించుకున్న పాపాన లేదు. భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చినా కనీసం నామమాత్రం స్పందన కరువైంది. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు వీలైనంత వరకు సంతోషకర సేవలందించాలని టిటిడి అధికారులకు ఆదేశిం చారు. తొలుత నాణ్యతగా ఉన్న ఆహారపదార్థాలు వడ్డించేలా, రుచిగా శుచిగా ఉండేలా చూడాలని సూచించారు. టిటిడి ఇఒ జె.శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాలపై తనిఖీలు మొదలుపెట్టారు. ఇలాంటి ధోరణిలోనే సిఆర్ఓ సమీపంలో అనేక ఫాస్ట్‌పుడ్ కేంద్రాల్లో కూడా కనీసం శుభ్రత పాటించడంలేదనేది భక్తుల ఆవేదన. ఇక్కడ మురుగునీరు క్రింద ప్రవహి స్తున్నా, హోటళ్ళలో వండిన అల్పాహారం ఇడ్లీ, దోస,పూరీలు, పులిహోర, లెమన్‌రైస్, వడలు, సాంబారు తదితర వాటికి కనీసం మూతలు ఉండవు. ధుమ్ము, ధూళి. ఈగలు వ్రాలుతున్నా ఫాస్ట్‌పుడ్ కేంద్రాల నిర్వాహకులు పట్టించుకోరు.

# ఆతిధ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యటన

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ఈ నెల 9వ తేది నుంచి రెండురోజులపాటు ముంబయిలో రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్ పర్యటించనున్నారు.ముంబయి పోవై లేక్ లో 8 10 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో పాల్గొననున్న మంత్రి దుర్గేష్ ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలు వివరిస్తారు.ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తారు.ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా కల్పించనున్న మంత్రి దుర్గేష్ మంత్రి దుర్గేష్ తో పాటు పర్యటనలో పాల్గొననున్న పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కా అమరావతి: ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ఏప్రిల్ 9,10 తేదీల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముంబయిలో పర్యటించనున్నారు. ముంబయి పోవై లేక్ లో 810వ తేదీ వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి దుర్గేష్ పాల్గొననున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలు వివరించి ఇన్వెస్టర్లను రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు. ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా కల్పించనున్నారు. పర్యాటక రంగంలో భారీగా ఉపాధి అవకాశాల కల్పన,రూ. 25,000 కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా పనిచేస్తోన్న మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే రూ. 1200 కోట్లకు పైగా పెట్టుబడులు రాబట్టారు. 8 ఎంవోయూలు కుదుర్చుకున్నారు. మంత్రి దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట ముంబయి పర్యటనకు వెళ్లనున్నారు. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కాన్ఫరెన్స్ కు వెళ్తున్న బృందం అక్కడికి హాజరయ్యే దేశ, విదేశాల్లోని ప్రఖ్యాత హోటల్స్ గ్రూప్స్ తో ఏపీ నూతన పర్యాటక పాలసీ, పర్యాటక రంగానికి పరిశ్రమహోదా తదితర వివరాలు వెల్లడించి పెట్టుబడులను ఆకర్షించనుంది. వర్క్ షాప్ తో పాటు పదుల సంఖ్యలో వివిధ హోటల్స్ ప్రతినిధులతో భేటీ కానుంది. కూటమి ప్రభుత్వం కొత్త పర్యాటక విధానం ప్రకటించాక ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో హోటల్స్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తిని కనబరిచాయి. ఈ క్రమంలో రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు చేయాలన్నారు.

# లక్నో సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్ విక్టరీ

## 4 రన్స్ తేడాతో పోరాడి ఓడిన కోల్‌కత్తా నైట్ రైడర్స్



**న్యూఢిల్లీ:న** ఐపిఎల్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. కోల్‌కతా తన సొంత మైదానంలో వరుసగా రెండో విజయం ఇది. తొలి మ్యాచ్‌లో ఆ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 4 పరుగుల తేడాతో లక్నో గెలుపొందింది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కోల్‌కతా 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులు మాత్రమే చేయగలిగింది. రింకు సింగ్ 15 బంతుల్లో 38 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ అజింక్య రహానే 61, వెంకటేష్ అయ్యర్ 45 పరుగులు చేశారు. వారిద్దరూ 40 బంతుల్లో 71 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం తెగిపోవడంతో, కోల్‌కతా జట్టు విడిపోయింది. ఆకాశ్ దీప్, శార్దూల్ ఠాకూర్‌లకు చెరో రెండు వికెట్లు దక్కాయి. అంతకు ముందు బ్యాటింగ్ ప్రారంభించిన లక్నో ప్లేయర్ నికోలస్ పూరన్ (86 నాటౌట్) పట్టపగలే కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. క్రీజులోకి రావడమే ఆలస్యం బౌండరీలతో విరుచుకుపడిన ఈ చిచ్చరపిడుగు అర్ధ శతకంతో గర్జించాడు. ఓపెనర్ షాన్ మార్ష్ (81) సైతం తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. పూరన్ మెరుపులతో ఆఖరి ఐదు ఓవర్లలో 86 పరుగులు రాబట్టింది. వీళ్లిద్దరి విధ్వంసక బ్యాటింగ్ ఫలితంగా కోల్‌కతా కంచుకోటలో లక్నో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. టాస్ ఓడిన లక్నోకు ఓపెనర్లు షాన్ మార్ష్ (81 48 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు), ఎడెన్ మర్క్‌రమ్ (47)లు శుభారంభం ఇచ్చారు. కోల్‌కతా బౌలింగ్ దళాన్ని చీల్చిచెండాడిన వీళ్లు పవర్ ప్లేలోనే 59 రన్స్ పిండుకున్నారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీసేందుకు అజింక్య రహానే ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది.

అయితే 11వ ఓవర్లో హర్షిత్ రానా సూపర్ డెలివరీతో మర్క్‌రమ్‌ను బోల్డ్‌చేసి కోల్‌కతాకు బ్రేకిచ్చాడు. ఆ తర్వాత సెంచరీ దిశగా దూసుకెళ్తున్న మార్ష్‌ను రస్సెల్ బోల్తాకొట్టించాడు. దాంతో, 170 వద్ద లక్నో రెండో వికెట్ కోల్పోయింది. షాన్ మార్ష్ ఔటయ్యాక నికోలస్ పూరన్ (86: 35 బంతుల్లో 7ఫోర్లు, 8సిక్సర్లు) విధ్వంసం తారాస్థాయికి చేరింది. ఈ పవర్ హిట్టర్ హర్షిత్, రస్సెల్‌కు చుక్కలు చూపించాడు. 21బంతుల్లోనే హాఫ్ సెంచరీబాదిన పూరన్.. ఆ తర్వాత మరింత రెచ్చిపోయాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్లో 4, 4, 6, 4,6 బాది 24 పరుగులు పిండుకున్నాడు. దాంతో, లక్నో స్కోర్ 200 దాటింది. వైభవ్ వేసిన 20వ ఓవర్ తొలి బంతినే బౌండరీకి పంపాడు పూరన్. ఆ తర్వాతి ఐదు బంతుల్లో 6 రన్స్ మాత్రమే వచ్చాయి. దాంతో, లక్నో జట్టు నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది.



### శ్రీలంక, దక్షిణాఫ్రికాతో త్రైపాక్షిక వన్డే సిరీస్..

## భారత్ మహిళల జట్టు ఖరారు

### టిజి నుండి అరుంధతి, ఎపి నుండి చరవాణిలకు చోటు

**న్యూఢిల్లీ:** శ్రీలంక, దక్షిణాఫ్రికాలతో మహిళల త్రైపాక్షిక వన్డే సిరీస్ నిమిత్తం భారత్ జట్టు ఖరారైంది. ఈ మేరకు శ్రీలంకలో పర్యటించనున్న మహిళా క్రికెట్ జట్టుకు భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ప్రకటించింది. ఈ నెల 27 నుండి శ్రీలంక-భారత్-దక్షిణాఫ్రికా మధ్య ట్రై సిరీస్ మొదలు కానుంది. శ్రీలంక, దక్షిణాఫ్రికాలతో జరగనున్న త్రైపాక్షిక వన్డే సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఉమెన్స్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసినట్లు మంగళవారం ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ భారత జట్టును ముందుకు నడిపించనుండగా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా కొనసాగనుంది. ఇక ఈ జట్టులో హైదరాబాదీ అమ్మాయి అరుంధతి, ఆంధ్ర క్రికెటర్, అన్ క్యాప్డ్ ప్లేయర్ నల్లపురెడ్డి శ్రీచరణి కూడా చోటు దక్కించుకున్నారు.

అంతేకాకుండా శ్రీచరణితో పాటు, మరో ఇద్దరు అన్ క్యాప్డ్ ప్లేయర్లు కశ్వీ గౌతమ్, శుచి ఉపాధ్యాయ్‌కు కూడా సెలక్టర్లు చోటివ్వడం విశేషం. మరోవైపు గాయాల కారణంగా రేణుకా సింగ్ ఠాకూర్, టైటస్ సాధు ఈ వన్డే సిరీస్‌కు దూరమైనట్లు బిసిసిఐ వెల్లడించింది. కాగా జనవరిలో ఐర్లాండ్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ దూరంగా ఉంది. హర్మన్ ప్రీత్‌కు విశ్రాంతినిచ్చిన సెలక్టర్లు ఆమె స్థానంలో స్మృతికి సారధ్య బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో జనవరి 10 నుండి 15 వరకూ జరిగిన ఈ సిరీస్‌లో స్మృతి సేన ఐర్లాండ్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ సిరీస్‌లో స్మృతికి దీప్తి శర్మ డిప్యూటీగా వ్యవహరించింది. కాగా ఈ నెల 27 నుండి ప్రారంభమవుతున్న ఈ ట్రై సిరీస్‌లో భాగంగా నాలుగు మ్యాచ్‌లకూ శ్రీలంకలోని కొలంబో మైదానం ఆతిథ్యం ఇవ్వనుండగా, రౌండ్ రాబిన్ పద్ధతిన జరగడంతో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడుతుంది.

ఇందులో టాప్-2లో నిలిచి జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ నెల 27న ఇండియా-శ్రీలంక, 29న ఇండియా-దక్షిణాఫ్రికా, మే 4న ఇండియా శ్రీలంక, 7న ఇండియా-దక్షిణాఫ్రికాల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఈ సిరీస్‌కు భారత్ జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హార్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్, యస్తికా భాటియా (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్ జోత్ కౌర్, కశ్వీ గౌతమ్, స్నేహ్ రాణా, అరుంధతి, తేజల్ హసాబ్నిస్, శ్రీచరణి, శుచి ఉపాధ్యాయ్ ఉన్నారు.

## టెన్నిస్ టోర్నీలో..బోపన్న జోడీ డబుల్స్ విజయం

**న్యూఢిల్లీ:** మాంటె-కార్లో మాస్టర్స్‌లో భారత్ టెన్నిస్ దిగ్గజం రోహన్ బోపన్న, అమెరికాకు చెందిన బెన్ షెల్టన్ ద్వయం డబుల్స్ విజయం సాధించాడు. పారిస్‌లోని కంట్రీ క్లబ్ వేదికగా జరుగుతున్న మాంటె-కార్లో మాస్టర్స్‌లో భాగంగా జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో బోపన్న-బెన్ షెల్టన్ జోడీ 6-3, 7-5తో అర్జెంటీనాకు చెందిన ఫ్రాన్సిస్కో-చీలికి చెందిన అలెజంద్రో జంటపై గెలిచి రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. తద్వారా బోపన్న ఎటిపి మాస్టర్స్ 1000 ఈవెంట్ చరిత్రలో సింగిల్స్ లేదా, డబుల్స్ మ్యాచ్ గెలిచిన 45 ఏళ్ల పెద్ద వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. కాగా మాంటె-కార్లో మాస్టర్స్ డబుల్స్‌లో మరో భారత్ అటగాడు యూకీ బాంబ్రీ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది.

### ఓపెన్ టేబుల్ టెన్నిస్‌లో..

## ఛాంపియన్‌గా పెగూలా

### మరో మ్యాచ్‌లో మెయిన్ డ్రాకు నగాల్ అర్హత



**న్యూఢిల్లీ:** అమెరికా టెన్నిస్ స్టార్ జెస్సికా పెగులా తన కెరీర్‌లో ఎనిమిదో సింగిల్స్ టైటిల్‌ను సాధించింది. చార్ల్స్‌టన్ ఓపెన్ డబ్ల్యూటిఎ-500 టోర్న మెంట్‌లో పెగులా ఛాంపియన్‌గా అవతరించింది. అమెరికాకే చెందిన సోఫియా కెనిన్‌తో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో పెగూలా 6-3, 7-5తో గెలుపొందింది. ఈ సీజన్‌లోకి పెగూలాకు ఇది రెండో టైటిల్ కావడం విశేషం. ఈ విజయంతో జెస్సికా తన కెరీర్ బెస్ట్ మూడో ర్యాంక్‌నుఅందుకుంది. విజేతగా నిలిచిన పెగూలాకు 1,64,000 డాలర్ల ప్రైజ్ మనీతో పాటు, 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కాగా భారత పురుషుల టెన్నిస్ సింగిల్స్ నంబర్ వన్ సుమిత్ నగాల్ మోంజా ఓపెన్ ఏటీపీ ఛాలెంజర్-100 టోర్నమెంట్‌లో మెయిన్ డ్రా కు అర్హత సాధించాడు. ఇటలీకి చెందిన ఫెడరికో ఇనాకోన్‌తో జరిగిన క్వాలిఫయింగ్ చివరి రౌండ్ మ్యాచ్‌లో సుమిత్ నగాల్ 6-4, 6-2తో గెలుపొంది మెయిన్ డ్రాలో చోటు దక్కించుకున్నాడు. 93 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ తన ప్రత్యర్థి సర్వీస్‌ను మూడు సార్లు బ్రేక్ చేశాడు.

# లీగ్‌తోనే బ్రేకప్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025, 18వ సీజను ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ టోర్నీ ప్రారంభమై ఇప్పటివరకు రెండు వారాలు గడిచాయి. ఈ రెండు వారాల్లో చాలా మ్యాచ్‌లు హోరా హోరీగా పోరాడాయి. కొన్ని జట్లు బాగా ఆడగా, కొన్ని జట్లు మాత్రం తీవ్ర నిరాశపరిచాయి. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ వంటి జట్లు ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాయి. ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని ఏకైక జట్టు ఢిల్లీ క్యాపిటల్స్. ఈ కారణంగా ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, కొన్ని జట్ల మార్గం ఇప్పుడు కష్టంగా అనిపిస్తోంది. ఇందులో లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టు కూడాఉంది. ఈ ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు దూరమయ్యే ప్రమాదంలో మూడు జట్లు ఉన్నాయి. వాటిలో సన్ రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ఉన్నాయి. అయితే ఇంకా వీటికి ప్లే ఆఫ్స్‌కు వెళ్లేందుకు పూర్తిగా దారులు మాత్రం మూసుకుపోలేదు. ఏదైనా అద్భుతాలు జరిగితేనే తప్ప లేకుంటే ఈ జట్లు లీగ్ దశతోను ముగించాల్సి ఉంటుంది. ప్రధానంగా గత సీజన్‌లో ఫైనలిస్ట్ జట్టు అయిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఈ ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. సన్ రైజర్స్ తొలి మ్యాచ్‌లోనే 286 పరుగులు చేసి సీజన్‌ను ఘనంగా ప్రారంభించింది. అయితే, అప్పటి నుంచి జట్టు బ్యాటింగ్ నిరంతరం విఫలమవుతూనే ఉంది. హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగునఉంది. అలాగేఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకు ప్లేఆఫ్స్‌కు వెళ్లే మార్గం చాలా కష్టంగా మారింది. ముంబై ఇండియన్స్ లాగే ఇప్పటివరకు ఒకే ఒక మ్యాచ్‌లో గెలిచింది. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం కేవలం 2పాయింట్లతో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు లేదా బ్యాట్స్‌మెన్స్ అంతగా రాణించడం లేదు. ఇక టోర్నమెంట్‌లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన ఇప్పటివరకు చెప్పుకోదగిన విధంగాలేదు. 5 మ్యాచ్‌లుఆడగా, వీటిలో ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. ముంబై ఇండియన్స్ 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.


# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 8:** ట్రంప్ టారిఫ్ దెబ్బతో గత సెషన్‌లో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. సుంకాల విషయంలో ప్రపంచ దేశాలతో అమెరికా చర్చలకు సిద్ధమన్న సంకేతాలతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. ఈ సారి ఆర్‌బిఐ నుంచి మరో 25 బేసిస్ పాయింట్ల వడ్డీరేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు కూడా కలిసొచ్చాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 1600 పాయింట్లకుపైగా రాణించగా, నిఫ్టీ కూడా 22,600 పాయింట్ల ఎగువకు చేరింది. చివరికి అమ్మకాల కారణంగా లాభాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఉదయం సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. చివరికి సెన్సెక్స్ 1089.18 పాయింట్లు పెరిగి 74,227.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 374.25 పాయింట్లు పెరిగి 22,535.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.27గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టి, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 100, బిఎస్ఇ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్సులు కూడా 2శాతం మేర లాభాల్లో ముగిసాయి. ఇక ఆసియా-పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ 5.68శాతానికిపైగా లాభపడగా, హాంగ్‌కాంగ్, షాంఘై మార్కెట్లు ఒకటిన్నర శాతం లాభపడ్డాయి. సింగపూర్, తైవాన్, జకర్తా మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. డోజోన్స్ ఫ్యూచర్స్ రెండు శాతం మేర లాభాల్లో ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 64డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3020 డాలర్ల వద్ద కొనసాగింది. సుంకాలపై చర్చకు కొన్ని దేశాలు ముందుకొచ్చాయని ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్లో ఉత్సాహాన్ని నింపింది. ట్రంప్ కూడా కాస్త వెనక్కి తగ్గుతారనే అంచనాలున్నాయి. దీనివల్ల వాణిజ్య యుద్ధ ఆందోళనలు తగ్గుతాయనే సంకేతాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి. చైనా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే ట్రంప్ సుంకాల వల్ల కలిగే నష్టం మనదేశానికి తక్కువనే అంచనాలు ఇన్వెస్టర్ల ఆందోళనలకు కాస్త ఊరటనిచ్చాయి. అటు ముడిచమురు ధర తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్ల ర్యాలీకి ఓ కారణంగా మారింది. కనిష్టాల వద్ద కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి.



## ఇది ఆర్థిక అణు యుద్ధం: ట్రంప్‌నకు నిపుణుల హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని జెపి మోర్గాన్ సిఇఒ జెమి డిమోన్ అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదలచేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనే కంటే, వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవడమే మంచిదని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అందువల్ల ఆర్థిక మాంద్యానికి దారి తీసే అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపునకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం వంటివి సానుకూల అంశాలైతే, పన్ను, వాణిజ్య యుద్ధం, ఏ మాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్యోల్బణం, ఆర్థిక లోటు, ఆస్తుల విలువలు గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు, దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయి. ఇవి స్వల్పకాలంలో కనబడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయి అని వెల్లడించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన సంబంధాలు కలిగిఉండడం ఆర్థిక, భౌగోళిక రాజకీయపరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలి అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు.



## ప్రైమ్ మెంబర్‌షిప్ రద్దుపై అమెజాన్ పూర్తి రీఫండ్

**ముంబై, ఏప్రిల్ 8:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ప్రైమ్ మెంబర్‌షిప్ క్యాన్సిలేషన్ పాలసీలో కీలక మార్పును ప్రకటించింది. సబ్‌స్క్రైబర్లు ఎప్పుడైనా సరే మెంబర్‌షిప్ క్యాన్సిల్ చేసుకుంటే పూర్తిగా రీఫండ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ విధానాన్ని ఏప్రిల్ 9 నుంచి ప్రారంభించ నుంది. సాధారణంగా అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్న కస్టమర్లకు అదే రోజు లేదా మరుసటి డెలివరీ అందించడం, ప్రత్యేక డీల్స్, ప్రైమ్ విడియో, ప్రైమ్ మ్యూజిక్‌తో సహా అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లలో డిజిటల్ కంటెంట్‌కు యాక్సెస్ లభిస్తాయి. అయితే మెంబర్‌షిప్ రద్దు ప్రక్రియను కంపెనీ మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో తాజా మార్పును తీసుకొచ్చింది. అయితే ఇందులోనూ ఓ మెలిక ఉంది. కొత్త పాలసీ ప్రకారం, సబ్‌స్క్రైబర్లు తమ ప్రైమ్ మెంబర్‌షిప్ రద్దు కోసం ఎలాంటి కొనుగోళ్లు చేయనంత వరకు కొత్త ప్రయోజనాలను ఉపయోగించనంత వరకు ఎప్పుడైనా సరే పూర్తి రీఫండ్‌ను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఏవైనా ప్రయోజనాలు పొందితే, వాపసు ఉండదు. ఇప్పటివరకు ఉన్న దాని ప్రకారం, అమెజాన్ మెంబర్‌షిప్ తీసుకున్న మూడు రోజుల్లోపై మాత్రమే దాన్ని రద్దు చేసుకునే వీలుంది. ఇతర సందర్భాల్లో ఉపయోగించిన ప్రయోజనాల ఆధారంగా ఛార్జీలను వసూలు చేసి రీఫండ్ చేయడం జరుగుతుంది.




# ముద్రా యోజనకు పదేళ్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ప్రధాన మంత్రి ముద్రా యోజన (పిఎంఎంవై) పథకం ఏప్రిల్ 8కి పదేళ్లను పూర్తి చేసుకుంది. 2025 ఏప్రిల్ 8న ఈ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి భారతదేశం అంతటా 52 కోట్లకుపైగా లబ్ధిదారులకు రూ.33 లక్షల కోట్లకు పైగా పూచీకత్తు లేని రుణాలను పంపిణీ చేసింది. పిఎంఎంవై స్కీన్ పదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ముద్రా యోజన పథకం ఎంతో మందికి, వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కల్పించింది. ఈ పథకం ద్వారా మేలు పొందిన కొంతమందితో మాట్లాడాను. వారి ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. వ్యాపారాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రారంభమైన ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం, ఎంతో మంది ఎదగడానికి ఆర్థికంగా ఉపయోపడింది. గతంలో ఈ స్కీమ్ ద్వారా రూ.10 లక్షలు లోన్ ఇచ్చేవారు. అయితే 2024-25 కేంద్ర బడ్జెట్‌లో పరిమితిని రూ.20 లక్షలకు పెంచారు. ఈ పథకం నాలుగు రకాలుగా ఉంటుంది. అవి శిశు, కిషోర్, తరుణ్, తరుణ్ ప్లస్.




# వాణిజ్యం

## 'మైక్రోసాఫ్ట్‌లో డిజిటల్ ఆయుధాల తయారీ'

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** వాషింగ్టన్‌లో ఇటీవల జరిగిన మైక్రోసాఫ్ట్ 50వ వార్షికోత్సవ వేడుకలకు పాలస్తీనా అనుకూల ఉద్యోగులు అంతరాయం కలిగించారు. ఇజ్రాయెల్ సైనిక చర్యల్లో మైక్రోసాఫ్ట్ ప్రమేయం ఉందని ఆరోపిస్తూ ఇందులో కొందరు రాజీనామా చేశారు. వీరిలో మైక్రోసాఫ్ట్ ఎఐ విభాగానికి చెందిన ఇండో అమెరికన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వానియా అగర్వాల్ కూడా ఉన్నారు. గాజాలో హింసాకాండకు ఈ సంస్థ సహకరిస్తోందని ఆరోపిస్తూ మైక్రోసాఫ్ట్‌ను డిజిటల్ ఆయుధాల తయారీదారుగా అభివర్ణించారు. బహిరంగంగానే రాజీనామా సమర్పిస్తున్నట్లు ప్రకటిస్తూ నినాదాలతో సమావేశం నుంచి బయటకు వచ్చారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖతో మైక్రోసాఫ్ట్ కుదుర్చుకున్న 133 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని అగర్వాల్ ఖండించారు. కంపెనీ ఎఐ, అజూర్ క్లౌడ్ సేవలు పాలస్తీ నియన్లకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ సైనిక చర్యలకు మద్దతుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ క్లౌడ్, కృత్రిమ మేధ గాజాలో ఇజ్రాయెల్ సైన్యాన్ని మరింత ప్రాణాంతకంగా, విధ్వంసకరంగా మార్చేందుకు వీలు కల్పిస్తున్నాయి అని అగర్వాల్ కంపెనీకి సమర్పించిన ఇ-మెయిల్‌లో రాశారు. మైక్రోసాఫ్ట్ టెక్నాలజీని ఇజ్రాయెల్ నిఘా వ్యవస్థలు, యుద్ధ మౌలిక సదుపాయాలతో ముడి పెట్టిన నివేదికలను ఆమె ఉదహరించారు. అమెజాన్‌లో మూడేళ్లకుపైగా పని చేసిన తర్వాత 2023 సెప్టెంబరులో మైక్రోసాఫ్ట్‌లో చేరిన అగర్వాల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్నారు. పాలస్తీనాకు అనుకూలంగా ఉన్న ఉద్యోగుల్లో అసమ్మతి వెల్లుబుకుతున్న నేపథ్యంలో ఆమె నిరసన తెలపడం తాజాగా చర్చనీయాంశం అయింది. ఫిబ్రవరిలో సిఇఒ సత్య నాదెళ్లతో జరిగిన ఒక సమావేశంలో ఇలాంటి ఆందోళన కారణంగా అంతరాయం కలగడంతో ఐదుగురు సిబ్బందిని తొలగించారు. ఈ ఆరోపణలపై గానీ, అగర్వాల్ రాజీనామాపై గానీ మైక్రోసాఫ్ట్ ఇంకా బహిరంగంగా స్పందించలేదు.




## అదానీ కొలంబో టెర్మినల్ షురూ

**ముంబై, ఏప్రిల్ 8:** డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ తాజాగా శ్రీలంకలోని కొలంబో పశ్చిమ అంతర్జాతీయ టెర్మినల్ (సిడబ్ల్యూఐటి)ను ప్రారంభించినట్లు వెల్లడించింది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో అభివృద్ధి చేసిన సిడబ్ల్యూఐటిని కన్సార్షియం నిర్వహించనున్నట్లు తెలియచేసింది. కంపెనీ అధ్యక్షతన శ్రీలంక దిగ్గజం జాన్ కీల్స్ హోల్డింగ్స్ పిఎల్‌సి, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కన్సార్షియంలో భాగమైనట్లు పేర్కొంది. 35యేళ్ల కాలానికి నిర్మించు,నిర్వహించు, బదిలీ చేయి పద్ధతిలో ఒప్పందం అమలుకానున్నట్లు వివరించింది. 80 కోట్ల డాలర్ల పెట్టుబడులతో 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతుతో అభివృద్ధి చేసిన కొలంబో టెర్మినల్ వార్షికంగా 3.2 మిలియన్ టిఇయును హ్యాండిల్ చేయగలదని తెలియచేసింది. కొలంబోలో ఇది తొలి డీప్ వాటర్ టెర్మినల్‌కాగా, పూర్తి ఆటోమేటెడ్‌గా ఏర్పాటైనట్లు పేర్కొంది. తద్వారా కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలు మెరుగుపడడం, వెస్సల్ టర్న్అరౌండ్ సమయం తగ్గడంవంటి సౌకర్యాలకు వీలు కలగనున్నట్లు తెలియచేసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.